జనరాజకీయం కోసం... ₹ 10/-

# లోక్‌సత్తా టైమ్స్

సంపుటి - 4 సంచిక - 21 పక్షపత్రిక నవంబర్ 16-30, 2013




## లోక్‌సత్తా పార్టీ 7వ వార్షికోత్సవం

## ప్రత్యేక సంచిక

**Marriages or Business Meetings...Kids Parties or Kitty Parties...**

# HOST ANYTHING

**Affordable Kalyanamasthu Packages**

**Mariage Package for 500 Pax 800 Pax & 1000 Pax**



## Affordable World Class Extravagance



JUST SAY CHEERS



24 HOUR COFFEE SHOP



PLAY, SPLASH, SWIM



SPORTS BAR



GLORIOUS MARRIAGES & GRAND BANQUETS



MEMORABLE STAY IN OUR ROOMS

HOTEL

# SHELTON

RAJAMAHENDRI

**0883 2499999**

**APSRTC Complex Road, Rajahmundry. Cell: 95500 33111**
**info@sheltongroup.in www.sheltongroup.in**


COASTAL CARDIAC & MATERNITY CENTRE
CCMC
COASTAL CARDIAC & MATERNITY CENTRE
Near Danavaipeta Park, Beside HDFC Bank,
RAJAHMUNDRY - 533 103.
Dr. Bommireddy Srinivas, M.D., D.M., (Cordialogy - NIMS)
Heart Specialist
Dr. Bommireddy Sudha, M.D., (Gynecology)
(Infirtility, Specialist in Gynecology)

# విజయభారతి చెస్ట్ ఇన్‌స్టిట్యూట్

తిలక్‌రోడ్, రాజమండ్రి - 533 103, ఫోన్ : 0883-2466168

VIJAYA BHARATHI CHEST INSTITUTE
LET EVERY PERSON BREATHE



**డా|| గూడూరి శ్రీనివాస్** M.D., DLO., FCCP
ఛాతి మరియు శ్వాసకోశ వ్యాధుల వైద్య నిపుణులు

**డా|| శ్రీమతి గూడూరి రాధిక** M.A., ML
Ex. కార్పొరేటర్, రాజమండ్రి.

## వైద్య సౌకర్యములు

ఫ్లెక్సిబుల్ ఫైబర్ ఆప్టిక్ బ్రాంకోస్కోపీ
తొరకోస్కోపి
రిజిడ్ బ్రాంకో స్కోపి
తొరాసిక్ సర్జరీ యూనిట్
రెస్పిరేటరీ ఇంటెన్సివ్ కేర్ యూనిట్
పల్మనరీ ఫంక్షన్ ల్యాబ్
నాన్ ఇన్‌వేసివ్ వెంటిలేటర్ (బై పేప్)
సెంట్రల్ ఆక్సిజన్

జన రాజకీయం కోసం...

# లోక్‌సత్తా టైమ్స్

పక్షపత్రిక నవంబర్ 16-30, 2013

సంపుటి - 4 సంచిక - 21

## లోపలి పేజీల్లో...

గాంధీజీని అనుసరిద్దాం............................ 7

రాజనీతిజ్ఞతను ప్రదర్శించండి......................9

కాంగ్రెస్‌కు శాశ్వత విశ్రాంతినివ్వండి.........11

లోక్‌సత్తా ఉద్యమాలు-విజయాలు...........13

సురాజ్యం నిర్మిద్దాం.................................19

వ్యవసాయంలో స్వేచ్ఛ వాణిజ్యం ..............25

స్థానిక ప్రభుత్వాల సాధికారత ....................33

మద్యంపై పోరాడింది లోక్‌సత్తాయే ...........37

మహిళలపై అకృత్యాలు ఇక ఆగవా?.........40

అందరికి ఉచితంగా ఆరోగ్యం .................43

బలహీన విద్యాసాధమే సమస్యలకు మూలం....47

యువతేజం బహిరంగసభ .......................50

లోక్‌సత్తా సంస్థాగత ఎన్నికలు .................51

## సంపాదకవర్గం

**డా॥ జయప్రకాష్ నారాయణ్**
ప్రధాన సంపాదకులు

**డి.వి.వి.యస్. వర్మ**
సంపాదకులు

**సంపాదక వర్గం**
పి. రవిమారుత్
బండారు రామ్మోహన్‌రావు
ఓంకార్
డా॥ ఆలూరి విజయలక్ష్మి
కె.వి. కుటుంబరావు

బుక్ & కవర్ డిజైన్ : కె. శ్రీలత
ఫొటోలు : ఎన్. సంజీవ్ కుమార్

# లోక్‌సత్తా ప్రస్థానంలో మరో వసంతం..

## సంపాదకీయం

**20**06 అక్టోబరు 2న ప్రారంభమైన లోక్‌సత్తా పార్టీ ఇప్పుడు 7వ వార్షికోత్సవాన్ని నిర్వహించుకుంటున్నది. రాజకీయం చెయ్యడానికి అప్పటికే దేశంలో 1000 పార్టీలున్నాయి. ఇతర పార్టీలలాగే వుండడానికైతే మరో పార్టీ అవసరం దేశానికీ లేదు. సంప్రదాయ పార్టీలన్నీ పుట్టినప్పుడు సదాశయం ప్రకటించుకున్నవే. సమాజహితం కోసం రాజకీయం చెయ్యాలన్న స్పష్టత, నిబద్ధత లేకపోతే పార్టీలు స్వప్రయోజనం చుట్టూ తిరుగుతాయి. మెరుగైన సమాజకోసం సాధించాల్సిన మార్పులకు ప్రజలను సన్నద్ధం చేయలేకపోతే ప్రజల పరిమిత ఆకాంక్షలు, భావోద్రేకాల చుట్టూ తిరగాల్సి వస్తుంది. కులం, మతం, ప్రాంతం, భాషల ఆధారంగా చిచ్చులు పెట్టే పెడరాజకీయం చెయ్యాల్సి వస్తుంది. సంప్రదాయ పార్టీలన్నీ ఈ విషవలయంలో భాగస్వాములుగా వున్నాయి. అధికారమే ఏకైక లక్ష్యం అయితే అది వ్యాపారంగా మారుతుంది. ఎన్నికలలో పెట్టుబడి ఆ తర్వాత పదింతల రాబడి సూత్రం రాజకీయాలలో వికృత రూపం ధరిస్తుంది. అభివృద్ధి సూత్రాలు అడుగంటి పోయి తాత్కాలికంగా ప్రజల్ని ఆకర్షించే అనుచిత ఉచితాల జనాకర్షక పథకాలే అభివృద్ధిగా, సంక్షేమంగా ముసుగు వేసుకుంటాయి. ఇలా రాజకీయం పూర్తిగా భ్రష్టుపట్టిన నేపథ్యంలో రాజకీయాన్ని మార్చడానికి వచ్చిన కొత్త తరహా రాజకీయ పార్టీగా లోక్‌సత్తా ఏర్పడింది. అది సమస్యలో భాగం కాకుండా పరిష్కారంలో భాగం కావాలన్న స్పష్టతతో పుట్టుకొచ్చింది. సంప్రదాయ రాజకీయ కాకుల మూకలో ఒక కొత్త కోయిల స్వరాన్ని లోక్‌సత్తా వినిపించింది.

ఈ ఏడు సంవత్సరాలలో లోక్‌సత్తా సాధించిన విజయాలను ఎన్నికల ఫలితాలతో కొలతలు వేసే వారికి అసంతృప్తి కనిపిస్తుంది. దేశ రాజకీయానికి దిశానిర్దేశం చేస్తున్న కోణంలో పరిశీలిస్తే ఎంతో సంతృప్తినిస్తుంది. దేశం రాజకీయ రంగం ఒక పక్క పతనావస్థలో కొట్టుమిట్టాడుతున్నా మరొక పక్క ఆశా కిరణాలు మెరుస్తున్నాయి. దానికి భూమికగా లోక్‌సత్తా ఉద్యమాలు, భావజాలం విస్తృతం కావడం కనిపిస్తుంది. లోక్‌సత్తా భావజాలం ప్రజల్ని జాగృతం చేసింది. దేశంలో వున్న పలు కీలక వ్యవస్థల్ని క్రియాశీలం చేసింది. వీటి ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

సంప్రదాయ రాజకీయ పార్టీలు ఎన్ని అడ్డగోడలు నిర్మించినా సుప్రీంకోర్టు, ఎన్నికల సంఘం ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించే తీర్పులు ఇవ్వక తప్పనిసరి పరిస్థితులు వచ్చాయి. ప్రజల హక్కుగా పాలనా సమాచారాన్ని గుర్తించాయి. హక్కుగా పౌరసేవలు ప్రజలకు దక్కాలన్న భావన బలపడింది. నేర చరితులకు రాజకీయంలో, శిక్షపడ్డ వారికి చట్టసభలలో స్థానం లేని కాలం వచ్చింది. పార్టీ నిధుల చట్టం ఇప్పుడు నిజాయితీ రాజకీయానికి ద్వారాలు తెరిచింది... ఇలా ఎన్నెన్నో మార్పులు సంభవిస్తున్నాయి. వీటన్నింటికీ బీజం వేసింది పెంచి పోషించి ఫలితాలు సాధిస్తున్న ఉద్యమమే లోక్‌సత్తా. ఇవన్నీ లోక్‌సత్తా పార్టీకి ఆశావహమైన భవిష్యత్తుకు సోపానాలు. చిల్లర అడ్డంకుల్ని అధిగమించి స్థిర చిత్తంతో ముందుకు సాగితే రాజకీయాన్ని మార్చే కాలం అతి త్వరలోనే ఆవిష్కారం అవుతుంది... ఈ ప్రస్థానంలో లోక్‌సత్తాదే విజయకేతనం. ■

## అవినీతికి ఎవరు కారణం?




# కార్టూన్ కార్నర్

## రచనలు పంపండి

'లోక్‌సత్తా టైమ్స్' పత్రికలో ప్రచురణ కోసం వ్యాసాలు, గేయాలు, కార్టూన్‌లు, ఉత్తరాలు ఈ కింది చిరునామాకు పంపండి.

**ఎడిటర్, లోక్‌సత్తా టైమ్స్,**

*8-2-674బి/2/9, ప్లాట్ నం : 93*
*హ్యాపీ వ్యాలి, రోడ్ నం. 13ఎ,*
*బంజారాహిల్స్, హైదరాబాద్ - 500 034*

***ఫోన్ నంబర్లు :***
***040- 23311817, 23311819,***
***23311820, 23312829***
***ఫ్యాక్స్ : 040-23310612***

accountsdept@loksatta.org
loksattatimeslsp@gmail.com

## చందా వివరాలు

*జన రాజకీయ వాణి 'లోక్‌సత్తా టైమ్స్' పత్రిక చందాదారులుగా చేరండి... చేర్పించండి. సంప్రదించవలసిన ఫోన్ నం:* **040-23311817**

*విడి ప్రతి : రు. 10 ,*
*ఏడాది చందా : రు. 200*
*మూడేళ్ళ చందా : రు. 500*

*చందా రుసుమును "లోక్‌సత్తా టైమ్స్" ఎకౌంట్ నం: 62007167836 ఎస్.బి.హెచ్., పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ-మెయిల్ చెయ్యవచ్చు.*

## లోక్‌సత్తా ప్రకటన రేట్లు

| | బ్లాక్ & వైట్, | మల్టీకలర్ |
|---|---|---|
| సగం పేజీ | ₹ 2,500 | |
| పూర్తి పేజీ | ₹ 5,000 | ₹ 10,000 |
| సెంటర్ స్ప్రెడ్ | ₹ 10,000 | ₹ 20,000 |
| బ్యాక్‌పేజి | - | ₹ 20,000 |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |

- ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/డిడి రూపంలో పంపగలరు.



# సమాజహితం కోసం గాంధీజీని అనుసరిద్దాం

## జాతిపితకు ఘనంగా లోక్‌సత్తా నివాళి

గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి, లోక్‌సత్తా పార్టీ 8వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను జేపీ, లోక్‌సత్తా పార్టీ జెండాను కటారి శ్రీనివాసరావు ఎగరవేశారు. తన భావజాలానికి సంకేతంగా లోక్‌సత్తా పార్టీ నిలుపుకున్న గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జేపీ మాట్లాడుతూ... న్యాయాన్ని పొందటానికి శత్రువుకి న్యాయం అందించటమే సరైన మార్గం అని గాంధీ చెప్పిన మాటను మన రాజకీయ పార్టీలు, నేతలు ఎంతమేరకు పాటిస్తున్నారు అని ప్రశ్నించారు. "మనందరం లోతైన సమీక్ష చేసుకోవాలి – గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రికి నివాళులర్పించే నైతిక హక్కు మనకుందా?" అనడిగారు.

మన అసహనం, అబద్ధాలు, ఇతరులకు న్యాయం అందించటంలో వైఫల్యం, భయాందోళనల్ని రేకెత్తించటం, మన సమస్యలకు ఇతరులను నిందించటం ఇవన్నీ ఆంధ్రప్రదేశ్ సంక్షోభానికి దారితీశాయన్నారు.

"ఏం జరిగినా, మనందరం తెలుగువాళ్లం, భారతీయులం. ఆధ్యాత్మిక నేతలంతా ఏమైపోయారు? కళాకారులు, రచయితలు ఎక్కడున్నారు? ఎందుకు వారంతా మౌనంగా ఉన్నారు?

గురువులు, సాధువులు, తారలు, కవులూ! – మేల్కొనండి, మీ గళం విప్పండి. రాజకీయాలపై, రాష్ట్ర విభజనపై ఏదోకపక్షం తీసుకోవద్దు" అని జేపీ కోరారు.

మనం ఒకే భాషను, ఒకే సంస్కృతిని పంచుకుంటున్నామని ప్రజలకు వారంతా గుర్తుచేసి, సామరస్యాన్ని, సమన్వయ ధోరణిని పెంపొందించాలని జేపీ అన్నారు. "ఏం జరిగినా, మనం ఒక కుటుంబంగా ఉంటాం. ఒకే ఉమ్మడి ఫలితాల్ని పొందుతాం. రాజకీయాలు ద్వేషాన్ని

పెంచకూడదు. రాజకీయాలకు అతీతంగా, అంతిమఫలితం ఏదైనా – విజ్ఞత, విద్వత్తు, ప్రజ్ఞ గల తెలుగువారు ఈ సందేశాన్ని వ్యాప్తిచేయాలి" అని జేపీ పిలుపునిచ్చారు.

తెలంగాణకు అనుకూలంగా, వ్యతిరేకంగా కొట్లాడుకుంటున్న తెలుగు ప్రజలు 'కన్నుకు కన్ను అంటే అందరం గుడ్డివారమవుతాం' అన్న గాంధీ నానుడిని గుర్తుకుతెచ్చుకుని సంక్షోభాన్ని సామరస్యంగా పరిష్కరించుకోవాలని లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్‌నారాయణ్ విజ్ఞప్తి చేశారు.

పౌరుల సాధికారత కోసం వారికి పూర్తిస్థాయి ఉపాధి అవకాశాల్ని కల్పించాలని గాంధీ ఎప్పుడూ ప్రయత్నించేవారని, ఇప్పుడు మనదేశంలో తక్షణావసరం ఉద్యోగాల సృష్టేనని జేపీ అన్నారు. 20 ఏళ్లలో చైనా 20 కోట్ల ఉద్యోగాలను సృష్టిస్తే, భారతదేశం అదే సమయంలో 20లక్షల ఉద్యోగాలను సృష్టించగలిగిందన్నారు.

## రెండు ప్రతిజ్ఞలు

గాంధీ పుట్టినరోజు సందర్భంగా రెండు ప్రతిజ్ఞలు తీసుకోవటం ద్వారా మనం గాంధీ కలలుగన్న భారతదేశాన్ని నిర్మించగలమని జేపీ అన్నారు. మొదటిది, మనం బంగారం కొనకూడదు. ఒకవేళ కొనాల్సివస్తే, మనం అనుకున్నదాంట్లో 50 శాతం మాత్రమే కొనాలి.

"బంగారం దిగుమతిని ఆపితే, మనకు విదేశీ కరెన్సీ నిల్వల లోటు ఉండదు. బంగారం డిమాండ్‌ని మనం నియంత్రించలేకపోతే, మనం భారతదేశాన్ని నిర్మించలేం. బంగారం ఎటువంటి వాస్తవ అవసరాన్నీ తీర్చలేదు. మనదేశంలో 30,000 టన్నుల బంగారం ఉంది. ఇంత నిల్వ ప్రపంచంలో ఏ దేశంలో లేదు. అయినా మనం ఏటా 1000 మెట్రిక్‌టన్నుల బంగారాన్ని దిగుమతి చేసుకుంటున్నాం. ఎంతో బంగారం నిరుపయోగంగా పడివుంది. ఇప్పుడున్న బంగారంతో ప్రతి కుటుంబానికి 100 గ్రాములు ఇవ్వొచ్చు. దిగుమతులు లేకుండానే మన బంగారం అవసరాలు తీరతాయి. బంగారం వంటి వస్తువుల విషయంలో కూడా మనం స్వావలంబనను పెంపొందించుకోకపోతే, గాంధీని స్మరించుకునే అర్హత మనకి ఉండదు" అని జేపీ అన్నారు.

రెండోది, మనలో మౌలికావసరాలకు ఢోకాలేనివారు తమ ఆదాయం, సమయంలో 10శాతం సమాజానికి కేటాయించాలి.

ఈ ప్రతిజ్ఞను నెరవేర్చటానికి "మనమేదో కోల్పోవాల్సిన పన్లేదు, మన కుటుంబాల్ని పస్తులుంచాల్సిన పన్లేదు" అని జేపీ అన్నారు.

''మన ఆస్తులను మన పిల్లలకు వారసత్వంగా ఇచ్చేటప్పుడు, 90శాతం వారికి, 10శాతం ఏదోకరూపంలో సమాజానికి చెందేలా ఏర్పాటు చేయాలి. కుటుంబం మొదటి ప్రాధాన్యం. తర్వాత సమాజం. మన ఇచ్చే 10శాతం ఆదాయం, సమయం, ఆస్తులతో సమాజాన్ని – గ్రంథాలయం, పార్కు, పాఠశాల, ఆసుపత్రి, మ్యూజియం వంటి వాటిని నిర్మించాలి. మనం స్వచ్ఛందంగా సేవకు కేటాయించే సమయం పాఠాలు చెప్పటానికి, ట్రాఫిక్ నియంత్రణకు, అగ్నిప్రమాదాలను ఎదుర్కోవటానికి, పార్కులు, శ్మశానాల నిర్వహణకు వెచ్చించాలి.

"బంగారం డిమాండ్‌ని మనం తగ్గించి మనకున్నదాంట్లో 10శాతం సమాజానికిస్తే, మనం అభివృద్ధి చెందుతాం, దేశం అభివృద్ధి చెందుతుంది. గాంధీ సందేశాన్ని ఆధునీకరించి, మన నేటి అవసరాలకనుగుణంగా అన్వయించుకోవాలి. ప్రతిరోజూ సామాన్యమైన, ఆచరణాత్మకమైన పనులు చేద్దాం".

"మన వ్యక్తిగత అభివృద్ధి, సమాజ హితం కలిసికట్టుగా సాగినప్పుడే మనం ఒక దేశాన్ని నిర్మించగలం. ప్రతిరోజూ చిన్న పనులతో ఈ లక్ష్యసాధనను ప్రారంభిద్దాం'' అని జయప్రకాష్ నారాయణ్ పిలుపునిచ్చారు.

లోక్‌సత్తా పార్టీ నేతలు డి.వి.వి.ఎస్ వర్మ, బండారు రామ్మోహనరావు, ఎన్. సరోజాదేవి, దోసపాటి రాము, ఈద చెన్నయ్య, పి. రవిమారుత్, వివిధ నియోజకవర్గాల నుంచి పెద్దసంఖ్యలో వచ్చిన నేతలు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ◆

# రాజనీతిజ్ఞతను ప్రదర్శించండి కేంద్రానికి, పార్టీలకు జేపీ విజ్ఞప్తి

ఒకపక్క తెలంగాణ ప్రజల బలమైన ఆకాంక్ష, మరోపక్క రాయలసీమ, కోస్తాంధ్ర ప్రజల బలమైన భయాందోళనలు, తమను చిన్నచూపు చూశారనే ఆవేదన ఉన్నప్పుడు మూడు ప్రాంతాల వారినీ కూర్చోబెట్టి సయోధ్యను కుదిర్చి కొంత అసంతృప్తితోనైనా ఆమోదయోగ్య పరిష్కారాన్ని సాధించే ప్రయత్నాన్ని చేయటంలో కేంద్రప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ఎటువంటి చిత్తశుద్ధిని, సామర్థ్యాన్ని, విశ్వసనీయతను ప్రదర్శించలేకపోయిందని లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ అన్నారు. జులై 30 నాటి సీడబ్లుసీ తీర్మానాన్నే యధాతథంగా కేంద్రం కేబినెట్ తీర్మానంగా అక్టోబర్ 3న ఆమోదించిందని, తాత్సారం తప్ప రాష్ట్రంలో ఆందోళనలు చేస్తున్న ప్రజల భయాలను పరిగణలోకి తీసుకుని సయోధ్యను కుదిర్చేందుకు ఈ 64 రోజులలో చేసిన ప్రయత్నమేముంది అని ప్రశ్నించారు. రాష్ట్రవిభజన సమస్యపై అసెంబ్లీలో చర్చించకుండా తాత్కాలిక రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వం ముందు దాసోహమన్నాయని, కేంద్రం పిచ్చివాని చేతిలో రాయిలాగా తన అధికారాన్ని వినియోగిస్తూ తెలుగు ప్రజల భవిష్యత్తుతో ఆడుకుంటోందని అన్నారు. తనకు సైనిక బలం, అన్ని శక్తులూ ఉన్నా ఒడుపు, దౌత్యం, పట్టువిడుపులతో సర్దార్ పటేల్ కేవలం 15 నెలల్లో 562 సంస్థానాలను విలీనం చేశారని, ఇప్పటి కేంద్రంలోని నేతలు మరుగుజ్జుల్లా వ్యవహరిస్తూ రాజకీయాన్ని చిన్నపిల్లల ఆటలా తయారుచేశారని అన్నారు.

**రాష్ట్ర విభజనపై కేంద్ర కేబినెట్ నిర్ణయంపై లోక్‌సత్తా పార్టీ ప్రధాన కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కటారి శ్రీనివాసరావుతో కలిసి జయప్రకాష్ నారాయణ్ మీడియాతో మాట్లాడుతూ...** కదిలించ వీలులేని పర్వతం, ఆపనలవిగాని శక్తి రెండూ ఢీకొంటే వినాశనం తప్ప మరోటి ఉండదని, సినిమాల్లోలాగా ఏదోక దేవుడు ప్రత్యక్షమై అద్భుతాలు చేయడని అన్నారు. ఈ పరిస్థితికి కారణమైన రాజకీయ పార్టీలు ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకమైన మాటలతో, మోసాలతో ఇటు తెలంగాణలో, అటు సీమ, కోస్తాంధ్రలో ఓట్లు నంజుకుతినేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ నికృష్ట రాజకీయ క్రీడ వల్ల తెలుగు ప్రజలు, దేశం తీవ్రంగా నష్టపోతోందని, ఇంత జరిగాకైనా నేతలు కొంతయినా పశ్చాత్తాపంతో ముందుకొచ్చి ఓట్లు, సీట్లు కోసం కాకుండా తెలుగు ప్రజల ప్రయోజనాలు, జాతి నిర్మాణం కోసం రాష్ట్రంలో సంక్షోభ పరిష్కారం దిశగా చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. “చేతులు కాలాకైనా ఆకులు పట్టుకోండి. ఇప్పటికైనా రాజనీతిజ్ఞతను ప్రదర్శించండి. ఆ పనిచేయకుండా ప్రజల్లో పెద్ద ఇమేజ్ కోసం హడావుడి చేస్తే చరిత్ర హీనులుగా మిగిలిపోతారు” అన్నారు. జాతీయస్థాయిలో ప్రధానపార్టీలైన కాంగ్రెస్, బీజేపీ భాగస్వాములందరినీ కూర్చోబెట్టి సమస్యలను పరిష్కరించే చొరవ చూపాలన్నారు. కోస్తా, రాయలసీమలోని సామాన్య ప్రజలు, రైతులు, యువత హింసను వీడి విజ్ఞతతో ఆలోచించాలని, ఇంతకాలంగా మనం చేస్తున్న ఆందోళనలతో సాధించిందేమిటో ఆత్మపరిశీలన చేసుకుని శాంతియుతంగా తమ అభ్యంతరాలను వ్యక్తంచేయాలని కోరారు. ముఖం మీద కోపంతో ముక్కు తెగ్గేసుకోవద్దని, మన రాష్ట్రాన్ని ఓ లెబనాన్‌లాగా, సోమాలియాలాగా, మనదేశంలోని కాశ్మీర్‌లాగా మార్చవద్దని అన్నారు. అంతర్యుద్ధంలోకి జారిపోతే మన వైపు చూసేవారే ఉండరని హెచ్చరించారు.

మూడు ప్రాంతాల్లో ఇంతబలంగా ఉద్యమాలు జరుగుతున్నప్పుడు బలవంతంగా ఎవరూ కలిపిఉంచలేరని, విడదయటం కూడా సాధ్యం కాదని, అలాచేస్తే నిరంతర సంక్షోభం కొనసాగుతుందని జేపీ అన్నారు. మేం చక్రవర్తులం, ఏం చేసినా చెలామణి అవుతుందని కేంద్రప్రభుత్వం, మా మాటే చెల్లాలని ఉద్యమకారులు అనుకుంటే పొరబాటని, ఫెడరల్, ప్రజాస్వామ్య వ్యవస్థలో అందరినీ కలుపుకుని ముందుకెళ్లటం

అవసరమని అన్నారు. ఇలాంటి వాతావరణంలో పరిష్కారం కావాలంటే, అవతలివారికి కొంత వెసులుబాటును ఇవ్వాలని అన్నారు. కేబినెట్ కమిటీ వేస్తున్నట్టు కేంద్రప్రభుత్వం ప్రకటించిందని, ప్రభుత్వం ఎంత పనికిమాలినదైనా ప్రభుత్వ కమిటీతో కూర్చుని నిర్దిష్ట పరిష్కారాలను తెలియచేస్తామని, ఉభయతారకంగా రాష్ట్రంలోని సంక్షోభాన్ని పరిష్కరించేందుకు తమ శక్తికి మించి లోక్‌సత్తా చేస్తున్న కృషిని కొనసాగిస్తామని తెలిపారు. ఇదే పరిస్థితులు కొనసాగితే, తెలుగుజాతి ఒక రాష్ట్రంగా ఉన్నా, ఎన్ని రాష్ట్రాలైనా నష్టపోతుందని, సామరస్యాన్ని పెంచి ఈ పరిస్థితిని సరిదిద్దేందుకు మీడియా కూడా నిర్మాణాత్మక పాత్ర పోషించాలని అన్నారు. ఈ సంక్షోభం పూర్తిగా కృత్రిమమైనదేనని, మనిషి సృష్టించిన సమస్యను పరిష్కరించటం పూర్తిగా సాధ్యమని అన్నారు.

రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా ప్రభుత్వమే లేదని, సమస్య పరిష్కారం దిశగా కోస్తా, సీమ ప్రజలకు నచ్చచెప్పేందుకు తెలంగాణ మంత్రులు ఆ ప్రాంతంలో పర్యటించటం, తెలంగాణ ప్రజలకు నచ్చచెప్పేందుకు కోస్తా, సీమ ప్రాంత మంత్రులు అక్కడ పర్యటించటం ఎప్పుడైనా చేశారా అని జేపీ ఓ ప్రశ్నకు సమాధానంగా అన్నారు. సమైక్యాంధ్రప్రదేశ్ కోసం వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన రెడ్డి చేస్తున్న దీక్షపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ, తనకు తెలిసి జగన్ తెలంగాణకు అనుకూలంగా మాట, లేఖ ఇచ్చి ప్రమాణం చేశారని, తర్వాత మాట మార్చారని, అలా ప్రజల్ని మభ్యపెట్టినవారు ఇంకా ఉన్నారు కాబట్టి ప్రత్యేకించి జగన్ గురించే మాట్లాడనక్కర్లేదన్నారు. సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాల సమాఖ్యగా దేశం ఏర్పడుతుంది కాబట్టి రాష్ట్ర ఉనికికి సంబంధించి తీసుకునే ఏ నిర్ణయాన్నయినా రాష్ట్ర శాసనసభలో ఆమోదించటం పరిణతిచెందిన జర్మనీ, కెనడా, అమెరికా వంటి ఫెడరల్ దేశాలలో జరుగుతుందని, మనదేశ రాజ్యాంగంలో ఆ మాట లేకపోయినా ప్రజాస్వామ్య, ఫెడరల్ వ్యవస్థలో అసెంబ్లీ అభిప్రాయాన్ని తోసిపుచ్చటం సరికాదని మరో ప్రశ్నకు సమాధానంగా జేపీ పేర్కొన్నారు.

లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.వి.వి.ఎస్ వర్మ, బండారు రామ్మోహనరావు, కార్యదర్శి నందిపేట రవీందర్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ◆

# వరద బాధిత రైతులకు జేపీ భరోసా

విపత్కర పరిస్థితులు ఎదురైనపుడు ఆత్మహత్యలే పరిష్కారం కాదు. అది పిరికివారు చేసే పని. ధైర్యంతో ముందుకు సాగండి. ఎలాంటి పరిస్థితులనైనా ఎదిరించి ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే మంచి భవిష్యత్తును చూడగలుగుతామని లోక్‌సత్తా అధినేత డా॥ జయప్రకాష్ నారాయణ్ రైతులకు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం, కవిటి మండలాల్లోని తుపాను, వరద ప్రభావిత ప్రాంతాలను ఆయన పరిశీలించారు. పంట నష్టాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. నష్టం ఇంత తీవ్రస్థాయిలో ఉన్నా రైతులకు ప్రభుత్వం నుంచి ఇంతవరకు ఎలాంటి సహాయం అందకపోవటంపై ఆయన మండిపడ్డారు. రైతులకు పరిహారం తొందరగా ఇవ్వాలని, మేలురకం విత్తనాలు సరఫరా చేయాలని, రబీకి ఇబ్బంది లేకుండా బ్యాంకు రుణలందేలా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతులను ఆదుకునేందుకు ఉపాధిహామీ పథకాన్ని ఉపయోగించాలని ఆయన సూచించారు. తన పర్యటనలో గుర్తించిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఈ పర్యటనలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.డి.రామారావు, రాష్ట్ర కార్యదర్శి భీశెట్టి బాబ్జీ, పార్టీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు ప్రొఫెసర్ డి.విష్ణుమూర్తి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తకోట పోలినాయుడు, పార్టీ జిల్లా కార్యదర్శి పంచాది రాంబాబు, నాయకులు వి.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు శాశ్వత విశ్రాంతినివ్వండి

## పలు బహిరంగసభలలో ప్రజలకు జేపీ విజ్ఞప్తి

### విశాఖలో బహిరంగసభ - నవంబరు 5

కేంద్ర, రాష్ట్రాల్లో రెండు దఫాలు పట్టం కట్టినందుకు కాంగ్రెస్ పార్టీ తెలుగు ప్రజలకు బుద్ధి చెప్పిందని లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ ధ్వజమెత్తారు. విశాఖలోని మద్దిలపాలెం జంక్షన్‌లో పార్టీ బహిరంగసభలో ఆయన మాట్లాడారు. రెండు ప్రాంతాల ఓట్లతో కుమారుడికి పట్టం కట్టడానికే రాష్ట్ర విభజన నిర్ణయం తీసుకున్నారని మండిపడ్డారు. రాష్ట్ర సమైక్యానికి కోట్లాదిమంది ఉద్యమాలు చేస్తూ, కన్నీళ్లు కారుస్తున్న సీమాంధ్ర నాయకులు ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తున్నారన్నారు.

ఆంధ్రప్రదేశ్ విషయంలో ఎవరి అభిప్రాయం తీసుకోకుండా రాజకీయ ప్రయోజనాకలే విభజించారన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి భీశెట్టి బాబ్జీ మాట్లాడుతూ సీమాంధ్ర నేతలు రాష్ట్ర విభజనలో ఢిల్లీలో ఓ మాట, గల్లీలో ఓ మాట చెబుతున్నారన్నారు. అనంతరం పార్టీలో చేరిన యువతకు జయప్రకాష్ నారాయణ్ కండువాలు కప్పి ఆహ్వానించారు.

ఈ బహిరంగసభలో రాష్ట్ర కార్యదర్శి భీశెట్టి బాబ్జీ, జిల్లా అధ్యక్షులు బీహారీలాల్, నగర అధ్యక్షులు వేణుగోపాల్ ప్రబుద్ధులు పాల్గొన్నారు.

### రాజమండ్రిలో బహిరంగసభ - నవంబరు 6

రాష్ట్రంలో తెలుగు జాతిని విచ్ఛిన్నం చేసేందుకు, ప్రాంతాల మధ్య వివాదాలు రేకెత్తిస్తూ విభజన నిర్ణయాలు తీసుకునే అధికారం ఢిల్లీ పెద్దలుగా చెప్పుకుంటున్న గద్దలకు ఎవరిచ్చారు.. ఎవర్ని అడిగి ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటున్నారని లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ ప్రశ్నించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి సుబ్రహ్మణ్య మైదనాంలో జరిగిన ప్రజా చైతన్య భేరి సభలో ఆయన మాట్లాడారు.

**ఇది జాతీయ సమస్య :**

ఢిల్లీ కేంద్రంగా జరుగుతున్న తెలుగుతల్లి గుండెకోత కేవలం ఆంధ్రప్రదేశ్‌కే కాదు.. ఇది జాతీయ సమస్య. రేపు తమిళనాడుకు, కర్ణాటకకు, మహారాష్ట్రకు వచ్చే అవకావం ఉంది. నమ్మిన వారిని ముంచే సంస్కృతి కాంగ్రెస్ పార్టీదని దుయ్యబట్టారు. ఢిల్లీ పెద్దలు బ్రిటిష్ వైస్రాయ్, మొగల్ చక్రవర్తులు, సుల్తానుల కన్నా దారుణంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఢిల్లీ కళ్లు తెరిపించి, అన్ని ప్రాంతాలకు న్యాయం జరిగేందుకు అంతా పోరాడాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పి.రవిమారుత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.డి.రామారావు, జిల్లా పార్టీ అధ్యక్షులు పివివియస్. రామకృష్ణారావు, నగర అధ్యక్షులు జల్ల రవి, డా॥ వి.వి.రామారావు, డా॥ పి.చంద్రమౌళి ప్రబుద్ధులు పాల్గొన్నారు.

### గుంటూరులో బహిరంగసభ - నవంబరు 8

ఆర్థిక అధికారాలన్నీ ఒకే చోట కేంద్రీకృతం కావడం వల్ల తీరని నష్ట జరుగుతోందని లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ తెలిపారు. గుంటూరులోని గాంధీపార్కు సెంటరులో జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మిగిలిన ప్రాంతాలను వదిలిపెట్టి ఒక్క హైదరాబాద్‌ను మాత్రమే అభివృద్ధి చేశారని, ఫలితంగా ఇప్పుడు విభజన నిర్ణయం తీసుకోవడంతో సీమాంధ్రలో పెద్ద ఎత్తున ఉద్యమాలు జరుగుతున్నాయన్నారు. అధికార కేంద్రీకరణ వల్ల నాయకులు ఒక్క హైదరాబాద్‌ను మాత్రమే అభివృద్ధి చేశారన్నారు.

**స్వార్థ రాజకీయాల కోసమే విభజన :**

రాష్ట్ర విభజన నిర్ణయం రావడానికి అన్ని పార్టీలూ కారణమేనన్నారు. 2004లో అధికారంలోకి వచ్చేందుకు వైఎస్. 2009లో చంద్రబాబు తెలంగాణా ఉద్యమానికి ఊపిరిలూదారన్నారు. మరోవైపు తెలంగాణాలో కేసీఆర్ తన పబ్బం గడుపుకోవడానికి ఆంధ్రులను దోపిడీదారులుగా చిత్రీకరించి ప్రజలను రెచ్చగొడుతున్నారన్నారు. వారి స్వార్థ రాజకీయాల కోసం నేడు రాష్ట్రం విచ్ఛిన్నం అవుతుందన్నారు. సభలో నాయకులు రవిమారుత్, రామ్మూర్తి, రమేష్‌రెడ్డి, గద్దె వెంకటేశ్వరావు, భానుప్రకాష్, అంబటి మదుమోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ◆

# సంక్షోభంలో రాష్ట్రం - జనచైతన్యానికి జేపీ యాత్ర



విశాఖలో బహిరంగసభ






రాజమండ్రిలో బహిరంగసభ



గుంటూరులో బహిరంగసభ

# లోక్‌సత్తా ఉద్యమం

## సాగించిన ఉద్యమాలు - సాధించిన విజయాలు

### పెట్రోల్ బంకులలో కొలతల దోపిడీపై వేటు

**సాగించిన ఉద్యమాలు**

- 1998 అక్టోబరులో పెట్రోల్ బంకుల తనిఖీ ఉద్యమం
- స్టాండర్డ్ క్యాన్‌తో బయటపడ్డ బండారం కొలతలలో 5-10 శాతం అక్రమాలు
- **తొలి ఉద్యమం - ఘన విజయం**

**సాధించిన విజయాలు**

- కళ్లు తెరిచిన ప్రభుత్వ యంత్రాంగం
- నిఘా పెంచిన ఆయిల్ కంపెనీలు
- బంకుల్లో ఎలక్ట్రానిక్ యంత్రాలు
- 15 ఏళ్లలో ప్రజలకు లబ్ధి 2 లక్షల కోట్లు

### ప్రజల హక్కుగా పౌరసేవలు

**సాగించిన ఉద్యమాలు**

- 1998లో స్వరాజ్యం పేరుతో ప్రజా హక్కుల పత్రం
- అక్టోబరు 2న హైదరాబాద్‌లో స్వరాజ్యం మార్చ్
- సిటిజన్స్ ఛార్టర్ల కోసం పలు పట్టణాలలో స్వరాజ్య సభలు
- పలుచోట్ల పౌరసేవ కేంద్రాలు
- 2012 జాతీయ స్థాయిలో పౌరసేవల హక్కు బిల్లు అందజేత

**సాధించిన విజయాలు**

- 2001లో మునిసిపాలిటీలలో, పంచాయితీలలో తొలి ఛార్టర్లు
- అన్ని ప్రభుత్వ శాఖలకూ నమూనా ఛార్టర్లు
- 2012లో పార్లమెంటు స్టాండింగ్ కమిటీకి ప్రతిపాదనలు
- లోక్‌సత్తా ప్రతిపాదనలకు బిల్లులో స్థానం

### ప్రజల చేతికి ఆయుధం - సమాచార హక్కు చట్టం

**సాగించిన ఉద్యమాలు**

- 2001లో సమాచార హక్కు నమూనా బిల్లు ప్రకటన
- 2002-03లో జిల్లాలలో ప్రచారం
- 2004లో ప్రధానికి లక్షన్నర పోస్ట్‌కార్డుల ఉద్యమం
- NAC చట్టం రూపకల్పనలో డా॥ జేపీ కీలక పాత్ర

**సాధించిన విజయాలు**

- 2005లో అమలులోకి వచ్చిన సమాచార హక్కు చట్టం
- చట్టం అమలుకు CGG, Press Academy, APWJ, Lok Satta కార్యాచరణ
- తెలుగులో చట్టం ప్రచురణ, శిక్షణ, విధివిధానాలలో లోక్‌సత్తా భాగస్వామ్యం

### విద్యుత్ రంగం - సంస్కరణలు

**సాగించిన ఉద్యమాలు**

- ప్రజల కోసం విద్యుత్ వినియోగదారుల సంస్థ (CORE) ఏర్పాటు.
- రాష్ట్ర విద్యుత్ టాస్క్ ఫోర్స్‌లో లోక్‌సత్తాకు స్థానం (2002)
- 2004లో లోక్‌సత్తాకు విద్యుత్ పంపిణీ పైలెట్ ప్రాజెక్టులు
- లోక్‌సత్తా ఫ్రాంఛైజీల ద్వారా నాలుగు ఫీడర్ల నిర్వహణ

**సాధించిన విజయాలు**

- లోక్‌సత్తా నిర్వహించిన ఫీడర్లలో ఘన విజయాలు
- గణనీయంగా తగ్గిన విద్యుత్ సరఫరా నష్టాలు
- విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల కాలిపోవడాన్ని నిరోధించడం
- తక్షణ రిపేర్లకు ఏర్పాటు
- ఫ్రాంఛైజీ పద్ధతిని స్వాగతించిన రైతులు

## స్థానిక పాలన కోసం కోటి సంతకాలు

**సాగించిన ఉద్యమాలు**

- 2003 జనవరి 26న లిటిల్ రిపబ్లిక్స్ డే నిర్వహణ
- అధికారుల స్థానే ప్రజాప్రతినిధులతో జాతీయ జెండాలు
- జిల్లాలలో సదస్సులు–ప్రతిజ్ఞలు, కంకణధారణలు
- పంచాయితీ ఆఫీసుల పేర్లు స్థానిక ప్రభుత్వాలుగా మార్పు
- 50 రోజులలో 1 కోటి 8 లక్షల సంతకాల సేకరణ
- హైదరాబాద్‌లో అపూర్వమైన ముగింపు సభ (2003 అక్టోబరు 19)

**సాధించిన విజయాలు**

- తొలి సంతకం చేస్తామని ప్రభుత్వ, ప్రతిపక్షాల ప్రకటన దేశం దృష్టిని ఆకర్షించిన ఉద్యమం-పంచాయితీలకు పెరిగిన నిధులు

## గ్రామాలకు ఆరోగ్య మిషన్

**సాగించిన ఉద్యమాలు**

- 1997 నుండి ఆరోగ్య సేవల సంస్కరణల ప్రతిపాదన
- అనేక సర్వేలు, నివేదికలు రూపొందించింది
- పబ్లిక్–ప్రయివేటు భాగస్వామ్యాన్ని ప్రతిపాదించింది
- NACలో ఆరోగ్యమిషన్ రూప కల్పనలో డా॥ జెపి కీలక పాత్ర

**సాధించిన విజయాలు**

- 2005లో జాతీయ గ్రామీణ ఆరోగ్యమిషన్ ప్రారంభం
- ప్రతి 5,000 గ్రామీణ జనాభాకి ఒక ఆశా వర్కర్
- ఆరోగ్య ఉప కేంద్రాలకు ఏటా రూ. 10,000/-
- పారిశుద్ధ్యానికి గ్రామానికి రూ. 15,000/-
- PHCలకు, మండలాలకు ప్రత్యేక గ్రాంట్లు

## సహకారానికి రాజ్యాంగ రక్షణ

**సాగించిన ఉద్యమాలు**

- ప్రాథమిక హక్కుగా సహకార సంఘాల ఏర్పాటు
- ప్రభుత్వం జోక్యం లేని ఉదార చట్టానికి ఆందోళన
- రాష్ట్ర హైకోర్టులో పలుసార్లు పోరాటం
- పాల సహకార సంఘాలతో కార్యాచరణ

**సాధించిన విజయాలు**

- 2012లో 97వ రాజ్యాంగ సవరణ ప్రాథమిక హక్కుగా సహకార సంఘాలు
- ప్రభుత్వ జోక్యం లేని ఉదార చట్టం
- ప్రభుత్వ జోక్యానికి వ్యతిరేకంగా హైకోర్టులో విజయాలు

## ప్రజలకు అందుబాటులో ఓటర్ల నమోదు

**సాగించిన ఉద్యమాలు**

- 2004లో 112 పోలింగ్ స్టేషన్లలో శాంపిల్ సర్వే 2005లో సనత్‌నగర్ నియోజకవర్గంలో సంపూర్ణ ఓటర్ల సర్వే
- 15–40% వరకు తప్పులతో జాబితాలు
- పలుసార్లు భారత ఎన్నికల కమిషన్‌కు నివేదికలు
- సులభంగా నమోదు కోసం పలు కార్యక్రమాలు

**సాధించిన విజయాలు**

- ప్రజల చేతికి మొబైల్, ఆన్‌లైన్‌లో ఓటు నమోదు
- మీ పోలింగ్ స్టేషన్‌లోనే ఓటర్ల జాబితా
- మీ పోలింగ్ స్టేషన్‌కు ఒక ప్రత్యేక అధికారి
- 2008లో పోస్టాఫీసులో ఓటర్ల జాబితాలు, నమోదుకు ఏర్పాట్లు

2010 నుండి **NRI** లకు కూడ ఓటింగ్ హక్కు

## ఎన్నికల్లో అభ్యర్థులు చరిత్ర చెప్పాల్సిందే!

**సాగించిన ఉద్యమాలు**

- 1999 నుండి ఎన్నికల నిఘా ఉద్యమాలు
- నేర చరితుల వివరాల గుట్టురట్టు
- అభ్యర్థులతో ఉమ్మడి వేదికలు-ప్రజలకు ప్రశ్నించే హక్కు
- 2002లో సుప్రీం తీర్పు అమలు కోసం లక్ష పోస్ట్‌కార్డుల ఉద్యమం
- అక్టోబరు 2న 200 కేంద్రాలలో మౌన ప్రదర్శనలు
- అక్టోబరు 27-30, పది లక్షల మందితో ప్రజా బ్యాలెట్

**సాధించిన విజయాలు**

- అభ్యర్థులు చరిత్ర చెప్పాల్సిందే - సుప్రీం కోర్టు తీర్పు (2003)
- నామినేషన్‌తో పాటు నేరచరిత్ర, ఆస్తిపాస్తుల అఫిడవిట్లు దాఖలు చేయకపోతే నామినేషన్ రద్దు

## శిక్షపడ్డా చట్టసభల్లోనే ఆర్డినెన్సుకు చుక్కెదురు

**సాగించిన ఉద్యమాలు**

- శిక్షపడితే చట్టసభకు అనర్హత ప్రతిపాదన (1997 నుండి)
- నేరచరితుల ప్రవేశం లేని చట్టసభల కోసం ప్రచారం
- 2006లో పార్లమెంటుకు ప్రతిపాదన

**సాధించిన విజయాలు**

- 2013 సుప్రీం తీర్పు ఒక ప్రజా విజయం
- బ్లాక్ ఆర్డినెన్సు తిరస్కరించాలని రాష్ట్రపతికి లోక్‌సత్తా లేఖ
- మార్గమధ్యంలోనే ఆగిన బ్లాక్ ఆర్డినెన్సు

## పార్టీ మారితే సీటు గోవిందా..!

**సాగించిన ఉద్యమాలు**

- పార్టీ ఫిరాయింపుల చట్టం కట్టుదిట్టానికి డిమాండ్ (1997)
- పార్టీ మారితే సీటు కోల్పోయేలా డిమాండ్

**సాధించిన విజయాలు**

- 2003లో పార్టీ ఫిరాయింపుల చట్టానికి సవరణ
- పార్టీ మారితే సీటు గల్లంతయ్యే నిబంధన

## జంబో మంత్రి వర్గాలపై అంకుశం

**సాగించిన ఉద్యమాలు**

- పదవుల పందేరంగా మంత్రివర్గాల విస్తరణపై నిరసన
- చట్టసభ సంఖ్యలో 10 శాతం మించరాదని లోక్‌సత్తా ప్రచారం

**సాధించిన విజయాలు**

- మంత్రివర్గాలకు రాజ్యాంగబద్ధంగా గరిష్ఠ పరిమితి
- చట్టసభ సభ్యుల సంఖ్యలో 15 శాతం పరిమితి విధింపు

## పార్టీ నిధుల చట్టం - విరాళాలకు పన్ను రాయితీ

**సాగించిన ఉద్యమాలు**

- 1997 నుండి పార్టీల సంస్కరణల కోసం ఉద్యమం
- నిధులు - జమా ఖర్చులలో పారదర్శకత
- బ్లాక్ మనీ బదులు నిజాయితీగా నిధులు

**సాధించిన విజయాలు**

- 2003లో పార్టీ నిధుల సేకరణ చట్టం
- విరాళాలు ఇచ్చే వారికి పన్ను రాయితీ
- ఎన్నికల కమీషన్‌కు పార్టీల ఎకౌంట్లు
- రూ. 20 వేలు మించి విరాళాలిచ్చే వారి పేర్లు వెల్లడి

## అవినీతి వ్యతిరేకంగా పోరాటం

**సాగించిన ఉద్యమాలు**

- డిసెంబరు 9 - ఐ.రా.స. అవినీతి వ్యతిరేకదినం
- 2004 నుండి సభలు - సమావేశాలు - ప్రదర్శనలు
- యువత కోసం "దేశమును ప్రేమించుమన్నా" కార్యక్రమం
- అవినీతి కుంభకోణాలపై న్యాయపోరాటం
- 2010లో 2జీ స్పెక్ట్రం లైసెన్సుల రద్దు కోసం కేసు

**సాధించిన విజయాలు**

- 2012లో సుప్రీంకోర్టు తీర్పుతో 122 లైసెన్సుల రద్దు
- కాంపిటేటివ్ బిడ్డింగ్ పద్ధతికి ఆమోదం
- అవినీతి వ్యతిరేక ఉద్యమంలో లక్షలాదిగా విద్యార్థులు

## దేశానికి లోక్‌పాల్, రాష్ట్రాలకు లోకాయుక్త

**సాగించిన ఉద్యమాలు**

- 2011 ఏప్రిల్ 24న జాతీయ స్థాయిలో రౌండ్‌టేబుల్
- ఒకే చట్టంలో లోక్‌పాల్, లోకాయుక్త, అంబుడ్స్‌మన్
- 2011 జూలైలో రాష్ట్రంలో జెపి లోక్‌పాల్ రథయాత్ర
- పార్లమెంటు స్టాండింగ్ కమిటీ ముందు ప్రతిపాదన
- రాష్ట్రానికి లోకాయుక్త బిల్లు రూపకల్పన

**సాధించిన విజయాలు**

- పార్లమెంటులో జెపి సూచనలు ప్రస్తావించిన ప్రధాని
- స్టాండ్‌కమిటీలో లోక్‌సత్తా ప్రతిపాదనలకు మద్ధతు

## నేషనల్ జ్యుడీషియల్ కమీషన్

**సాగించిన ఉద్యమాలు**

- న్యాయవ్యవస్థలో అవినీతిని ఎండగట్టింది
- 2011లో జస్టిస్‌లు వర్మ, కృష్ణయ్యర్, వెంకటాచలయ్యలతో కమిటీ
- నేషనల్ జ్యుడీషియల్ కమీషన్‌పై ప్రభుత్వానికి లోక్‌సత్తా నివేదిక
- జ్యుడీషియల్ సర్వీసెస్ ఏర్పాటుకు ప్రతిపాదన

**సాధించిన విజయాలు**

- 2013లో పార్లమెంటులో నేషనల్ జ్యుడీషియల్ కమీషన్ బిల్లు
- లోక్‌సత్తా ప్రతిపాదనలే ప్రాతిపదిక
- స్వతంత్ర ప్రతిపత్తిగా నియామక వ్యవస్థ
- అవినీతిపరులను తొలగించే ఏర్పాటు
- 2010లో న్యాయవ్యవస్థలో జవాబుదారీతనానికి పార్లమెంటులో బిల్లు

## గ్రామ న్యాయాలయాలు

**సాగించిన ఉద్యమాలు**

- 2003లో స్థానిక న్యాయాలయాల బిల్లు ప్రతిపాదన
- 2003 ఫిబ్రవరిలో ప్రముఖ న్యాయనిపుణులతో సమావేశం
- జిల్లాలలో ప్రజాభిప్రాయాన్ని సమీకరించిన లోక్‌సత్తా
- స్థానిక న్యాయాలయాల కోసం NACలో ప్రతిపాదన

**సాధించిన విజయాలు**

- జాతీయ స్థాయిలో గ్రామ న్యాయాలయాల చట్టం-2009
- లోక్‌సత్తా బిల్లులో అంశాలు దీనికి ప్రాతిపదికగా వున్నాయి

## పోలీసు వ్యవస్థలో సంస్కరణలు

**సాగించిన ఉద్యమాలు**

- పోలీసు సంస్కరణలకు విస్తృత ప్రచారం
- సెమినార్లు - పుస్తక ప్రచురణలు
- రాజకీయాలకు దూరంగా నేర పరిశోధన
- స్థానిక ప్రభుత్వాల పరిధిలో సివిల్ పోలీసు

**సాధించిన విజయాలు**

- 2006లో సుప్రీం తీర్పు - లోక్‌సత్తా ప్రతిపాదనలకు విజయం
- సుప్రీం ఆదేశాలతో నేరపరిశోధన వ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తికి మార్గం

## స్థానిక ప్రభుత్వాల సాధికారత సమాఖ్య

**సాగించిన ఉద్యమాలు**

- 2003 ఫిబ్రవరి 23 సాధికారత సమాఖ్య ఏర్పాటు
- కోటి సంతకాల ఉద్యమంలో ప్రముఖపాత్ర
- స్థానిక ఎన్నికల కోసం న్యాయపోరాటం
- 2013 అక్టోబరు 22న ఉద్యమ రౌండ్‌టేబుల్

**సాధించిన విజయాలు**

- రాష్ట్ర, జాతీయ అధికార సమావేశాలలో గుర్తింపు
- రెండవ పాలనా సంస్కరణల సంఘం ఆమోదించింది
- కేంద్ర పంచాయితీరాజ్ శాఖలో కదలిక

## రైతుల ఉద్యమానికి కొత్తచూపు

**సాగించిన ఉద్యమాలు**

- 2011 స్వతంత్ర రైతు సంఘాల సమాఖ్య ఏర్పాటు
- స్వేచ్ఛా మార్కెట్ – లాభసాటి వ్యవసాయంపై ప్రచారం
- 2012లో జెపి రైతు చైతన్యయాత్రలు
- ఎక్కడైనా అమ్ముకునే స్వేచ్ఛ కోసం జెపి పాదయాత్రలు

**సాధించిన విజయాలు**

- గిట్టుబాటు నుండి లాభసాటికి మారిన నినాదం
- జెపి పాదయాత్ర – ఒక్క సీజనులో 3600 కోట్లు లబ్ధి
- పాక్షికంగా విదేశీ ఎగుమతులకు అంగీకారం
- దిగుమతి సుంకాల విధింపు ప్రారంభం

## సురాజ్య ఉద్యమం

**సాగించిన ఉద్యమాలు**

- లోక్‌సత్తా చొరవతో సురాజ్యం విశాల వేదిక
- 2012 ఆగస్టు 9 నుండి 90 పట్టణాలలో రౌండ్‌టేబుల్స్
- వేలాదిమంది విద్యార్థుల ప్రతిజ్ఞలు
- డిసెంబరు 6–8 జేపీ మూడురోజుల దీక్ష
- డిసెంబరు 6–9 మధ్య వేలాదిమంది ప్రదర్శనలు

**సాధించిన విజయాలు**

- పట్టణాలలో మధ్య తరగతి ప్రజల భాగస్వామ్యం
- వేలాదిమంది విద్యార్థులపై ప్రభావం
- సురాజ్యం డిమాండ్స్‌కు విస్తృత మద్ధతు

## మహిళా రిజర్వేషన్లు – సాధికారత

## మద్యనియంత్రణకు మహోద్యమాలు

**సాగించిన ఉద్యమాలు**

- 2002లో మహిళా రిజర్వేషన్ల ప్రత్యామ్నాయ బిల్లు
- 2004లో 12 జిల్లాలలో మహిళా ప్రజాప్రతి నిధులకు శిక్షణ
- రాష్ట్రస్థాయిలో మహిళా సాధికారత సదస్సు
- 2007 నుండి మద్యనియంత్రణపై మహోద్యమం
- పెదగొట్టిపాడు నుండి గుంటూరుకు జేపీ పాదయాత్ర
- 2012లో మద్యం షాపుల వేలం పాటకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు

**సాధించిన విజయాలు**

- స్థానిక ప్రభుత్వాలలో 50%కు పెరిగిన మహిళా రిజర్వేషన్లు
- మద్యం షాపుల వేలం పాటలు బంద్
- టెండర్ పద్ధతిలోనూ కొనసాగుతున్న బెల్టుషాపులు

❖❖❖


Estd. 1952
HP
M/s. M.Jagannadham & J.S. Prasad
Dealers : HINDUSTAN PETROLEUM CORPN. LTD
CHILAKALURIPET - 522 616, A.P.
Ph : 254705
Proprietor :
J.V.DILEEP
M.B.A.
PETROL/DIESEL, MOBILE OIL, GREASE, BRAKE OIL,
B.,WATER & ACID, GEAR OIL AVAILABLE HERE




# ‘సురాజ్యం’ నిర్మిద్దాం

- డా॥ జయప్రకాష్ నారాయణ్

**“స్వరాజ్యం నా జన్మహక్కు” అని లోకమాన్య తిలక్ శతాబ్దం క్రితం నినదించి ప్రజలని ఉత్తేజితుల్ని చేశారు. తెల్లదొరల పాలన భారతీయుల ఆత్మగౌరవానికి కళంకంగా ఆనాటి నేతలంతా భావించి రాజీలేని పోరాటం చేశారు. లక్షలాది స్వతంత్రయోధుల త్యాగఫలంగా స్వరాజ్యాన్ని సాధించుకోగలిగాం. మన జాతి నిర్మాతల పుణ్యమా అని ఉదాత్తమైన మానవ విలువలకి ప్రతీకగా, స్వేచ్ఛకి, పౌరసార్వభౌమత్వానికి సంకేతంగా మనం గర్వించే రాజ్యాంగాన్ని పొందాం. ఈ స్వరాజ్యాన్ని మనం స్వరాజ్యం చేసుకోవాలి.**

ఈ కాలంలో కొంత మేరకి అభివృద్ధిని సాధించుకుంటున్నాం. కాని నాయకులు మారినా, ప్రభుత్వాలు కుప్పకూలినా పాలనపేరుతో దోపిడి పెరిగిపోతున్నది. మన జాతీయ పోరాటనేతలు స్వరాజ్యాన్ని గూర్చి ఎన్నో కలలు కన్నారు. కాని కాలక్రమేణా మన స్వరాజ్యం కొంత మంది ‘స్వాహారాజ్యం’గా మారిపోయింది. కేవలం తెల్లదొరలని సాగనంపి, తరచు ఎన్నికల ద్వారా ప్రభుత్వాన్ని మార్చగానే స్వరాజ్యం వచ్చిందనుకుంటే అది భ్రమే. ఈరోజు దేశమంతటా అధికారాన్ని, రాజకీయాన్ని, పాలనని చూస్తే మూడు రీతులు స్పష్టంగా కానవస్తున్నాయి.

## మహోద్యమంగా సురాజ్యం

**మొదటిది:** రాజకీయాన్ని వ్యాపారంగా మార్చి, పాలనలో అంతులేని దోపిడీకి పాల్పడుతున్నారు. పార్టీలు కొందరి వ్యక్తుల, కుటుంబాల స్వంత ఆస్తులుగా మారిపోయాయి. సభ్యులు కేవలం పల్లకీలు మోసే బోయీలుగా, జెండాలు పట్టే కూలీలుగా, అధికారంలో ఉన్న వాళ్ళకి లంగి ఉండే బానిసలుగా మారిపోయారు. పార్టీలలో పదవులు కేవలం అధినాయకుల అండ ఉన్న కొంతమందికి స్వంతం; నాయకత్వం కుటుంబ వారసత్వంగా సంక్రమించే హక్కు; అక్రమార్జన ద్వారా సేకరించిన డబ్బులో కొంత భాగం ఎన్నికలలో పెట్టుబడిగా పెట్టటం, బలవంతంగానో, ప్రలోభాలతోనో డబ్బులు సేకరించి ఖర్చుపెట్టటమే నిధుల వినియోగం. ఇక పార్టీ తరపున పోటీ చేసేవాళ్ళు కేవలం రాజకీయ వ్యాపారంలో భాగస్వాములు. ఓటు పొందాలంటే నోట్లతో కొనుక్కోవటం, సారాయి మత్తులో ముంచి లంగదీసుకోవటం ఈనాటి సంప్రదాయ రాజకీయానికి ఆనవాయితీ అయింది. ఒకసారి పదవుల్లోకి వచ్చేక పెట్టిన పెట్టుబడికి పది, వంద రెట్లు ఆర్జించటమే రాజకీయం లక్ష్యం. ఈ అక్రమార్జన కోసం కాంట్రాక్టులలో కమీషన్లు, లైసెన్సులలో ముడుపులు, బదిలీలకి లంచాలు, పోలీసు కేసుల్లో పైరవీలు, భూముల కబ్జాలు, ప్రాజెక్టులలో వాటాలు, ప్రతిపనికి ఆమ్యామ్యాలు. ఇవన్నీ మన రాజకీయంలో, పాలనలో అంతర్భాగమయ్యాయి. చట్టాన్ని, రాజ్యాంగాన్ని నిలబెట్టవలసిన రాజకీయం వాటిని తుంగలోకి తొక్కుతున్నది. గూండాలు స్వైరవిహారం చేస్తున్నారు; నేరస్తులు నాయకులుగా చెలామణీ అవుతున్నారు. ఇలా అక్రమార్జన, రాజకీయంలో నేరప్రవృత్తి, అవినీతి, దుష్పరిపాలన, అధికార దుర్వినియోగం, అమాయకులకి అడుగడుగునా అన్యాయం ఇవన్నీ విడదీయనంతగా కలిసిపోయాయి. డబ్బు పంపిణీ, మద్యం సరఫరా లేకుండా, అక్రమార్జన లేకుండా, అసలు రాజకీయం సాధ్యమే కాదనే పరిస్థితిని ఈనాటి సంప్రదాయ పార్టీలు కావాలని సృష్టించాయి. స్వరాజ్యాన్ని స్వాహారాజ్యంగా మార్చాయి. గొర్రెలని తినేవాడు పోతే బర్రెలు తినేవాడు వస్తాడనే చందాన రాజకీయాన్ని తయారు చేశాయి.

**రెండవది:** ఒకవేళ ప్రజలంతా తాము కోల్పోతున్నదేమిటో తెలుసుకుని, డబ్బుకి, మద్యానికి లోబడకుండా ఓటేస్తారేమో. ఈ భయంతో సంప్రదాయ రాజకీయం సమాజాన్ని కులం, మతం, భాష ప్రాంతం పేరుతో చీల్చటం, విభజించి పాలించడం నేర్చుకున్నది. జాతీయతని, పౌరసత్వాన్ని విస్మరించి ప్రజల మధ్య ద్వేషాన్ని, అసూయని రగల్చటం ఈ దివాళాకోరు రాజకీయానికి అవసరం. కులం పేరుతో రెచ్చగొట్టటం, మతం పేరుతో ద్వేషాన్ని నింపటం, ప్రాంతం పేరుతో ప్రజలని విడగొట్టటం ఎన్నో వైవిధ్యాలున్న ప్రాచీన సమాజంలో చాలా సులువు. ఇలాంటి

కృత్రిమ అడ్డుగోడల్ని నిర్మించి సమాజాన్ని సంకుచితం చేస్తే, పాలకుల అన్యాయాన్ని ఎదిరించే శక్తి పౌరులకుండదు. ముక్కలయిన సమాజంలో ఎన్నికయిన వాడి అవినీతిని గాని, అధికారి దుర్మార్గాన్ని గాని ప్రశ్నించటం కష్టం. ఏం చేసినా 'మనవాడే గదా' అనే తత్వం ఉన్నప్పుడు దోపిడీకి గురవుతున్న వాళ్ళు మౌనంగా అన్యాయాన్ని భరించాల్సిందే. మన 'స్వరాజ్యం' లో సంప్రదాయ రాజకీయం ప్రజలని ఇలా విభజించి పబ్బం గడుపుకోవటంలో ఆరితేరింది. అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలని కాపాడటం, సంకుచితత్వాన్ని తొలగించి అందరినీ సమన్వయం చేయటం సరయిన స్వరాజ్యంలో రాజకీయం చేయవలసిన పని. కాని స్వాహారాజ్యంలో, సంకుచిత రాజకీయం పని ప్రజలలో అనుక్షణం విభేదాలని సృష్టించి పబ్బం గడుపుకోవటం.

**మూడవది:** రాజకీయాన్ని వ్యాపారంగా మార్చి ఓట్లని డబ్బుతో, ప్రలోభాలతో, సారాయితో కొన్న సమాజాన్ని చీల్చి ప్రజలని విభజించినా, ఎప్పుడో ఒకప్పుడు తమ జీవితాలు బాగుపడాలన్న కోర్కె సామాన్యులకి కలిగితే స్వాహారాజ్యం ప్రమాదంలో పడుతుంది. అలాంటి ప్రమాదం లేకుండా ఉండాలంటే ప్రజలని తాత్కలిక తాయిలాలతో తృప్తి పరచాలి. అందుకే తాత్కాలిక రాయితీలతో ఓటర్లని మభ్యపెట్టటం ఈనాటి రాజకీయంలో అనవాయితీ అయ్యింది. బీదరికాన్ని తొలగించి ప్రజలని వారి కాళ్లమీద వారు నిలబడేలా చెయ్యాలంటే మంత్రదండాలు, తాయెత్తులతో ఫలితాలు రావు. అందరికీ మంచి ప్రమాణాల విద్య, ప్రతి కుటుంబానికి మంచి ఆరోగ్యం, ప్రతి పౌరుడికి సంపదని సృష్టించే నైపుణ్యం, వ్యవసాయం, ఇతర సంప్రదాయ వృత్తులలో ఆదాయాన్ని పెంచే ఏర్పాట్లు – ఈ నాలుగే బీదరికాన్ని అంతం చేసి అందరికీ న్యాయం అందించే మార్గాలు. కాని ఇవి జరిగితే ఈ దోపిడీ రాజకీయాన్ని, అవినీతి పాలనని స్వాహారాజ్యాన్ని కొనసాగించడం అసాధ్యం. అందుకే నేటి పాలనలో అడపాదడపా తాత్కాలిక రాయితీల ప్రకటన జరుగుతుంది. ప్రతి రూపాయిలో ముప్పావలాని దోచుకోవటం, వనరులని వృథా చేయటం, మిగిలిన కొద్ది మొత్తంతో ప్రజలకి ప్రత్యేకంగా రాయితీలిస్తున్నట్టు నటించి ఓట్లు రాల్చుకోవడం స్వాహారాజ్యంలో తరచు కనిపించే ప్రక్రియలు. ఉచితంగా కలర్ టీవీలు, రుణాల మాఫీలు, తాళిబట్లు, హాజ్‌యాత్రలు, మానస సరోవర్ సబ్సిడీలు, ఇంకెన్నో రాయితీలు – ఇలా ప్రజాధనంతో పౌరులని యాచకులుగా మార్చటం రాజకీయ చతురతగా మారిపోయింది. పౌరుల శక్తి సామర్థ్యాలు వికసించటం కోసం తప్ప, ప్రజలు తమ కాళ్ళ మీద తాము నిలబడడం కోసం తప్ప మరే పనికైనా పన్నుల డబ్బుని ఖర్చు చేసి బీదరికాన్ని కొనసాగించటానికి నేటి పార్టీలు, ప్రభుత్వాలు విపరీతంగా పోటీ పడుతున్నాయి. ప్రజలెంత అమాయకులుగా, అసహాయులుగా ఉంటే పాలకులకి అంత ఆనందం. అప్పుడే స్వాహారాజ్యం యథేచ్ఛగా కొనసాగుతుంది.

మన స్వతంత్రయోధులు దశాబ్దాల పర్యంతం పోరాడి సాధించిన స్వరాజ్యం ఇలా స్వాహారాజ్యంగా మారిన నేపథ్యంలో లోక్‌సత్తా ఉద్యమం తొలి నుంచి ఈ స్వాహారాజ్యం అంతం కావాలని పోరాడుతోంది. రాజ్యాంగ ఫలాలు పొందటం మనందరి జన్మహక్కు. పరాయి వాళ్ళ పాలన పోయి కేవలం వాక్స్వాతంత్ర్యం, ఓటుహక్కు, ఆటగాళ్ళ మార్పు ఉంటే చాలదు. ఆట నియమాలు మారి అందరికీ రాజ్యంగ ఫలాలందించటం కోసం లోక్‌సత్తా 'సురాజ్య' ఉద్యమాన్ని ప్రతిపాదిస్తోంది.

"సురాజ్యం అంటే ఏమిటీ? స్వాహారాజ్యాన్ని సురాజ్యంగా మార్చాలంటే ఏం జరగాలి? సురాజ్యానికి నిర్దిష్టమయిన లక్ష్యాలని ప్రతిపాదించినప్పుడే మరోసారి ప్రజలు మోసపోకుండా కాపాడుకోగలం; ఆశించిన ఫలితాలని పొందగలం. లోక్‌సత్తా ఐదు ప్రాథమిక లక్ష్యాలని ప్రతిపాదిస్తూ సురాజ్య ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నది.

**1. కొత్త రాజకీయ సంస్కృతి ఈనాటి వ్యాపార, పెత్తందారీ రాజకీయ సంస్కృతిని అంతం చేసి ప్రజాస్వామ్య రాజకీయాన్ని ప్రతిష్ఠించాలి.**

- కొందరి స్వంత ఆస్తులుగా, ఆధునిక జమీందారీలుగా, కుటుంబ వారసత్వంగా మారిన పార్టీలని ప్రజాస్వామీకరించి సభ్యులు సంస్థలుగా, సమాజం సంపదగా నిలబెట్టాలి. వనరుల సమీకరణ, వినియోగం పారదర్శకంగా ధర్మబద్ధంగా, చట్టం పరిధిలో ఉండాలి.
- గూండాలని, నేరస్తులని, అక్రమార్జనపరులని, నాయకుల సంతానాన్ని ప్రజల నెత్తిన రుద్దే దారుణ సంస్కృతికి స్వస్తి చెప్పి సమాజంలో అత్యుత్తములని, నిజాయితీపరులని, సమర్థులు, అన్ని వర్గాల ప్రయోజనాలని కాపాడే వారిని ప్రజాజీవనంలోకి తేవాలి.
- ఎన్నికలలో ఓట్ల కొనుగోలు, సారా పంపిణీ, బలప్రయోగం, దొంగఓట్లు అంతం కావాలి.
- సమాజాన్ని చీల్చే దుష్టసంస్కృతిస్థానే ఒకే జాతి, ఒకే

పౌరసత్వం రాజకీయానికి ఆలంబన కావాలి.

**2 అవినీతి అంతం :** విశృంఖలంగా అడుగడుగునా రాజ్యమేలుతున్న అవినీతిని అంతం చేసి, స్వాహారాజ్యం స్థానంలో సురాజ్యాన్ని స్థాపించాలి.

- అవినీతిపరుల ఆస్తులని ప్రజల పరం చేసేందుకు చట్టాన్ని తెచ్చి, అక్రమార్జనతో పాటు ఇతర ఆస్తుల కుటుంబానికి అందకుండా చెయ్యాలి.
- అవినీతిపరుల ఆట కట్టించటానికి స్వతంత్ర ప్రతిపత్తితో, సర్వాధికారాలు, సిబ్బందితో, పక్షపాతాలకతీతంగా ఉండే సంస్థని జాతీయ, రాష్ట్ర, జిల్లా, నగరస్థాయిలలో ఏర్పాటు చేయాలి.
- ప్రతి జిల్లాకి ప్రత్యేక కోర్టులని ఏర్పాటు చేసి అవినీతిపరులకి సత్వరం జైలు శిక్ష పడేలా చూడాలి.
- ప్రజలని అవినీతిపై పోరాటంలో భాగస్వాములని చెయ్యటం కోసం, కొనుగోళ్ళలో, కాంట్రాక్టులలో, పథకాల అమలులో ప్రజల నిఘా, అజమాయిషీ ఉండడం కోసం తగిన చట్టాలని చేసి, వాటి సత్వర అమలుకి సంస్థాగత ఏర్పాట్లు చెయ్యాలి.

**3. అందరికీ ఎదిగే అవకాశాలు :** ఆధునికయుగంలో పుట్టుకతో వివక్ష లేకుండా ప్రతి బిడ్డకి విద్య, ఆరోగ్యాన్ని అందించటమే రాజకీయానికి, రాజ్యవ్యవస్థకి నైతిక పునాది. అందరికి ఎదిగే అవకాశాలివ్వని వ్యవస్థ ప్రజలని కేవలం ఓటు బ్యాంకులుగా, చేయిచాచి అర్థించే యాచకులుగా మారుస్తుంది. సురాజ్యంలో అందరి శక్తిని వికసింపజేయటం, నివారించదగ్గ బాధలని నిర్మూలించటం, ఆర్థికవ్యవస్థలో పాలుపంచుకునే నైపుణ్యాన్నివ్వటం మౌలిక లక్ష్యాలు కావాలి.

- ప్రతి బిడ్డకి పన్నెండేళ్ళ పాటు మంచి ప్రమాణాల విద్య అందించటం కోసం సర్వశక్తుల్ని కేంద్రీకరించి ప్రతి పౌరుడి శక్తి సామర్థ్యాలని వెలికితీయాలి.
- ప్రతి కుటుంబానికి పూర్తి ఆరోగ్య భద్రతని కల్పించి ఏ వ్యాధికైనా స్వంత ఖర్చు లేకుండా నచ్చిన ఆసుపత్రిలో చికిత్స అందే ఏర్పాటు చెయ్యాలి.
- ప్రతి పౌరుడికి నైపుణ్యాన్ని పెంచి సంపద సృష్టిలో పాలుపంచుకునే అవకాశాన్ని కల్పించాలి.

**4. అందరికీ ఒకే న్యాయం :** మనది పేరుకు స్వరాజ్యమయినా వాస్తవానికి చట్టం ఉన్నవాడికి చుట్టమయింది. ఉన్నవాడికో న్యాయం, లేని వాడికో న్యాయం సర్వత్రా అమలవుతోంది. బడితే ఉన్నవాడిదే బర్రెకావటంతో నేరస్తులకి గిరాకీ పెరిగింది. అందరికీ సమాన న్యాయం అందించటం, ప్రతిపౌరుడూ తలెత్తుకుని హుందాగా తిరిగే పరిస్థితిని కల్పించటం సురాజ్యానికి ప్రాతిపదిక కావాలి.

- పోలీసు యంత్రాంగానికి స్వయం ప్రతిపత్తినిచ్చి, నేర పరిశోధనని నిష్పాక్షికంగా, సమర్థంగా జవాబుదారి తనంతో చేపట్టే విధంగా ఏర్పాట్లు చేసి సామాన్యులకి రక్షణ కల్పించాలి; చట్టాన్ని ఉల్లంఘించే వాళ్ళు ఎంత బలవంతులయినా వారిని శిక్షంచ గలగాలి. పౌరుడు నిర్భయంగా పోలీసు అండని కోరే స్థితిని, కోటీశ్వరుడయినా, అధికారంలో ఉన్నవాడయినా చట్టాన్ని ఉల్లంఘించటానికి భయపడే వాతావరణాన్ని సృష్టించాలి.
- న్యాయవ్యవస్థని ప్రజలకి అందుబాటులోకి తెచ్చి, సకాలంలో సమర్థన్యాయం అందరికీ సులభంగా అందే మార్పులు తేవాలి.

**5. ఇంటి ముంగిట ప్రభుత్వం, కంటి ముందు పాలన :** పేరుకి స్వపరిపాలన అయినా పాలన ప్రజలకి దూరంగా ఉంటే ఫలితాలు రావు. అధికారాన్ని పూర్తిగా వికేంద్రీకరించటం, పౌరుణ్ణి పాలనకి కేంద్రబిందువుని చేయటం, ప్రజలకి వీలయినంత చేరువగా బాధ్యతలని నిర్వహించే ఏర్పాట్లు చెయ్యటం, పౌరుడు నిరంతరం నిలదీసే అవకాశాన్ని కల్పించటం, జవాబుదారీతనం కోసం ఏర్పాట్లు చెయ్యటం, సురాజ్య నిర్మాణంలో కీలకమయినవి. స్థానిక ప్రభుత్వాల సాధికారత, పౌరుల సార్వభౌమత్వం సురాజ్యానికి పునాదులు.

- జిల్లా ప్రభుత్వాల ఏర్పాటు
- నగరాలు, పట్టణాలు, గ్రామాల స్వయంపాలన
- వనరులు, బాధ్యతలు స్థానికంగా ప్రజల చేతుల్లో వుంచటం
- కీలకమైన సేవలని పౌరబృందాలే నిర్వహించుకోవటం
- పోలీసు, న్యాయవ్యవస్థలలో వికేంద్రీకరణ
- పాలనా సమాచార హక్కు పూర్తి అమలు
- సకాలంలో సేవల కోసం విధిగా అమలయ్యే పౌరసేవాపత్రాలు
- స్థానికంగా అవినీతిని అంతం చేసేందుకు సంస్థాగత ఏర్పాట్లు

మన రాజ్యాంగ నిర్మాతలు, స్వతంత్రయోధులు ఆశించిన లక్ష్యాలు సాధించటమే సురాజ్యపోరాట లక్ష్యం. ప్రతి పౌరుడు సార్వభౌముడయ్యే నిజమయిన ప్రజారాజ్యాన్ని సాధించటమే మన కర్తవ్యం. ఈ సురాజ్య ఉద్యమం జాతి మొత్తానికి వర్తించేది. ఇది రెండవ స్వతంత్రపోరాటం. ◆

# సురాజ్య ఉద్యమం - అంతం కాదిది ఆరంభం



# సురాజ్య ఉద్యమం – రౌండ్‌టేబుల్స్, ప్రతిజ్ఞలు











# దళిత యువజన సేవా సమితి - కుప్పం

కుప్పం కొత్తపేటలో 2004 సం॥లో దళితుల అభ్యున్నతి కోసం దళిత యువజన సేవా సమితి కె.కన్నన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది. ఈ సేవా సమితి యందు పలు సామాజిక సేవలు మండల పరిధిలోని గ్రామాలకు విస్తరిస్తూ రోజురోజుకు ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నది. 2004వ సం॥లో సంస్థను ప్రారంభించి వారి ఆధ్వర్యంలో ఇప్పటివరకు అనాధ శవాల దహనక్రియలు, భారతదేశంలో సంభవిస్తున్న తుఫానులు, భూకంపాలు, వరద బాధితుల సహాయార్థం పట్టణంలో నిధులు సేకరించి వారికి పంపించడమైనది

కుప్పం పట్టణంలో మన రాష్ట్రముఖ్యమంత్రి వర్యులు దివంగత
డా॥ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారి చేతులు మీదుగా
**డా॥ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ** జరిగినది

## సమితి ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు

- ఉచిత వివాహాలు
- పేద విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ ఏర్పాటు
- దళితవాడలో మౌలిక వసతులు కల్పనకు ప్రాధాన్యత
- ప్రతి దళితవాడలో డా॥ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు
- పేద విద్యార్థులకు విద్య కొరకు సమితి తరపున ఆర్థిక సహాయం



**కె. కన్నన్**

# దేశానికి, రైతులకు లాభదాయకంగా వ్యవసాయంలో స్వేచ్ఛా వాణిజ్యం

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో పండించే కేవలం ఒక్క వెరైటీ బియ్యాన్ని ఎగుమతి చేసినా ఈ ఏడాది భారత ప్రభుత్వం కనీసం రూ.50,000 కోట్ల లాభాన్ని ఆర్జించగలుగుతుంది. ఆర్థికవేత్త కూడా అయిన ప్రధానమంత్రి... కేవలం విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించటానికే కాకుండా రైతుల్లో నానాటికీ పెరిగిపోతున్న నిరాశనిస్పృహల్ని తగ్గించేందుకు ఈ చారిత్రక అవకాశాన్ని ఆయన వినియోగించుకోవాలి. లైసెన్స్ రాజ్యం నుంచి పారిశ్రామికరంగాన్ని విముక్తం చేసిన ప్రధాని మన్మోహన్ సింగ్ కుప్పకూలిపోయే స్థితిలో ఉన్న వ్యవసాయాన్ని ఆదుకునేందుకు తక్షణ చర్యలు చేపట్టాల్సిన సమయం ఆసన్నమైంది.

**రైతుల కోసం లోక్‌సత్తా ఉద్యమ బాట**

పంట దిగుబడులు పుష్కలంగా రానున్న తరుణంలో, ఆహారధాన్యాలతో గోదాములు ఏమాత్రం ఖాళీలేకుండా నిండుకుండల్లా వుండి వరి ధాన్యం ధరలు కుప్పకూలి రైతుల్ని నాశనం చేసే ప్రమాదకర పరిస్థితి నెలకొంది.

అక్టోబర్ నెలలో 1.6 కోట్ల టన్నుల ఆహారధాన్యాల నిల్వలు అవసరముండగా ప్రభుత్వం వద్ద ఇప్పుడు 4.6కోట్ల టన్నుల నిల్వలు ఉన్నాయి. రైతులు, ట్రేడర్ల వద్ద అదనంగా మరో 2కోట్ల టన్నుల ధాన్యాల నిల్వలు ఉండే అవకాశముంది. వర్షాలు పుష్కలంగా కురిసి సాగువిస్తీర్ణం పెరగటం వల్ల దేశం ఈసారి రికార్డుస్థాయి దిగుబడిని సాధించే పరిస్థితి ఉంది. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) కనీసం సాగుఖర్చులకు కూడా సరిపోదు. కనీస మద్దతు ధర... గరిష్ట అమ్మకపు ధరగా మారిపోయింది.

ప్రస్తుత పంట సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ 1కోటీ 48లక్షల టన్నుల బియ్యంతో కలిపి రికార్డుస్థాయిలో 2కోట్ల 9లక్షల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తిని సాధించగలదని ప్రభుత్వ అంచనాలు చెబుతున్నాయి. రాష్ట్ర అంతర్గత అవసరాలకు 72లక్షల టన్నుల కంటే ఎక్కువ బియ్యం రాష్ట్రానికి అవసరం లేదు. అంటే, రాష్ట్ర ఆహారధాన్యాల ఉత్పత్తిలో మూడింట రెండొంతులు మిగులుగానే చెప్పుకోవాలి. అంతకుముందు పంటకు సంబంధించి రైతులు, ట్రేడర్ల వద్దనున్న భారీ నిల్వల్ని పరిగణనలోకి తీసుకోకుండానే ఇంత పెద్దఎత్తున మిగులు ఉంటుంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ రైతుల్ని సంకెళ్లతో బందీలుగా చేశాయి. వ్యవసాయరంగంలో ప్రభుత్వం అతి పురాతన కాలంనాటి విధానాల్నే కొనసాగిస్తోంది. అవినీతి, అనాలోచిత లైసెన్స్-పర్మిట్-కోటా రాజ్యం వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేస్తోంది. వ్యవసాయంలో ఉత్పత్తి కూడా వాతావరణ పరిస్థితుల మీద, తెగుళ్ల మీద, నాణ్యమైన ఇన్‌పుట్లు, సకాలంలో పనిసిబ్బంది అందుబాటులో వుండటం మీద ఆధారపడి ఉంది. మూడుపంటల్లో ఏ ఒక్కటి పోయినా రైతులు తీవ్ర నష్టాల పాలవుతున్నారు. కానీ ప్రభుత్వ విధానాలు ఎంత దారుణంగా ఉన్నాయంటే, అన్ని ఆటంకాల్నీ అధిగమించి మంచి పంట వస్తే ధరల్ని దెబ్బతీస్తున్నారు... పంట విఫలమైతే రైతు సర్వం కోల్పోతున్నాడు. పంట పండినా, పండకపోయినా నష్టపోతున్నాడు.

అటువంటి నేపథ్యంలో ధాన్యం ధరలు కుప్పకూలి పోతుండటం ఆశ్చర్యకరమేమీ కాదు. కరవు, వరదల నేపథ్యంలో బాస్మతేతర బియ్యంపై గత ఏడాది విధించిన నిషేధాన్ని కేంద్రప్రభుత్వం కొనసాగిస్తోంది. రాష్ట్రప్రభుత్వం బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు, మన రాష్ట్రంలోని వివిధ జిల్లాల మధ్య స్వేచ్ఛగా పంపిణీకి అనుమతించటం లేదు. కేవలం పరిమిత నిల్వల్ని మాత్రమే, అది కూడా పర్మిట్లతో ద్వారా తమకు అనుకూల కారణాలతో చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ధాన్యం సరాసరి దిగుబడి బస్తా 75 కిలోల చొప్పున 22 బస్తాలు లేదా 16.5 క్వింటాళ్లు. ఎకరా సాగువ్యయం రైతుకు రూ.16,000 అవుతుండగా, కౌలురైతుకు రూ.25,000 అవుతోంది. ఒకవేళ ప్రభుత్వం క్వింటాలుకు రూ.1000/ రూ.1030 మద్దతు ధరను అందించినా, రైతుకు కేవలం తన పెట్టుబడి మాత్రమే వస్తుంది, కౌలురైతుకు నికరంగా నష్టం వస్తుంది. పంట ఇప్పటికే మార్కెట్‌యార్డుల్లోకి వచ్చిన ప్రాంతాల్లో కొనుగోలు ధరలు కనీస మద్దతు ధర కంటే కూడా తక్కువగా ఉన్నాయి.

దేశంలో గోదాముల్లో పేరుకుపోతున్న నిల్వలు సమస్యల్ని అధిగమించి, అంతర్జాతీయ మార్కెట్లలో భారీగా పెరుగుతున్న ధరల వల్ల లాభం పొందేందుకు విజ్ఞత గల ప్రభుత్వం స్వేచ్ఛా వాణిజ్యాన్ని, ఎగుమతుల్ని ప్రోత్సహించాలి. బియ్యం ఎగుమతులకు ప్రైవేటు వర్గాలకు లైసెన్సులు ఇచ్చి పక్షపాతం, బంధుప్రీతి, అక్రమాలు వంటి ఆరోపణలు ఎదుర్కోకుండా ప్రభుత్వం తన సంస్థల ద్వారా మాత్రమే ఎగుమతుల్ని చేసే ఏర్పాటు చేయవచ్చును.

బియ్యం తినే అన్ని దేశాల్లో మంచి డిమాండ్ ఉన్న ఒక సూపర్‌ఫైన్ రకం సోనా మసూరి (బి.పి.టి 5204) బియ్యాన్ని ప్రభుత్వం ఎగుమతి చెయ్యాలి. ప్రస్తుత ఖరీఫ్ దిగుబడి తర్వాత ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల్లో సోనా మసూరి మిగులు నిల్వ కనీసం 1కోటి టన్నులు ఉంటుంది.

### ఎగుమతి లాభంతో రైతులకు భారీ బోనస్

అంతర్జాతీయ మార్కెట్లలో సోనా మసూరి తొమ్మిది కేజీల బ్యాగు ధర 24-27 డాలర్లు పలుకుతోంది. రూపాయల్లోకొస్తే అది కిలోకు రూ.120-135 లేదా ఒక క్వింటాలుకు రూ.12,000-13,500గా ఉంటుంది. పాకిస్తాన్, థాయ్‌లాండ్, ఇండొనేషియా, ఫిలిప్పిన్స్, మరికొన్ని దేశాల్లో వరదల బీభత్సం వల్ల అంతర్జాతీయ మార్కెట్లలో ఆ ధర మరింత పెరిగే అవకాశముంది. నిల్వ, రవాణా తదితర ఖర్చులుపోగా కిలోకు రూ.80 మాత్రమే ప్రభుత్వం లెక్కవేసుకున్నా 1కోటి టన్నుల బి.పి.టి బియ్యం ఎగుమతి వల్ల ప్రభుత్వానికి రూ.50,000 కోట్ల లాభం వస్తుంది.

ప్రభుత్వం 50శాతం లాభాన్ని అట్టిపెట్టుకుని మిగిలింది రైతులకు బోనస్ రూపంలో పంచవచ్చును. సోనా మసూరి రైతులకే కాకుండా ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల్లోని ధాన్యం రైతులందరికీ వచ్చే నాలుగేళ్లపాటు క్వింటాలుకు రూ.500 బోనస్‌గా చెల్లించవచ్చును.

## రైతు తలసరి ఆదాయం ఏటా రూ.15,000, అదే వ్యవసాయేతర వృత్తుల్లో రూ.1,04,000

### ఇది శాపం కాదు- పాలకుల పాపం

దేశజనాభాలో 60శాతం ఆధారపడిన వ్యవసాయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాశనం చేస్తున్నాయి. భారతదేశంలో కేవలం వ్యవసాయం మీద ఆధారపడిన రైతుల, కౌలురైతుల తలసరి ఆదాయం ఏడాదికి రూ.15,000 కాగా, వ్యవసాయేతర వృత్తుల్లో ఉన్న వారి తలసరి ఆదాయం రూ.1,04,000గా ఉంది. 60శాతం ప్రజలు కనీస స్థాయిని దాటి జీవించలేకపోతూ పరిశ్రమలు ఉత్పత్తి చేసే వస్తువుల్ని కొనలేకపోతుంటే పారిశ్రామికరంగం ఎలా అభివృద్ధి చెందుతుంది? ఇది ప్రకృతి శాపం కాదు, పాలకుల పాపం.

సౌకర్యాలు, విలాసాలు మాట అలా ఉంచి కనీసం రెండు పూటలా సరైన భోజనం కూడా వ్యవసాయదారునికి గ్యారంటీ లేకపోవటం వల్లే పల్లె ప్రాంతాల్లోని ఏ రైతూ తన కూతుర్ని మరో రైతుకి ఇచ్చి పెళ్లి చేయటానికి లేదా తన కొడుకుని వ్యవసాయ వృత్తిలోకి తీసుకురావటానికి ఇష్టపడటంలేదు. ఈ పరిస్థితుల్లో గ్రామాలకు గ్రామాలు ఖాళీ అవుతున్నాయి.

తక్కువ ధరకు ఉత్పత్తి చేయటం వల్ల భారతీయ రైతు అంతర్జాతీయ మార్కెట్లో మంచి లాభాలను ఆర్జించవచ్చుని చెబుతూ ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూ.టి.వో)లో భారత్ చేరటాన్ని డా॥ మన్మోహన్ సింగ్, ప్రణబ్ ముఖర్జీ ఆనాడు సమర్థించారు. బియ్యం ఉత్పత్తిలో మనం చాలా లాభదాయక స్థితిలో ఉన్నాం. కానీ ఎగుమతుల్ని అనుమతించకుండా, అంతర్జాతీయ మార్కెట్లలో అధిక ధరల ద్వారా మన రైతులు లాభపడకుండా మన ప్రభుత్వం వ్యవహరిస్తోంది. అదేసమయంలో, దిగుమతి విషయంలో పూర్తివిరుద్ధంగా వ్యవహరిస్తూ పన్ను లేకుండానే బియ్యం, గోధుమల్ని దిగుమతి చేసుకుంటోంది. మరోవైపు, నూనెగింజల ఉత్పత్తిలో మనం అననుకూల పరిస్థితులో ఉన్నాం. రైతుల్ని ప్రోత్సహించేందుకు రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఒక నూనెగింజల మిషన్‌ను ఏర్పాటు

చేసినా ప్రభుత్వ అసంబద్ధ విధానాల పుణ్యమాని భారతీయ వంటనూనెలు కనుమరుగయ్యే పరిస్థితి ఉంది.

ఫంగేషియస్ రకం చేపను వియత్నాం, బంగ్లాదేశ్, బర్మా తదితర ఆసియాన్ దేశాల నుంచి సుంకం తీసుకోకుండా దిగుమతి చేసుకోవటం వల్ల భారత్‌లో ఆ చేప ధర రూ.50 నుంచి రూ.30కి పడిపోయింది. పత్తి ధరలు రైతులకు అనుకూలంగా పెరిగినప్పుడు కూడా ఎగుమతుల్ని నిషేధించి, అంతర్జాతీయ మార్కెట్లలో ధరలు ఎక్కువగా ఉన్నప్పుడు కూడా దిగుమతుల్ని అనుమతిస్తున్నారు. అలాగే మూడేళ్ల క్రితం చెరకు రైతులకు టన్నుకు రూ.1000 కూడా ఇవ్వకుండా లక్షలాది రైతుల్ని నాశనం చేశారు. దాని ఫలితంగా చెరకు విస్తీర్ణం తగ్గిపోయి ఫ్యాక్టరీలు మూతపడ్డాయి. దాంతో ఈ ఏడాది 50లక్షల టన్నుల పంచదారను దిగుమతి చేసుకునే గతిపట్టింది. భారతీయ రైతుకు ఎప్పటికీ మంచి ధర లభించకూడదు, వ్యవసాయం ఎప్పటికీ కనీసస్థాయి ఆదాయం దాటని వృత్తిగానే మిగిలిపోవాలి- అనేదే ప్రభుత్వ ఏక సూత్ర కార్యక్రమంగా ఉంది.

**సొంతరైతులకు వ్యతిరేకంగా భారత ప్రభుత్వం**

భారత ప్రభుత్వం చేసినట్టు ప్రపంచంలోని ఏ ప్రధాన దేశం కూడా తన సొంత రైతులకు వ్యతిరేకంగా పనిచేయటం లేదు. మన వ్యవసాయాన్ని నాశనం చేసి, రైతుల్ని, కౌలురైతుల్ని నిరుపేదలుగా మార్చి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నాశనం చేయాలనుకుంటే ప్రభుత్వం ఇంతకంటే ఇంకేమీ చేయనక్కర్లేదు. వ్యవసాయంలో అసంబద్ధ, దేశ వ్యతిరేక విధానాల వల్ల మనకు మార్కెట్ అవకాశాలు, లాభాలు, విదేశీ మారక ద్రవ్యం, వ్యవసాయ ఆదాయం లభించటం లేదు. ప్రభుత్వం నిస్సిగ్గుగా రైతుల్ని, కౌలుదారుల్ని దోపిడీ చేస్తూ దేశ జనాభాలో 70 శాతం జనాభా నివసిస్తున్న గ్రామాలను ఆర్థికంగా చిదిమేస్తోంది. దీనివల్ల మిగిలిన ఆర్థిక వ్యవస్థ కూడా దెబ్బతింటోంది. పారిశ్రామిక ఉత్పత్తులు, సేవలు కేవలం 30శాతం ప్రజలకే పరిమితమవుతున్నాయి. భారతదేశ ఆర్థిక ప్రగతిని వెనక్కిలాగే రీతిలో ప్రభుత్వ విధానాలు ఉన్నాయి. అంతిమంగా ఆర్థికవ్యవస్థ స్తంభించి దేశం భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. ◆




**లోక్‌సత్తా పార్టీ**

**7వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...**

**లోక్‌సత్తా పార్టీ, భద్రాచలం**

**నియోజకవర్గ కమిటీ, ఖమ్మం జిల్లా**

*వెంగల వెంకటరమణ, అధ్యక్షులు*

*చింతూరి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు*

*యం. ప్రతాప్‌కుటూర్, ఉపాధ్యక్షులు*

*మేక పద్మావతి, మహిళా ఉపాధ్యక్షురాలు*

*దనుకుల శ్యామ్‌ప్రసాద్, కార్యదర్శి*

*టి. సతీష్‌కుమార్, సహాయ కార్యదర్శి*

*జి. విజయ విద్యాసాగర్, యువత విభాగము*

*కోరం రమేష్*






**కృతజ్ఞతలు...**

**ఈ ప్రత్యేక సంచికకు ప్రకటనలు ఇచ్చి సహకరించిన వారందరికీ లోక్‌సత్తా టైమ్స్ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నది.**

**ఈ సంచికకు రచనలు చేసిన వారందరికీ, కార్టూనిస్టులకు ప్రత్యేక ధన్యవాదాలు.**

**భవిష్యత్తులో కూడ ఇలాంటి సహకారాన్ని అందరూ అందించవలసినదిగా కోరుతున్నాం..**

సంపాదక వర్గం

**లోక్‌సత్తా టైమ్స్**

# కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ విధానాలను ప్రతిఘటించాలి

## స్వతంత్ర రైతు సంఘాల సమాఖ్య డిమాండ్

నష్టాల ఊబిలో అప్పుల భారంతో కునారిల్లుతున్న వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నాశనం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రతిఘటించాలని స్వతంత్ర రైతు సంఘాల సమాఖ్య రైతులకు పిలుపునిస్తున్నది.

**1. వ్యవసాయానికి అనుసంధానం కాని గ్రామీణ ఉపాధి పథకం**

గ్రామీణ ఉపాధి పథకం ద్వారా పేదలకు పనులు కల్పించడాన్ని ఎవరూ కాదనరు. కాని వ్యవసాయ రంగానికి దూరంగా ఇలాంటి ప్రయత్నం చెయ్యడం పూర్తిగా హాస్యాస్పదం అవుతుంది. ఏటా 40,000 వేల కోట్ల రూపాయాలతో నిర్వహించే ఈ పథకం కాకుల లెక్కలకి, అవినీతికి నిలయంగా మారడమే కాకుండా వ్యవసాయ సీజనులో కూడా కూలీలు కరువైన పరిస్థితి రావడం వల్ల వ్యవసాయం మరింత భారం అవుతున్నది.

ఈ పథకాన్ని తక్షణవే వ్యవసాయ రంగానికి అనుసంధానం చేసి ఈ రంగంలో మౌలిక వసతుల కల్పనకీ, వ్యవసాయ పనులలో రైతులకు సహాయకారిగా, పేదలకు ఉపాధి నిచ్చేదిగా తక్షణమే మార్చాలని ఈ సమావేశం డిమాండ్ చేస్తున్నది.

**2. ఆహారధాన్యాల మార్కెట్‌ను మింగేసిన ఆహార భద్రతా పథకం**

75 శాతం ప్రజలకు ఆహార భద్రత కల్పించడానికి ఉద్దేశించిన జాతీయ ఆహార భద్రతా పథకం రైతు భద్రతను పూర్తిగా విస్మరించడమే కాకుండా ఆహారధాన్యాల స్వేచ్ఛ మార్కెట్‌ను కబళించేదిగా కేంద్ర ప్రభుత్వం రూపొందించింది.

ఆహారధాన్యాల సేకరణ పేరుతో దాదాపు దేశంలో మూడొంతుల వ్యాపారాన్ని ప్రభుత్వం తన చేతుల్లోకి తెచ్చుకుంది. మద్దతు ధర పేరుతో ప్రభుత్వ సబ్సీడీ భారం పరిధిలో ధరలను శాసించే స్థితి తెచ్చింది. ఈ విధానం వల్ల ఆహారధాన్యాల స్వేచ్ఛ మార్కెట్ ఇటు దేశంలోనూ, అటు ఎగుమతులలోనూ అంతరించిపోతుంది.

దేశ ప్రజలకు ఆహార భద్రత కల్పించడానికి మరో పక్క రైతుల పంటలకు లాభసాటి ధరలు రావడానికి వీలుగా ఈ పథకాన్ని తిరగరాయాలని డిమాండ్ చేస్తున్నది. ప్రభుత్వమే వ్యాపారిగా, వస్తు సేకరణ పంపిణీ పద్ధతికి స్వస్తి చెప్పి నగదు బదిలీ రూపంలో ఈ పథకాన్ని నిర్వహించాలని, స్వేచ్ఛ మార్కెట్‌కు ద్వారాలు తెరవాలని ఈ సమావేశం డిమాండ్ చేస్తున్నది.

**3. మరో భూ సంస్కరణలకు స్వస్తి పలకండి**

2014 ఎన్నికల్లో భూ పంపిణీ పేరుతో ఓట్లు పొందాలన్న తలంపుతో కేంద్ర ప్రభుత్వం భూకమతాలను మాగాణి 10 ఎకరాలకు, మెట్ట 15 ఎకరాలకు కుదించే కొత్త సంస్కరణల కోసం చేస్తున్న ప్రయత్నాలు వ్యవసాయాన్ని చావు దెబ్బతీసే ప్రయత్నంగా స్వతంత్ర రైతు సంఘాల సమాఖ్య ఖండిస్తున్నది.

భూ కేంద్రీకరణ కంటే మించిన సమస్య రైతు కమతాలు చీలికలు పేలికలు కావడం. ఏదైనా పంట పండించడానికి తగిన విస్తీర్ణం వుండాలి. తగిన పెట్టుబడులు వుండాలి. యంత్రాల వినియోగానికి అనువుగా వుండాలి. ఇలాంటి పరిస్థితి లేనందువల్లనే వ్యవసాయం లాభసాటి కాకుండా పోతున్నది. ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి బదులు భూ కమతాలను చీలికలు, పేలికలు చేసే ప్రభుత్వ ప్రయత్నం వ్యవసాయాన్ని మరింత వినాశనానికి దారి తీస్తుంది. ఈ ప్రయత్నాన్ని తక్షణం విరమించుకోవాలని సమాఖ్య డిమాండ్ చేస్తున్నది.

కేంద్రంలో వున్న యు.పి.ఎ ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యతిరేక విధానాలను చేపట్టడాన్ని ఈ సమావేశం తీవ్రంగా ఖండిస్తున్నది. రైతాంగ వ్యతిరేక విధానాలను ఓడించడానికి, వ్యవసాయాన్ని లాభసాటి చెయ్యడానికి తగిన ఉద్యమాలు సాగించడానికి రైతులు సంఘటితం కావాలని పిలుపునిస్తున్నది. ◆

# రైతు సంక్షేమం పట్టని ప్రభుత్వాలు

## స్వతంత్ర రైతు సంఘాల సమాఖ్య - రాజమండ్రిలో రౌండ్‌టేబుల్

ప్రజా సంక్షేమం కోసం ఉన్నామంటూ ఊదరగొడుతూ చట్టాలు చేస్తున్న కేంద్రప్రభుత్వం వాటిని ఓటు బ్యాంకుగా మలుచుకునే ప్రయత్నం చేస్తోందని లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ్ పేర్కొన్నారు. రాజమండ్రిలో 'ప్రకృతి విపత్తులు... రైతు సమస్యల పరిష్కారం' అంశంపై నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. వ్యవసాయం లాభసాటి ఎలా? రైతులు ఏం చర్యలు తీసుకోవాలి? ప్రభుత్వం ఏం చేయాలి? అనే అంశంపై స్వతంత్ర రైతు సంఘాల సమాఖ్య ప్రతినిధులు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి వచ్చిన నిపుణులైన రైతులు, విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతూ రైతు శ్రేయస్సుకు, వ్యవసాయ రంగం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు.

"ప్రస్తుతం అమలు జరుగుతున్న ఉపాధిహామీ పథకం వల్ల వ్యవసాయ రంగం నాశనమవుతోంది. అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్న ఆహార భద్రత చట్టం ఎవరికోసం సిద్ధం చేస్తున్నారో తెలియడం లేదు. కాలే కడుపునకు అన్నం పడితే పర్వాలేదు. అలా దేశంలో ఎంతమంది ఉన్నారు. 70 శాతం పైగా ఆహార పదార్థాలు కొనుక్కునే శక్తి గలవారు ఉన్నారు. ఈ చట్టం ఎవరి కోసం. త్వరలో అమలు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసిన భూపరిమితి చట్టం పరిస్థితి అదే విధంగా ఉంది. దీనివల్ల రైతుకు, కూలీకి మధ్య వివాదాలు తలెత్తే అవకాశం ఉంది. పరిశ్రమలకు వేలాది ఎకరాలు ఇస్తూ అన్నం పండించే రైతుకు ఆంక్షలు విధించడం వెనుక ఆంతర్యమేమిటి. వ్యవసాయ ఉత్పత్తులు 50 శాతం నుంచి 40 శాతానికి తగ్గాయి. ఇది దీర్ఘకాలిక సంక్షోభం. ప్రమాదకర స్థితి మన ముందుంది. రైతులు తమ కష్టాలను కన్నీళ్లను ఎదురొడ్డి సమస్యను పరిష్కరించుకునే విధంగా తయారవ్వాలి. డిమాండ్ల సాధనకు పాటుపడాలి. పండించిన పంటకు ధర నిర్ణయించుకునే శక్తిని కూడగట్టుకోవాలి. అంతా సంఘటితమై ఆ దిశగా పోరాడితే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. రైతు నిధిని ఏర్పాటు చేసుకోవాలి. అందుకు అండగా లోక్‌సత్తా మీ వెంట ఉంటుందన్నారు. రైతులు చెల్లించిన సెస్ ద్వారా నిర్వహిస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీల నిర్వహణ రాజకీయ నేతల చేతుల్లోంచి రైతుల చేతుల్లోకి రావాలి. ఇప్పటికే అక్కడ గిడ్డంగుల సదుపాయం లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పామాయిల్, అపరాలను 70 శాతం మేర



ఓటు రాజకీయాలకే 'రైతు వ్యతిరేక చట్టాలు' - రౌండ్‌టేబుల్ సమావేశంలో డా॥ జేపీ



దిగుమతి చేసుకుంటున్నారు. అదే ఇక్కడి రైతులను ఆ దిశగా ప్రోత్సహిస్తే మూడేళ్లలో మనమే ఎగుమతులు చేసే స్థాయికి చేరే అవకాశం ఉందన్నారు. ఎగుమతులపై పన్నులు పెంచడం ద్వారా వచ్చిన ఆదాయాన్ని రైతులకు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయి."

– జయప్రకాష్ నారాయణ్

### వ్యవస్థలో మార్పు రావాలి...

రైతు వ్యవస్థలో మార్పు రావాలి. అది రానంతవరకు ఎంతమంది జేపీలు వచ్చినా సమస్యకు పరిష్కారం లభించదు. రైతులంతా సంఘటితమై గ్రామ, మండల, జిల్లా సంఘంగా ఏర్పడాలి. ఉపాధిహామీతో కూలీ లభించని పరిస్థితి ఉంది. వ్యవసాయ యాంత్రీకరణ అంటున్నా యంత్రాల ధరలు ఎక్కువగా ఉంటున్నాయి. దీంతో రైతులకు న్యాయం జరగడం లేదు. పంట చేతికందే సమయంలో ప్రభుత్వం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలి. మిల్లర్లు కొనుగోలు చేసిన తరువాత ఆ ప్రక్రియ చేపడుతున్నారు. దానికి అనేక నిబంధనలు పెడుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరిస్తేనే రైతుల సాగు మవుతుంది.

– బోసు, రైతు సంఘ ప్రతినిధి, అమలాపురం

### రైతు, ప్రభుత్వ భాగస్వామ్యంతో 'ఉపాధి' అవసరం

ఉపాధి పథకం అమలులో భాగంగా కూలీలకు రైతుల పొలాల్లో పని కల్పించి, వారికి ప్రభుత్వం రూ. 100, రైతు రూ.100 చెల్లిస్తే ఇద్దరిపై ఆర్థిక భారం తగ్గుతూ సమస్య పరిష్కారం అవుతోంది. రాత్రి వేళల్లో విద్యుత్తు సరఫరా అంతరాయం వల్ల అనేక నష్టాలు తలెత్తుతున్నాయి. గోబర్‌గ్యాస్, సోలార్ పద్ధతుల్లో మోటార్లు నడిపించుకునే పద్ధతిపై దృష్టి సారించాలి. అన్ని పంటల మాదిరిగానే కొబ్బరి, కోకో తదితర పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి. పరిశ్రమలకు, రియల్ ఎస్టేట్ రంగాలకు 'భూపరిమితి చట్టాలు వర్తింప చేయకుండా కేవలం రైతులకే పరిమితం చేయడం సమంజసం కాదు.

– శివరామకృష్ణ, రైతు

### రుణ వడ్డీలను ముందుగానే వసూలు చేయడం తగదు

సహకార సంఘాల్లో రుణాలకు సంబంధించిన వడ్డీలను ముందుగానే వసూలు చేస్తున్నారు. తరువాత రీఎంబర్స్‌మెంటు చేస్తామంటున్నారు. రాజకీయ నేతల పెత్తనం పెరిగిపోయింది. వ్యవసాయ రంగానికి సంబంధించి కొబ్బరి మాదిరిగా అన్ని ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేస్తే మంచి ఫలితాలొస్తాయి. సాగు సమయంలో ఏటా రైతులు పంటలను మార్చే పద్ధతి పాటించాలి. డిమాండ్, సప్లై ఆధారంగా ఉత్పత్తి జరగాలి. తమ సమస్యల పరిష్కారానికి ఉద్యోగులు, కార్మికులు, ఇతర సంఘాలు చేసిన మాదిరిగా అవసరమైతే రైతులంతా 'ఈల్డ్‌డౌన్' చేయాలి.

– భాస్కరరావు, రైతు ప్రతినిధి, కోనసీమ

### జేపీని రైతులే పార్లమెంటుకు పంపాలి

అన్ని రంగాలు సక్రమంగా నడిచేందుకు అవసరమైన రైతుల తరపున పోరాడేందుకు చట్టసభల్లో ప్రతినిధులు లేరు. రైతులంతా కలసి జయప్రకాష్ నారాయణ్‌ను పార్లమెంటుకు తరలించాలి. ఇప్పటి నేతలంతా దొంగ నిద్ర నటిస్తున్నారని, రైతు శ్రేయస్సు వారికి అనవసరమని రైతుల ఓట్లు మాత్రమే కావాలని అన్నారు.

– సత్యనారాయణ, రైతు ప్రతినిధి, మండపేట

ఈ విధంగా అనేక మంది రైతులు మాట్లాడుతూ రైతు శ్రేయస్సు, లాభసాటి వ్యవసాయం, సమస్యల పరిష్కారానికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు గురించి, నైపుణ్యంతో కూడిన సలహాలను ఇచ్చారు. వీటికి జేపీ స్పందిస్తూ వ్యవసాయ మార్కెట్ కమిటీలు రైతుల ఆధీనంలోకి రావడానికి తీసుకోవాల్సిన చర్యలు, అందులోని లోటుపాట్లు, తదితర అంశాలతో సమగ్ర సమాచారం ఇస్తే వాటిని తాము ముద్రించి, రాష్ట్రవ్యాప్తంగా రైతులకు అందజేస్తానన్నారు. లోక్‌సత్తా రైతుల తరపున పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ కోస్తాంధ్ర ఉపాధ్యక్షుడు వై.డి.రామారావు సమన్వయకర్తగా వ్యవహరించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆర్.రామకృష్ణ, డి.సత్యనారాయణ, పి.సుబ్రమణ్యం, బి.ఆనంద్‌కుమార్, కృష్ణమోహన్, శేఖర్, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. ◆

# ఎక్కడైనా అమ్ముకునే స్వేచ్ఛ కోసం జెపి పాదయాత్ర

## ఎమ్మిగనూరు నుండి గిల్కాసుగూర్ వరకు (కర్ణాటక) - 18,19 ఫిబ్రవరి, 2012












# ఎక్కడైనా అమ్ముకునే స్వేచ్ఛ కోసం జెపి పాదయాత్ర

## ఎల్లారెడ్డి నుండి ఏస్గి వరకు (మహారాష్ట్ర) - 25,26 ఫిబ్రవరి, 2012















# 13వ ఆర్థికసంఘం నిధులు తక్షణం విడుదల చేయాలి

## స్థానిక ప్రభుత్వాల సాధికారత సమాఖ్య సమావేశం డిమాండ్

రాష్ట్రంలోని పంచాయతీలకు ఎన్నికలు జరగక ముందు నిలుపు చేసిన 13వ ఆర్థిక సంఘం నిధుల్ని తక్షణం విడుదల చేయాలని స్థానిక ప్రభుత్వాల సాధికారత సమాఖ్య డిమాండ్ చేసింది. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు వెంటనే నిధుల్ని, విధుల్ని బదిలీ చేయాలని, గ్రామాలలో జరిగే అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు పంచాయతీల ద్వారానే అమలు జరిపించాలని కోరింది. స్థానిక సంస్థలను స్థానిక ప్రభుత్వాలుగా గుర్తించే విధంగా ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని, గ్రామ పంచాయతీ కార్యాలయం పేర్లని స్థానిక ప్రభుత్వ కార్యాలయాలుగా ప్రభుత్వం మార్చకపోతే ఆ పని తామే చేపడతామని హెచ్చరించింది.

> **విస్తరణ దిశగా సాధికారత సమాఖ్య**

పంచాయతీల ఎన్నికలు పూర్తయినందున స్థానిక ప్రభుత్వాల మెరుగైన పనితీరుకు చేపట్టాల్సిన చర్యలు, కార్యాచరణపై స్థానిక ప్రభుత్వాల సాధికారత సమాఖ్య హైదరాబాద్ ఫ్యాప్సీ హాల్‌లో సమావేశమైంది. సమావేశంలో సమాఖ్య వ్యవస్థాపకుడు, లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్, కన్వీనర్ సోలిపేట రామచంద్రారెడ్డి, సమాఖ్య సభ్యుడు, వరంగల్ మాజీ మేయర్ డా॥ టి. రాజేశ్వరరావు, 'ఏకలవ్య' వేణుగోపాల రెడ్డి, సత్యాన్వేషణ మండలి సారథి పుట్టా సురేందర్ బాబు, జనవిజ్ఞాన వేదిక వ్యవస్థాపకుడు డా॥ బ్రహ్మారెడ్డి, లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.వి.వి.ఎస్ వర్మ, బండారు రామ్మోహనరావు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన కొత్తగా ఎన్నికైన సర్పంచ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశం వివరాలను, తీర్మానాలను సమాఖ్య కన్వీనర్ సోలిపేట రామచంద్రారెడ్డి బుధవారం మీడియాకు విడుదల చేశారు.

సమావేశానికి జయప్రకాష్ నారాయణ్ దిశానిర్దేశం చేస్తూ... ప్రజలు నివసించే చోట మెరుగైన వసతుల్ని అందించటం, అందుకు తగిన నిధుల్ని సాధించటం, అవినీతిరహిత సుపరిపాలనను అందించటం లక్ష్యంగా స్థానిక ప్రభుత్వాల సాధికారత సమాఖ్య తన కార్యకలాపాలను

నిర్వహిస్తోందని, పార్టీలకతీతంగా అందరూ కలిసిరావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం, ఇటీవల ఎన్నికలు పూర్తయ్యాక పంచాయతీలలో నెలకొన్న పరిస్థితులపై, అధికారాన్ని గ్రామస్థాయి వరకూ వికేంద్రీకరించటానికి ఇప్పుడున్న పరిస్థితులలో చేపట్టాల్సిన చర్యలపై సమావేశం లోతుగా చర్చించి ఈ కింది తీర్మానాలను, కార్యాచరణను ఖరారు చేసింది...

1. స్థానిక సంస్థలను స్థానిక ప్రభుత్వాలుగా గుర్తించే విధంగా ప్రత్యక్ష కార్యాచరణకు దిగటం. గ్రామ పంచాయతీ కార్యాలయం పేర్లు స్థానిక ప్రభుత్వ కార్యాలయాలుగా ప్రభుత్వం మార్చకపోతే ఆ పని సమాఖ్యే చేపట్టటం
2. పంచాయతీ ఎన్నికలు జరగక ముందు నిలుపుదల చేసిన 13వ ఆర్థిక సంఘం నిధుల్ని ప్రస్తుతం ఎన్నికలు జరిగినందున తక్షణం విడుదల చేయాలని డిమాండ్
3. గ్రామంలో ఉన్న అన్ని రంగాల ప్రభుత్వ సిబ్బంది పంచాయతీల పర్యవేక్షణ, సమన్వయంలోకి తీసుకురావాలి. అందుకు తగిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయాలి
4. గ్రామంలో జరిగే అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు పంచాయతీల ద్వారానే అమలు జరపాలి
5. 14వ ఆర్థికసంఘం పంచాయతీల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రానికి కేటాయించే మొత్తంలో పంచాయతీలకు, మునిసిపాలిటీలకు నేరుగా విడుదల చేసే నిధుల నిష్పత్తిని పెంచాలి.
6. జాతీయస్థాయిలో 73, 74 రాజ్యాంగ సవరణల అమలు, 14వ ఫైనాన్స్ కమిషన్ నిధుల కేటాయింపు మీద కేంద్ర ప్రభుత్వ శాఖలను కలిసి విజ్ఞాపనలివ్వటం, ఒత్తిడి కొనసాగించటం.
7. జిల్లాలలో సాధికారత సమాఖ్య బృందాలను ఏర్పాటు చేయటం.

### సర్పంచ్ ప్రతినిధులతో ముఖాముఖి

ఆ తర్వాత, సమావేశానికి హాజరైన సర్పంచ్ ప్రతినిధులతో ముఖాముఖి కార్యక్రమం జరిగింది. జిల్లా పంచాయతీ మాజీ అధికారులు దేవేందర్ రావు, హనుమంత రెడ్డి, ఎం.పి.డివో శివమూర్తి సర్పంచ్‌ల సందేహాలకు సమాధానమిచ్చారు.

ఈ సమావేశంలో డా॥ పి. కోదండరామారావు, ఏటూకూరి క్రిష్ణమూర్తిరాజు, బి. రామక్రిష్ణం రాజు, టంగుటూరి శ్రీరామ్, డా॥ పి. సుధాకర్, లక్ష్మీనారాయణ, యన్.సరోజాదేవి, కె.బి.ఆర్. ప్రసాద్, జంపా కృష్ణ కిశోర్, మచినేని శ్రీనివాసరావు, పావులూరి ముఖర్జీ, పద్మభూపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈ సాధికారత సమాఖ్య సమావేశంలో ప్రతినిధులుగా పాల్గొన్న సర్పంచ్‌లు – బొల్లం రవి (సముద్రాల), తుమ్మ వెంకట లక్ష్మి (మాట్లాం), గంగుల కళావతి (ఇప్పలపల్లి), బొగినేని అప్పారావు (గొల్లపల్లి–నూజివీడు), కటూరి సాంబశివరావు (మోరంపూడి), కె.సీతారాములు (ఇందుకూరుపేట), సిద్దిరెడ్డి సూర్యనారాయణ (తెగాడ), బత్తుల వీరారెడ్డి (కమలాపురం), నంద అనిల్ (దివాలాపూర్). ◆



# స్థానిక ప్రభుత్వాలుగా పంచాయితీలు

## గుంటూరులో రౌండ్‌టేబుల్ సమావేశం



స్థానిక సంస్థలను స్థానిక ప్రభుత్వాలుగా మార్చాల్సిన అవసరం ఉందని లోక్‌సత్తా జాతీయ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ్ పేర్కొన్నారు. పంచాయితీ కార్యాలయాలపై బోర్డులను స్థానిక ప్రభుత్వాలుగా మార్చాలని ఆయన సూచించారు. స్థానిక ప్రభుత్వాలకు అధికారాలు, నిధులు ఇవ్వకూడదన్న విషయంలో పార్టీలకతీతంగా ప్రజా ప్రతినిధుల్లో, నూటికి 90 శాతం అధికారుల్లోనూ ఏకాభిప్రాయం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రభుత్వాలు బలపడితే తాము జవాబుదారీ కావలని వస్తుందన్న భయం, అధికార పగ్గాలు చేజారిపోతాయన్న ఆందోళన మన పాలకుల్లో ఉందని పేర్కొన్నారు. కోస్తాంధ్ర పర్యటనలో భాగంగా జయప్రకాష్ నారాయణ్ గుంటూరుకు విచ్చేశారు. 'స్థానిక ప్రభుత్వాలుగా పంచాయితీలు' అన్నం అంశంపై స్థానిక ప్రభుత్వాల సాధికారత సమాఖ్య ఇటీవల కొత్తగా ఎన్నికైన సర్పంచులతో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో తాను మాట్లాడటం కంటే, కొత్తగా ఎన్నికైన సర్పంచుల అభిప్రాయాలు తెలుసుకునేందుకే జేపీ ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. సర్పంచులు చెప్పిన సమస్యలకు పరిష్కారం కనుగొనే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. 14వ ఆర్థిక సంఘం ముందు స్థానిక సంస్థల ప్రతినిధులు తమ వాదన బలంగా వినిపించడం ద్వారా తగినన్ని నిధులు సాధించేందుకు కృషి చేయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. లక్ష్మీదేవి ఉంటే అన్నీ అవే పరుగెత్తుకుని వస్తాయని, నిధులు ఉంటే అధికారాలూ వస్తాయని పేర్కొన్నారు.

అధికార కేంద్రీకరణ వల్ల జరిగే నష్టాలను ఆయన ఈ సభలో వివరించారు. స్థానిక సంస్థలకు అధికారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. సభలో లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవిమారుత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.డి.రామారావు, రమేష్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జె.ఐ.రామమూర్తి, జిల్లా అధ్యక్షుడు జి.వెంకటేశ్వరరావు ప్రసంగించారు. ◆

# నగరీకరణ సమస్యలపై విశాఖలో రౌండ్‌టేబుల్

## ముందస్తు ప్రణాళికలతోనే అభివృద్ధి డా॥ జేపీ



'పట్టణీకరణ నానాటికీ పెరుగుతోంది. ఇందుకు తగ్గట్టుగా ముందస్తు ప్రణాళికలు లేకపోతే తరువాత ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలున్నాయి. దీనిపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే ఉద్దేశ్యంతోనే లోక్‌సత్తా ఇలాంటి సదస్సులు నిర్వహిస్తోంది' అని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ పేర్కొన్నారు. 'నగరాల్లో సమస్యలు– ప్రభుత్వ విధానాలు' అనే అంశంపై దసపల్లా హోటల్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. 30 ఏళ్ల క్రితం పురపాలక సంఘాలు ఉద్యోగులకు సక్రమంగా జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉండేవని, అభివృద్ధితో పాటు వివిధ పన్నుల వసూళ్లతో ఆర్థికంగా బలోపేతమయ్యాయని వివరించారు. లోక్‌సత్తా పోరాట ఫలితంగా 73, 74వ రాజ్యాంగ సవరణలతో స్థానిక సంస్థలకు విశేషాధికారాలు సమకూరినా పాలక వర్గాలు ఇంకా ఉత్సవ విగ్రహాల్లాగే ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాము చెల్లిస్తున్న పన్నులకు తగ్గట్టు సేవలు అందాలన్న భావన ఇప్పుడిప్పుడే పట్టణ, నగర ప్రజల్లో వ్యక్తమవుతోందన్నారు. అన్ని నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాల్లో కాల్ సెంటర్ల వ్యవస్థ ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం, మెరుగైన సేవల కల్పనకు చర్యలు చేపట్టాలన్నారు. 14వ ఆర్థిక సంఘం కింద వచ్చిన నిధులు సక్రమంగా వినియోగించేలా వార్డు స్థాయి కమిటీల ద్వారా ప్రజా భాగస్వామ్యం కల్పించాలని సూచించారు. అలాగే సమస్యల పరిష్కారానికీ ప్రజలతో వ్యవస్థ ఏర్పాటు అవసరమన్నారు. ప్రజలకు సకాలంలో సేవలు అందించడంలో విఫలమయ్యే ఉద్యోగులపై అపరాధ రుసుం విధించేలా చట్టం చేయాలని, పాలకవర్గాలు సక్రమంగా పనిచేసేలా 'అంబుడ్స్‌మన్' విధానం అమలులోకి తేవాలని అభిప్రాయపడ్డారు. సమైక్యాంధ్ర రాజకీయేతర ఐకాస అధ్యక్షుడు ఆచార్య బాల మోహన్‌దాస్ మాట్లాడుతూ విశాఖ నగరాభివృద్ధికి ప్రత్యేక రైల్వేజోన్, రహదారుల విస్తరణ ఆవశ్యకతను వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో తగిన మౌలిక వసతులు కల్పించడం ద్వారా పట్టణీకరణను నియంత్రించవచ్చని ప్రజా స్పందన అధ్యక్షుడు సీఎస్ రావు పేర్కొన్నారు. నగరాభివృద్ధిలో పట్టణ ప్రణాళిక విభాగం పాత్రను ఏయూ ప్రొఫెసర్ బాలప్రసాద్ వివరించారు. లోక్‌సత్తా రాష్ట్ర కార్యదర్శి భీశెట్టి బాబ్జీ, విరసం నేత చలసాని ప్రసాద్, సమైక్యాంధ్ర విద్యార్థి ఐకాస రాష్ట్ర కన్వీనర్ కిశోర్ కుమార్, తెలుగు శక్తి అధ్యక్షుడు బీవీ రాం, న్యాయవాది ఎండీ అహ్మద్, వీజేఎఫ్ అధ్యక్షుడు శ్రీనుబాబు, గీతం ఇంజనీరింగ్ విద్యార్థిని మౌనిక తదితరులు పలు అంశాలపై సూచనలు చేశారు. ◆

# మద్యంపై పోరాడింది లోక్‌సత్తా పార్టీయే

## మద్య నియంత్రణకు మహోద్యమం

డి.వి.వి.యస్. వర్మ



బెల్టుషాపులపై లోక్‌సత్తా పార్టీ సమరభేరి

### బెల్టుషాపుల్ని మూయిద్దాం..
### సారా - గుడుంబాలను తరిమేద్దాం...

**లోక్‌సత్తా పార్టీ - మహిళాసత్తా, యువసత్తాల విజ్ఞప్తి**

సోదరీ సోదరులారా!

**ఇది మద్యాంధ్రప్రదేశ్** : రాష్ట్రంలో మంచినీళ్ళు దొరకని ప్రాంతాలున్నాయి. పిల్లలకు పాఠశాలలు, ప్రజలకు ఆసుపత్రులు అందుబాటులో లేని గ్రామాలున్నాయి. కాని మద్యం, చీపులిక్కరు, నాటుసారా, గుడుంబాలలో ఏదో ఒకటి దొరకని గ్రామం అంటూలేదు. స్వర్ణాంధ్రప్రదేశ్, హరితాంధ్రప్రదేశ్‌ల మాట ఎలా ఉన్నా రాష్ట్రం ఇప్పుడు మద్యాంధ్రప్రదేశ్ అయ్యింది.

2007 ఆగస్టు 15 నుండి అక్టోబర్ 2 వరకు మద్యంపై జన చైతన్య యాత్ర (కరపత్రం)

పేద, మధ్య తరగతి కుటుంబాల్ని
ఆరోగ్య, ఆర్థిక, సామాజికపరంగా చిదిమేస్తున్న మద్యాన్ని విస్తరించే

### వేలంపాటల్ని ఆపండి

గవర్నర్, ముఖ్యమంత్రి, ఆరోగ్యమంత్రులకు లోక్‌సత్తా వినతిపత్రాలు



## దూబగుంట నుంచి లోక్‌సత్తా మద్యనియంత్రణ చైతన్యయాత్ర

**22 వరకూ... 16 జిల్లాలు... శ్రీకాకుళం వరకూ**

**చైతన్యరథానికి జెండా ఊపి ప్రారంభించిన జేపీ**

**-"సాంప్రదాయపార్టీలంటే సా.రా పార్టీలని" ధ్వజం-**

**2010, జూలై 7**






# మద్యం రిటైల్ వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి

**- డా॥ జయప్రకాష్ నారాయణ్**

ప్రభుత్వ దుర్మార్గపు విధానాలు, అధికారుల అవినీతి, తప్పుడు రాజకీయం... కలిసికట్టుగా ప్రజల జీవితాలతో ఆడుకోవటం వల్లే రాష్ట్రంలో నాటుసారా తాగి ప్రజలు మరణిస్తున్నారని, లక్షలాది పేద కుటుంబాలు చితికి పోతున్నాయని లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ అన్నారు. కృష్ణా జిల్లా మైలవరం మండలంలో నాటుసారా తాగి పలువురు మరణించిన ఘటన రాష్ట్రం మొత్తానికీ ప్రమాదఘంటిక అని, దీనిపై తాత్కాలికంగా స్పందించటం వల్ల ప్రయోజనం లేదన్నారు. ప్రభుత్వం మద్యాన్ని ఆదాయమార్గం చేసుకోవటం వల్ల తాగుడు వ్యసనం ప్రజల జీవితాల్ని పీల్చిపిప్పి చేస్తోందన్నారు. రాష్ట్రప్రభుత్వం మద్యం నుంచి ఏడాదికి ఎక్సైజ్, వ్యాట్, లైసెన్సు ఫీజు తదితరాల ద్వారా సుమారు రూ. 18,000-20,000 కోట్లు, రోజుకు రూ. 50-60 కోట్లు, గంటకు రూ. 2-3కోట్లు అధికారిక ఆదాయం పొందుతోందని, ఈ లెక్కన ప్రజలు అధికారికంగా గంటకు రూ. 4-5కోట్లు మద్యానికి తగలేస్తున్నారని అన్నారు. సంక్షేమ పథకాలకు ప్రభుత్వం గరిష్టంగా రూ. 20,000 కోట్లు లోపు ఖర్చుచేస్తుంటే, మద్యం ద్వారా ప్రజలు తమ జేబుల్లో నుంచి దాదాపు రూ. 40,000-50,000కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. ఇది పేదల్ని మూకుమ్మడి దగా చేస్తూ పేదరికాన్ని శాశ్వతంగా కొనసాగించే రాజకీయమన్నారు. జులై 1, 2012 నుంచి ప్రారంభంకాబోయే ఎక్సైజ్ సంవత్సరం నుంచి ప్రభుత్వ మద్యం విధానాన్ని సమూలంగా మార్చాలని జేపీ డిమాండ్ చేశారు.

కృష్ణా జిల్లా మైలవరం మండలంలో జరిగిన కల్తీ సారా మరణాలపై జేపీ పార్టీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... మైలవరంలో కల్తీసారా వ్యాపారం వెనక రాజకీయ పార్టీల ప్రమేయం ఉందని కృష్ణాజిల్లా లోక్‌సత్తా నేతల నిజనిర్ధారణలో స్పష్టంగా తేలిందని అన్నారు. రాజకీయ నేతలు, స్థానిక ప్రభుత్వ యంత్రాంగం ప్రమేయంతోనే ఈ దారుణం జరిగిందన్నారు. కందిమర్ల వంటి గ్రామాలలో వీరంతా లాలూచీ పడి నాటుసారా వ్యాపారం నడిపిస్తున్నారన్నారు. తమ ప్రాంతంలో మద్యానికి వ్యతిరేకంగా ముందుకొచ్చిన యువత, స్థానిక ప్రజల మీద తప్పుడు కేసులు బనాయిస్తున్నారన్నారు. ఈవేళ మైలవరం మరణాల పట్ల దిగ్భ్రాంతిని, ఆవేదనను వ్యక్తం చేస్తున్న పార్టీలు కేవలం నటిస్తున్నాయన్నారు. ఆ ఘటనకు మీరు కారణమంటే, కాదు మీరని కాంగ్రెస్, తెలుగుదేశం నేతలు ఒకరిమీద ఒకరు నెపం నెట్టుకుంటూ ఇద్దరూ కలిసి జనాన్ని నాశనం చేస్తున్నారని, ఇకనైనా రెండు పార్టీలూ డ్రామాలు కట్టిపెట్టాలన్నారు. కాపుసారా, నాటు సారా విక్రయాలలో ఆ రెండు పార్టీలకు చెందిన నేతలే 90శాతం వరకూ ఉన్నారనేది మీడియా సాక్షిగా బహిరంగ రహస్యమన్నారు.

మద్యానికి లైసెన్సు విధానం పెట్టి వేలం పాటల్ని నిర్వహించటం వల్ల సామాన్యుల జీవితాలు దారుణంగా దెబ్బతింటున్నాయని జేపీ అన్నారు. సగటున రాష్ట్రంలోని ఒక్కో మద్యం దుకాణానికి రూ. 70లక్షలు కేవలం లైసెన్సు ఫీజు ఉందని, అంటే రోజుకు రూ. 20,000 చెల్లించాల్సి ఉందన్నారు. గుంటూరు జిల్లా దాచేపల్లి వద్ద ఒక మద్యం దుకాణం వేలం పాటలో రూ. 5కోట్ల 18లక్షలు పలికిందన్నారు. అంటే లైసెన్సు ఫీజు చెల్లించేందుకు రోజుకు రూ. 1లక్షా 50వేల రూపాయల్ని ఆ దుకాణం ఆర్జించాల్సుందన్నారు. దాని పర్యవసానంగా, ఎలాగైనా మద్యం అమ్మాలని వీధివీధిలో, గ్రామగ్రామంలో మద్యాన్ని ప్రవహింపచేస్తున్నారన్నారు. ఎమ్మార్పీ కంటే అనేకరెట్లు ఎక్కువకు మద్యం అమ్ముతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ చట్టం (1968)లోని సెక్షన్లు 14, 42,43ఎ, 45, ప్రొహిబిషన్ చట్టంలోని 7ఎ, ఐపీసీ సెక్షన్లు 481-89 అన్నీ కఠినంగా కల్తీ, అక్రమమద్యందారులపై చర్యలకు ఏర్పాట్లు ఉన్నా, ప్రభుత్వానికి రాజకీయ సంకల్పం లేకపోవటం, వల్ల పేదప్రజలు బలైపోతున్నారన్నారు. చౌకమద్యం అందుబాటులో లేకపోవటం వల్లే నాటుసారా బారిన సామాన్యప్రజలు పడుతున్నారనే వాదనలో పసలేదని, వేలం పాటలు లేకుంటే సాధారణ రేట్లకే మద్యం అందుబాటులో ఉంటుందన్నారు.

విచ్చలవిడి మద్యంపై లోక్‌సత్తా తొలినుంచీ హెచ్చరిస్తూ వస్తోందని, 2007లో తాము హైకోర్టులో రిట్‌పిటిషన్‌ను దాఖలు చేస్తే ఆ పిటిషన్‌ను అసలు వినాల్సిన అవసరమే లేదని ప్రభుత్వం పనిగట్టుకుని గట్టిగా వాదిస్తోందని జేపీ తీవ్రంగా ధ్వజమెత్తారు. వరంగల్ జిల్లాలోని ఒక్క మండలంలోనే 1500మందికి పైగా యువకులు మద్యం బారిన పడి అకాలమరణం చెందటం, ఆదిలాబాద్ జిల్లాలో క్లోరల్ హైడ్రేట్‌ను బహిరంగంగా విక్రయించటం ఇవన్నీ లోక్‌సత్తా, మహిళాసత్తా బైటపెట్టాయన్నారు.

ఎన్నికల సమయంలో దాదాపు 15రోజుల పాటు ఉచితంగా మద్యం పోయించి యువతకు మద్యాన్ని అలవాటు చేస్తున్నారని, ఆ తర్వాత విచ్చలవిడిగా అందుబాటులో ఉండటం, క్రమంగా వారు అక్రమ, కల్తీ మద్యానికి అలవాటు పడటం జరుగుతోందన్నారు. అన్ని పార్టీలకు చెందిన శాసనసభ్యులలో చాలామంది ఈ అక్రమవ్యాపారంలో ఏదోకరకంగా భాగస్వాములై ఉన్నారని చెబుతున్నారని, ఏసీబీ దాడుల వివరాల్ని బైటపెట్టకుండా ఏదో రక్షణ రహస్యంలాగా దాచి పెడుతున్నారన్నారు. మిలాఖత్ అయినవారే పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నారన్నారు.

ఎట్టి పరిస్థితులలోనూ మద్యం విధానాన్ని సమూలంగా మార్చాలని జేపీ డిమాండ్ చేశారు. "మద్యం దుకాణాల సంఖ్యను పరిమితం చేసి, రిటైల్ వ్యాపారాన్ని జాతీయీకరించి ప్రభుత్వమే మద్యం చిల్లర దుకాణాల్ని నిర్వహించాలి. గ్రామంలో మద్యం దుకాణం ఉండాలో, లేదో నిర్ణయించుకునే అధికారాన్ని ఆ గ్రామపంచాయతీకే ఇవ్వాలి. అక్రమ మద్యాన్ని నిరోధించే పూర్తి అధికారాన్ని, దానికి కావలసిన సిబ్బందిని పంచాయతీలకు ఇచ్చి, ఆ బాధ్యతలో విఫలమైతే ఉద్యోగాల నుంచి తొలగించటం సహా క్రిమినల్ చర్యలు తీసుకోవాలి" అన్నారు. అకస్మాత్తుగా మద్యనిషేధాన్ని విధిస్తే అమలు చేసే పరిస్థితి లేదు కాబట్టి, ప్రజల స్వేచ్ఛను హరించటంకాకుండా పేదల జీవితాల్ని కాపాడటం అవసరం కాబట్టి ఈ విధానాన్ని లోక్‌సత్తా సూచిస్తోందన్నారు.

ఇకనైనా చిత్తశుద్ధి ఉంటే ఎన్నికలలో మద్యం పంచబోమని కాంగ్రెస్, తెలుగుదేశం ప్రజల ముందు బహిరంగ ప్రమాణం చేయాలని, దీనివల్ల కొంతైనా మద్యం ప్రవాహాన్ని అరికట్టవచ్చన్నారు. మద్యం ఆదాయం తగ్గితే ఆ మేరకు ప్రజల కొనుగోలు శక్తి పెరిగి ప్రభుత్వానికి పన్నుల ద్వారా ఆదాయం వస్తుందని, ప్రజలకు ఆరోగ్య, ఆర్థిక భద్రత లభించి పేదరికం కూడా తొలగిపోతుందని అన్నారు. పేదరికాన్ని తొలగించుకుంటామో, కొనసాగించుకుంటామో తేల్చుకోవాల్సిన సమయమిది అని జయప్రకాష్ నారాయణ్ అన్నారు. ◆



మద్య నియంత్రణ కోసం లోక్‌సత్తా గతంలో నిర్వహించిన ప్రచార ఉద్యమచిత్రం

# మహిళలపై అకృత్యాలు, అరాచకాలు ఇక ఆగవా?

- యన్.సరోజాదేవి

**20**12 డిసెంబరు 16వ తేదీన దేశ రాజధాని ఢిల్లీ మహానగరంలో ఒక మెడికల్ మహిళా విద్యార్థినిపై (నిర్భయగా పేరు పెట్టారు) పైశాచికంగా జరిగిన సామూహిక అత్యాచార సంఘటనతో భారతదేశం యావత్తు అట్టుడిగిపోయి... ప్రజానీకం మొత్తం కోపోద్రిక్తులై ఒక ఉప్పెనగా కదిలి, ఢిల్లీలోని పార్లమెంటు భవనం ఎదుట పెద్ద ఉద్యమం చేపట్టగా, వారి ఆవేశాన్ని తట్టుకోలేకపోయిన ప్రభుత్వం కదిలి రావడమేగాక, జె.యస్.వర్మ(స్వర్గీయ) కమిటీని ఏర్పాటు చేసి (దానికి లోక్‌సత్తా పార్టీ కూడా నివేదికలు పంపడం జరిగింది), వారి యొక్క నివేదికల ఆధారంతో, పార్లమెంటులో జరిగిన వాదోపవాదాల మధ్య "నిర్భయ చట్టం" ఏర్పడిన సంగతి అందరికీ తెలుసు.

అయితే, "నిర్భయ చట్టం" వచ్చినప్పటికీ.. మహిళలపై అత్యాచారాలు, ఘోరాలు ఇంకా జరుగుతూనే ఉన్నాయి. నీచానికి పాల్పడే మృగాలను "నిర్భయచట్టాన్ని" అనుసరించి అరెస్టులు చేసినప్పటికీ, ఆ దోషులకు వెంటనే శిక్ష అమలు కాకపోవడంతో వాళ్ళకి భయం కలగడం లేదు.

ఇటీవల రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్‌లో ఒక మహిళా సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిపై (అభయగా పేరు పెట్టారు) జరిగిన దారుణ అత్యాచారానికి కారణం అటువంటి తెగింపేను. అభయపై జరిగిన ఆ ఘోర అకృత్యానికి కూడా నగర ప్రజలు మొత్తం ఎంతో ఉద్రేకానికి లోనయ్యారు. మహిళా సంఘాలు, మహిళా ఉద్యోగినులు, ఎలక్ట్రానిక్ మీడియా (టి.వి. వగైరా), విద్యార్థిని-విద్యార్థులు, వివిధ రాజకీయ పార్టీల మహిళా నాయకులు ఎన్నో ఉద్యమాలు చేసి సమావేశాలు నిర్వహించారు.

అయినప్పటికీ, ఆ పరిస్థితులను ఎందుకు అరికట్ట లేకపోతున్నాము? ప్రభుత్వం ఎందుకు వెంటనే కఠిన నిర్ణయాలు చేయటం లేదు? ఆ ముష్కరుల నుండి మహిళలు ఎలా బయటపడగలుగుతారు?

**డిమాండ్స్ :**

- ప్రతి నియోజకవర్గ పరిధిలో మహిళా పోలీస్‌స్టేషన్ వుండాలి.
- మహిళల కొరకు ప్రత్యేకించి ఎమర్జెన్సీ నెంబర్‌ని ఏర్పాటు చేయాలి.
- వివిధ రాజకీయ పార్టీల సభ్యులను, స్వచ్ఛంధ సంస్థల సభ్యులను, మహిళా సంఘాల సభ్యులను కలుపుకుంటూ.. హోంశాఖ, మహిళా కమిషన్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, మహిళాలపై జరిగే దురాగతాలు తగ్గడానికి పరిష్కారాలు కనుగొనే దిశగా ముందుకు వెళ్లాలి.




- మహిళాలపై అఘాయిత్యానికి పాల్పడే దోషులకి శిక్షలు వెంటనే అమలు చెయ్యాలి.
- అసభ్యకర సినిమాలను, సన్నివేశాలను చిత్రించే సినిమాల పట్ల 'సెన్సార్ బోర్డు' కఠిన నిబంధనలు అనుసరించాలి.
- సైబర్ నేరాలను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలి.
- ప్రతి జిల్లాకి ఒక మహిళా కోర్టును ఏర్పాటు చెయ్యాలి.
- లోక్‌సత్తా పార్టీ డిమాండ్స్‌ని అనుసరించి "నగరాల్లో వెంటనే సిసి కెమెరాలు" ఏర్పాటు చేసి.. నగరాల్లో భద్రత కరువై, ప్రమాదాలకు గురౌతున్న (బాంబ్ బ్లాస్టింగ్, అత్యాచారాలు, చైన్ స్నాచర్స్, వగైరా) ప్రజలను, మహిళలను ప్రభుత్వం కాపాడాలి.
- ప్రతి ట్యాక్సీలో, ఆటోలో విజ్ఞప్తి బోర్డుని ఏర్పాటు చేసి, దానిపై " ఆటో నెంబరు, ఆటో డ్రైవర్ పేరు, డ్రైవర్ సెల్ నెంబర్, పోలీస్ స్టేషన్ నెంబర్" రాసి ప్రయాణీకులు వాటిని నోట్ చేసుకుని, అవసర సమయాల్లో వినియోగించమనే సూచనలు వుండేలా చూడాలి. ◆

# కరుణశ్రీ హాస్పటల్

డోర్ నెం. 36-16-17, పక్కుర్తి వారి వీధి, యస్.బి.ఐ. బ్రాంచి ఎదురు వీధి, స్టేడియం రోడ్డు, ఇన్నీస్‌పేట, రాజమండ్రి.

**డా॥ కె. పాండురంగ రాజు, M.D. (Gen.)**
**Ex. Senior Resident in NIMS, Hyderabad**

## ఈ క్రింది వ్యాధులకు ప్రత్యేక వైద్య సదుపాయములు కలవు.

షుగరు, మరియు బి.పి. (Diabetes & Hypertension)
కీళ్ళవాతం మరియు కీళ్ళ సంబందిత వ్యాధులు
(Rhematological Problems)
పక్షవాతం మరియు ఫిట్స్ సంబందిత వ్యాధులు
(Fits Problems)
ఊపిరితిత్తుల మరియు శ్వాసకోశ సంబందిత వ్యాధులు
(COPD, ASTHMA, T.B)
గుండె సంబందిత వ్యాధులు (Heart Failure)
అన్ని రకముల జ్వరములు (Malaria, dengue, typhoid etc.)
మూత్రపిండ సమస్యలు (Kidney Diseases)
కామెర్లు (Liver Diseases) మరియు లివరు సంబందిత వ్యాధుల
పాముకాటు మరియు పాయిజన్ కేసులు (Poison Cases)

## అత్యవసర కేసులు అన్ని చూడబడును.

ఫోన్ : 888 641 3636

# శ్రీ గౌతమి
## చెవి,ముక్కు, గొంతు హాస్పటల్

అడ్వాన్స్‌డ్ మైక్రోఇయర్ & ఎండో స్కోపిక్ సైనస్ సర్జరీ, రీసెర్చ్ సెంటర్

గోకవరం బస్‌స్టాండ్, వెటర్నరీ హాస్పటల్, రాజమండ్రి-533104, 0883-2441122

**Dr.A.V. Ramana Rao,** M.S., (ENT)

Medical Reg. No : 35849, Ex-Resident K.K.R. ENT. Hospital, Chennai. Ex-Consultant Trust Hospital, Tanuku

| | | | |
|---|---|---|---|
| చెవి మైక్రో సర్జరీ | : | చెవిలో చీముకు<br>వినికిడి లోపమునకు<br>తలతిరుగుటకు<br>చెవిలో శబ్దమునకు | మాస్టాయి డెక్టమి<br>స్టెపిడెక్టమి<br>గ్రోమెట్ ఆపరేషన్లు<br>మూతినరం ఆపరేషన్లు |
| ముక్కు ఎండోస్కోపి సర్జరీ | : | ముక్కు దూలం వంకరకు<br>ముక్కులో కండలు పెరిగినప్పుడు<br>ముక్కులో పాలిప్స్‌కు<br>సైనస్ తలనొప్పికి<br>కంటిలో నీరు కారుటకు | సెప్టోప్లాస్టీ<br>రైనోప్లాస్టీ<br>ఎండొస్కోపిక్ సైనస్ సర్జరీ<br>డాక్రో సిస్టోరైనాస్టమి |
| మైక్రోలారింజియల్ సర్జరీ | : | వోకల్ నాడ్యూల్స్, వోకల్ పాలిప్స్, వోకల్ గ్రాన్యులోమాస్ | |
| లారింగో ప్లాస్టీ | : | వోకల్ కార్డ్ పెరాలసిస్‌కు | |
| ఫొనోసర్జరీ | : | కీచు, బొంగరు గొంతు మరియు ఇతర స్వర సంబంధ సమస్యలకు | |
| బ్రాంకో స్కోపి | : | శ్వాస మార్గములో అడ్డుపడిన గింజలు, వక్కపడి మొదలగున్నవి తొలగించుటకు, ఊపిరితిత్తుల కేన్సర్ నిర్ధారణకు | |
| ఈసోఫేగోస్కోపి | : | అన్నవాహికలో అడ్డుపడిన ఎముకలు, చేపముళ్ళు, నాణెములు మొదలగున్నవి తొలగించుటకు, అన్నవాహిక మూసికొని పోయినప్పుడు ద్వారము చేయుటకు | |
| కాస్మెటిక్ సర్జరీ | : | చప్పిడి ముక్కు, పెరోటిడ్, సబ్ మేన్డిబ్యులర్ సలైవరీ గ్రంధులు | |
| తల, మెడ సర్జరీ | : | థైరాయిడ్, పెరోటిడ్, సబ్ మేన్డిబ్యులర్ సలైవరీ గ్రంధులు ఆపరేషన్లు, కేన్సరు నిర్ధారిత ఆపరేషన్లు | |
| గురకకు సర్జరీ | : | ఊవులో పలాటోప్లాస్టీ గ్లాసెక్టమీ | |

ప్రతి మంగళవారం రావులపాలెం క్యాంప్ సా॥ 4 నుండి 6గం॥ వరకు
ప్రతి ఆదివారం తణుకు క్యాంప్ ఉ॥ 9 నుండి 1 గం॥ వరకు

# ప్రభుత్వ- ప్రైవేటు భాగస్వామ్యంతో అందరికీ ఉచితంగా ఆరోగ్యం

## లోక్‌సత్తా ప్రతిపాదిస్తున్న ప్రత్యామ్నాయ వ్యవస్థ సంగ్రహ రూపం

***రా**జకీయ, పాలన సంస్కరణల్లో లోక్‌సత్తా ఉద్యమం ఎప్పుడూ ముందుందనే విషయం మీ అందరికీ తెలుసు. భారతదేశంలో ఆరోగ్యరక్షణ విధానాన్ని మెరుగుపర్చటానికి కొన్నేళ్లుగా మేం కృషి చేస్తున్నాం. జాతీయ ఆరోగ్య విధానాన్ని తయారుచేయటంలో, జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్‌ను రూపొందించటంలో లోక్‌సత్తా ఉద్యమం కీలక పాత్ర పోషించింది. వైద్యునిగా, సివిల్ సర్వెంట్‌గా, లోక్‌సత్తా పార్టీ సమన్వయకర్తగా అందరికీ అందుబాటులో ఉండే, సమర్థవంతమైన హెల్త్‌కేర్ విధానాన్ని రూపొందించాలనేదే నా ప్రయత్నం. రోజురోజుకూ పెరుగుతున్న ఆరోగ్య అవసరాలకు తగిన ప్రజారోగ్య విధానాన్ని రూపొందించటమే లోక్‌సత్తా లక్ష్యం.*

*ఆరోగ్య అవసరాల కోసం మితిమీరి ఖర్చు చేయాల్సిరావటంతో ఏటా తమ ఆదాయంలో 58శాతం వరకూ ఆరోగ్యరక్షణకే వ్యయం చేయాల్సిన పరిస్థితి భారతీయులకు ఏర్పడింది. దీనివల్ల ఆసుపత్రిలో చేరినవారిలో 40శాతంమంది ఖర్చుల కోసం అప్పు తెచ్చుకోవటం లేదా ఆస్తులు అమ్ముకోవటం జరుగుతోంది. ఈ నేపథ్యంలో, ఆరోగ్య రక్షణకు సంబంధించి లోక్‌సత్తా పార్టీ విధానాన్ని తెలియచేసే ప్రచురుణను 'అందరికీ ఆరోగ్యం- ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో' పేరుతో వెలువరిస్తున్నాం. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో రాష్ట్రంలో సార్వజనీన వైద్యసేవలకు హామీ ఇచ్చే విశిష్ట పథకం ఇది.*

మనకున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ, అందరికీ ఆరోగ్యరక్షణను సులభంగా అందుబాటులోకి తీసుకురావాలంటే, సమాజంలో మనకు అందుబాటులో ఉన్న వనరులన్నిటినీ సమీకరించాల్సుంది.

ఆరోగ్యప్రదాతలు పరస్పర ప్రయోజనకరంగా చేతులు కలిపితేనే ఈ బృహత్తర, కీలక కార్యం సాధ్యమవుతుంది. 'గుర్తింపు పొందిన ప్రైవేటు నర్సింగ్ హోంలను కూడా ఈ పథకంలో భాగస్వాములను చేయాలని లోక్‌సత్తా పార్టీ ప్రతిపాదన. ప్రైవేటు వైద్యులు ప్రాక్టీస్ కోసం ప్రభుత్వాసుపత్రులను వినియోగించుకోవచ్చు, అందించిన సేవలకు రీ ఇంబర్స్‌మెంట్లు కోరవచ్చు.' వైద్యసేవలో నెలకొన్న ప్రమాదకర పరిస్థితుల నుంచి పౌరులకు రక్షణ కల్పించటానికి,



ఈ కృషిలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల భాగస్వామ్యాన్ని కల్పించటానికి ఈ వినూత్న పథకాన్ని రూపొందించాం.

రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థను మెరుగుపర్చటానికి చేస్తున్న ఈ విశిష్ట ప్రయత్నంలో మీరంతా కలిసివస్తారని ఆశిస్తున్నాం. ప్రజాభిప్రాయాన్ని సమీకరించటంలో, ప్రభుత్వ వ్యయంతో సార్వజనీన ఆరోగ్యరక్షణ కార్యక్రమం చేపట్టవలసిన ఆవశ్యకతపై చర్చను లేవనెత్తటంలో మీ చురుకైన భాగస్వామ్యం ఉండాలని కోరుతున్నాం.

### లోక్‌సత్తా పార్టీ ప్రతిపాదన

మన ప్రజారోగ్య వ్యవస్థ, వ్యాధినివారణ చర్యలు పూర్తి అస్తవ్యస్తమై ఉన్నాయి. పెరిగిపోతున్న ఆసుపత్రి ఖర్చులు, వైద్యం కోసం ఆదాయానికి వెచ్చించాల్సి రావటం, ఫలితంగా వ్యక్తిగత, కుటుంబ జీవితాలపై విషాదకర ప్రభావం... ఈ దుస్థితి నుంచి పౌరుల్ని పరిరక్షించటానికి వినూత్నమైన, సులభతరమైన ఆరోగ్య రక్షణవలయాన్ని రూపొందించాలి. ప్రైవేటు భాగస్వామ్యం కూడా

ఉంటేనే ఇది సాధ్యమవుతుంది. కానీ వ్యయం అందుబాటులో ఉండాలి, శ్రద్ధ ప్రామాణికంగా ఉండాలి. అనారోగ్యం వల్ల ఆర్థికంగా చితికిపోతున్న కుటుంబాల్ని ఆదుకునేందుకు ప్రజారోగ్య వ్యవస్థను పటిష్ఠం చేయటమే లోక్‌సత్తా పార్టీ చెబుతున్న విధానం ప్రధాన లక్ష్యం.

- భారతదేశంలో ఆరోగ్యరక్షణ కోసం ఆదాయానికి మించి ఖర్చు చేస్తున్నవారి సంఖ్య చాలా ఎక్కువ. దీనివల్ల పేదల మీద మోయలేని భారం పడుతోంది.
- అంతర్యుద్ధం వల్ల ప్రభుత్వరంగం ఛిద్రమైపోయిన జార్జియా, కాంబోడియా, మియాన్మర్, ఆఫ్ఘనిస్తాన్ మాత్రమే ఆరోగ్యం మీద భారత్ కంటే ఎక్కువగా ప్రైవేటు చెల్లింపులు చేస్తున్న దేశాలు
- ఆసుపత్రుల్లో చేరిన భారతీయులు తమ సంవత్సర వ్యయంలో 58శాతం కేవలం ఆరోగ్యం కోసమే వెచ్చిస్తున్నారు
- ఆసుపత్రుల్లో చేరినవారిలో 40శాతంమందికి పైగా వైద్యఖర్చుల కోసం అప్పు తెచ్చుకోవటమో, ఆస్తులు అమ్ముకోవటమో చేస్తున్నారు
- వైద్యశాలల్లో చేరిన భారతీయుల్లో నాలుగోవంతుమంది ఆసుపత్రి ఖర్చుల వల్ల దారిద్ర్యరేఖకదిగువకు జారిపోతున్నారు.

చిన్నస్థాయిలో, తక్కువ ఖర్చుతో వైద్యసేవలు అందిస్తున్నవారి విస్తృతిని, ప్రాధాన్యతను మనం అర్థం చేసుకుని, వారిని జాతీయవనరుగా భావించి, ప్రజారోగ్య వ్యవస్థతో సమన్వయం చేసినప్పుడే అందరికీ ఉచిత, సార్వజనీన వైద్యసేవలు అందించగలుగుతాం.' స్థానిక పర్యవేక్షణ, సరళత్వం, గట్టి జవాబుదారీతనం, సేవలలో వ్యయనియంత్రణ ప్రాతిపదికగా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం ఉండాలి. అన్నిటికంటే ముఖ్యంగా, ఎక్కువమంది వైద్యుల మధ్య తమకు నచ్చిన డాక్టర్‌ని ఎన్నుకునే స్వేచ్ఛ రోగులకు ఉండాలి. ఇందుకోసం, ఆసుపత్రి సేవల (హాస్పిటల్ కేర్) పథకంలో భాగస్వాములు కావాలనుకుంటున్న వారందరికీ తగిన గుర్తింపు విధానాలు ఉంటాయి. ఇలా గుర్తింపు (అక్రిడిటేషన్) ఉన్న ప్రైవేటు వైద్యసేవకులకు ప్రభుత్వ ఆసుపత్రుల తరహాలోనే రీ ఇంబర్స్‌మెంట్లు ఉంటాయి. విధానాలను ఖరారుచేయటంలో, సేవలకు ప్రమాణాలు నిర్ణయించటం నిపుణులు నిర్వహిస్తారు. ఖర్చును కూడా అదేతీరులో నిర్ణయిస్తారు. ఎక్కువమందికి తక్కువ ఖర్చుతో, తక్కువ శ్రమతో వైద్యసేవలు అందించేవిధంగా సేవల ప్రాధాన్యతాక్రమం ఉంటుంది. ఈ సేవల్ని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరమైన రీతిలో ప్రామాణీకరిస్తారు. సేవల ఖరీదు రోగులను ఆకర్షించే విధంగా వైద్యసేవకులకు ప్రోత్సాహకం అందించగలిగేదిగా, అదేసమయంలో అందరికీ అందుబాటులో, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ఉండాలి.

### ఈ కార్యక్రమంలోని కొన్ని ప్రధానాంశాలు

- తమకు నచ్చిన ఆసుపత్రిని ఎంచుకునే అవకాశం రోగులకు ఉంటుంది. 'రోగిని అనుసరించి' డబ్బు చెల్లింపు ఉంటుంది.
- ప్రతి రోగికీ ఓ ఆరోగ్య కార్డు ఇస్తారు. వినియోగించుకున్న సేవల్ని రోగి కార్డుల మీద నమోదు చేస్తారు. ఇన్-పేషెంట్లకు అందించిన సేవల వివరాలతో నెలాఖరున ఆసుపత్రులు (ప్రభుత్వ, ప్రైవేటు) ప్రభుత్వానికి రీ ఇంబర్స్‌మెంట్ క్లెయిమ్‌లను పంపుతాయి.
- అందించిన సేవలకి వ్యయం రీ ఇంబర్స్‌మెంట్ ద్వారానే ఆసుపత్రులకు నిధులు అందుతాయి. ప్రైవేటు ఆసుపత్రులకు మాత్రం ఔట్-పేషెంట్ కేర్ మినహాయింపు ఉంటుంది.

ప్రతి జిల్లాకు లేదా ప్రతి 30లక్షల మంది జనాభాకు ఓ జిల్లా ఆరోగ్య బోర్డు (డి.హెచ్.బి)ను ఏర్పాటుచేస్తారు. ఆసుపత్రులు అందించే సేవలకు రీ ఇంబర్స్ చేసే జిల్లా ఆరోగ్య నిధి (డి.హెచ్.ఎఫ్)ని ఈ బోర్డు నిర్వహిస్తుంది. ఆరోగ్యనిధికి కేటాయించి నిధులు నిరంతరం. ప్రభుత్వాసుపత్రుల్ని ప్రభుత్వమే నిర్మిస్తుందికాబట్టి, జిల్లా ఆరోగ్య నిధి నుంచి తప్ప వేరే నిర్వహణ బడ్జెట్ ఉండదు. క్లెయిమ్‌లను, దుర్వినియోగాన్ని అరికట్టటానికి ప్రతి జిల్లాలో ఓ హెల్త్ అంబుడ్స్‌మన్‌ను ఏర్పాటుచేస్తారు. ఈ నూతన ఆసుపత్రి వైద్యసేవ విధానానికు తగిన న్యాయపరమైన, చట్టబద్ధమైన మద్దతు ఉంటుంది. తగిన పరిరక్షణ ప్రమాణాలతో 'హక్కుల పత్రం లేదా పేషెంట్స్ చార్టర్'ను రూపొందించి పబ్లిక్, ప్రైవేట్ ప్రొవైడర్లందరికీ వర్తింపచేస్తాం.

ఆసుపత్రి సేవల నూతన విధానం వల్ల ఈ ప్రయోజనాలు సమకూరతాయి :

- అందరికీ తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యసేవలు. అసాధారణ వ్యయంతో అతికొద్దిమందికి గొప్ప వైద్యం అందించటం కాదు.

- పలుకుబడి లేకుండా, తమ గొంతు విన్పించలేని స్థితిలో ఉన్నవారికి నాణ్యమైన సేవల గ్యారంటీ
- రాష్ట్రంలో ఉచిత ఆసుపత్రి సేవల్ని అందించటానికి ప్రభుత్వ, ప్రైవేటు వైద్యుల్ని అనుసంధానం (నెట్‌వర్క్) గావించటం
- పౌరులకు మంచి సేవల్ని ఎంచుకునే వీలుకల్పిస్తూ వైద్యసేవాసంస్థల మధ్య పోటీని పెంపొందించటం
- అవినీతికి ఆస్కారం లేకుండా తగిన పర్యవేక్షణ చేయటానికి హెల్త్ ఆంబుడ్స్‌మన్
- ప్రైవేటు మెడికల్ ప్రాక్టీషనర్లు కూడా పథకంలో భాగస్వాములవటం వల్ల పథకానికి ప్రాచుర్యం కల్పిస్తూ ప్రచారం చేస్తారు.

### సంప్రదాయ ఆరోగ్య బీమా సరైన ఆలోచన కాదు

ఆరోగ్య పరిరక్షణను మెరుగుపరచకుండా, సంప్రదాయ ఆరోగ్య బీమా కేవలం ప్రభుత్వ ఖజానా మీద వ్యయాన్ని పెంచుతుంది. ముఖ్యంగా, భారత్‌లో రోగభారం వ్యాధినిరోధక, ప్రాథమిక ఆరోగ్య రక్షణ వైఫల్యమే. సంప్రదాయ బీమా కేవలం వనరుల్ని నివారణ నుంచి చికిత్సకు మళ్లించి ఖర్చును పెంచుతుంది. నివారించగలిగిన సమస్యల్ని సృష్టిస్తుంది.

ఇన్సూరెన్స్ సాధారణంగా వ్యతిరేకరీతిలో లబ్ధిదారుల్ని ఎంపికచేస్తుంది. ఆసుపత్రి సేవల నుంచి ఎక్కువ లబ్ధి పొందాలనుకునేవారు ఇందులో చేరే అవకాశం ఉంది. దాంతోపాటు నైతికంగా రెండురకాల సమస్యలు... పథకంలో పేరు నమోదు చేసుకున్నవారు ఆసుపత్రుల్లో అధ్వాన్న సేవల్ని అందుకోవటంతోపాటు డబ్బున్నవారు, ఉన్నత విద్యావంతులు మాత్రమే వైద్యసేవల్ని వినియోగించుకునే ఆస్కారం ఉంది.

**1. అత్యంత నిరుపేదలకు ఈ పథకం వల్ల ప్రయోజనాలేమిటి?**

పేదలకు పూర్తి ఉచితంగా నాణ్యమైన ఇన్-పేషెంట్ సేవలు అందుతాయి. స్వతంత్ర భారతదేశంలో మొదటిసారిగా, పేదలు తమకు నచ్చిన ఆసుపత్రిని ఎంచుకునే అవకాశం లభిస్తుంది. ఎంచుకునే స్వేచ్ఛ ప్రజల వద్ద ఉండటం వల్ల వైద్య సేవలు అందించేవారు రోగుల పట్ల మర్యాదతో వ్యవహరిస్తారు.

**2. ఇది కేవలం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికేనా (తెల్లరేషన్‌కార్డుదారులకేనా) లేక అందరికీనా?**

ఇది సార్వజనీన ఆరోగ్యరక్షణ పథకం. ప్రతి పౌరునికీ ఆరోగ్య రక్షణ ఓ హక్కుగా ఉంటుంది.

**3. ఈ పథకం అంచనావ్యయం ఎంత?**

ఏటా రూ. 2500కోట్లు ఖర్చవుతుందని ప్రాథమిక అంచనా.

**4. ఏయే ప్రైవేటు నర్సింగ్ హోంలు ఈ పథకంలో భాగస్వాములు కావచ్చు?**

పేరుప్రతిష్ఠలు, నాణ్యమైన సేవలు, ప్రామాణిక ఖర్చులు, ప్రామాణిక పద్ధతులు ఆధారంగా ఆసుపత్రులకు గుర్తింపు (అక్రిడిటేషన్) ఇస్తాం. ఈ గుర్తింపు ఉన్న అన్ని ప్రైవేటు నర్సింగ్ హోంలు, ఆసుపత్రులు ఇందులో భాగస్వాములు కావచ్చు.

**5. ప్రైవేటు ఆసుపత్రిలో చేరాలంటే పద్ధతి ఏమిటి?**

గుర్తింపు ఉన్న ప్రైవేటు ఆసుపత్రిలో చేరటం తేలిక. పద్ధతి పూర్తి పారదర్శకంగా ఉంటుంది. ఆసుపత్రి అడ్మిషన్ దిగువ అంశాల ప్రాతిపదికన ఉంటుంది:

- పి. హెచ్.సి/ సి. హెచ్.సి/ అధీకృత ఏజంట్ ద్వారా సులువుగా రిఫర్ చేయించుకునే అవకాశం
- ఎమర్జెన్సీ సమయాల్లో జిల్లా ఆరోగ్య బోర్డు (డి. హెచ్. బి)కు సమాచారం అందించి గుర్తింపు ఉన్న ఆసుపత్రుల్లో చేరవచ్చు.
- ఆసుపత్రిలో అడ్మిషన్‌సమయంలో/ అంతకు ముందు జిల్లా ఆరోగ్య బోర్డు 'అడ్మిషన్ విభాగం' (24గంటల టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్) క్లియరెన్స్

**6. ముందుగా ఏదైనా డిపాజిట్ చెల్లించాలా? ఇది ఇన్సూరెన్స్ పథకం లాంటిదా?**

ఎటువంటి డిపాజిట్ చెల్లించాల్సిన పన్లేదు. ఇది ఇన్సూరెన్స్ పథకం కూడా కాదు. ఇన్సూరెన్స్ పథకంలో నెలవారీనో, మూడునెలలకోసారో, అర్థసంవత్సరానికో ప్రీమియంలు చెల్లించాలి. ఈ పథకంలో అనారోగ్యంతో ఆసుపత్రిలో ఎవరు, ఎప్పుడు చేరినా ఉచిత వైద్యసేవలు అందుతాయి. ఈ దేశంలో పన్నులు చెల్లిస్తున్న పౌరులుగా ఉచితంగా ఆరోగ్యం పొందే హక్కు వారికి ఉంటుంది అనేదే ఈ పథకం వెనక భావన.

**7. నిధులు/ డబ్బు విడుదలకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి ఉంటుందా?**

అక్కర్లేదు. ఒక్కసారి ఆరోగ్య కార్డు తీసుకున్నాక, అతను/ఆమె ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం ఎంతమాత్రం లేదు. చేయవలసిందల్లా, ఆసుపత్రికి వెళ్లేటప్పుడు ఈ కార్డు తీసుకెళ్లటం. ఆసుపత్రివర్గాలు (ప్రభుత్వ లేదా ప్రైవేటు) ప్రతి నెలాఖరున రీయంబర్స్‌మెంట్ కోరతారు.

ప్రైవేటు ప్రాక్టీషనర్లకు ఎటువంటి వేధింపులు లేకుండా జిల్లా ఆరోగ్య నిధి నుంచి ప్రామాణిక ఖర్చులకు అనుగుణంగా తక్షణ రీ ఇంబర్స్‌మెంట్ ఉంటుంది.

**8. మందులు, డయాగ్నోస్టిక్ పరీక్షల ఖర్చును ఈ పథకం కవర్ చేస్తుందా?**

ఆసుపత్రిలో చేరే రోగులకు అన్ని మెడికల్ ఖర్చులూ ఈ పథకంలో కవర్ అవుతాయి. ఇన్-పేషెంట్ ఛార్జీలు, మందులు, డయాగ్నోస్టిక్ పరీక్షలు, శస్త్రచికిత్సలు అన్నీ ఇందులో వస్తాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఔట్-పేషెంట్ వ్యయాన్ని కూడా భరిస్తారు. పటిష్ఠ ప్రజారోగ్య వ్యవస్థ ద్వారా పూర్తిస్థాయి నాణ్యత కలిగిన వ్యాధినిరోధక ఆరోగ్యరక్షణ (ప్రివెంటివ్ హెల్త్‌కేర్) పథకం లక్ష్యం.

**9. ఈ పథకం కొన్ని ప్రత్యేక వ్యాధులకు మాత్రమే ఉద్దేశించినదా?**

లేదు. ఈ పథకం కేవలం కొన్ని వ్యాధులకు మాత్రమే పరిమితంకాదు. ఆసుపత్రి సేవకు సంబంధించిన చెల్లింపుల్ని కవర్ చేసే సార్వజనీన హెల్త్‌కేర్ కార్యక్రమం ఇది. అన్ని సాధారణ వ్యాధులూ దీని పరిధిలోకి వస్తాయి. మరీ ఎక్కువ వ్యయమయ్యే వ్యాధులకు మాత్రం ప్రత్యేక చికిత్సాపథకం ఉంటుంది.

**10. రికార్డుల్లో తప్పుడు నమోదు, అవినీతి, అక్రమాల గురించి ఏమిటి?**

ఆరోగ్యకార్డు అందరికీ అందిస్తారు. ఇన్-పేషెంట్ రికార్డులను కంప్యూటరీకరించి, పథకాన్ని నిరంతరం పర్యవేక్షిస్తారు. పథకం పనితీరును పరిశీలించేందుకు స్వతంత్ర ఆంబుడ్స్‌మన్ ఏర్పరుస్తారు. ఆరోగ్య ఆంబుడ్స్‌మన్, జిల్లా ఆరోగ్య బోర్డు (డి.హెచ్.బి) ప్రైవేటు వైద్యసదుపాయాల్ని కూడా మెరుగ్గా నియంత్రిస్తాయి. పారదర్శకతతో వివరాల్ని వెల్లడించటం, సమాచార హక్కు చట్టాన్ని పటిష్ఠంగా అమలుచేయటం వల్ల అక్రమాల్ని అరికట్టవచ్చు.

**11. ప్రైవేటు వైద్యులు/ ఆసుపత్రులు ప్రైవేటు ప్రాక్టీస్ చేసుకునేందుకు అనుమతిస్తారా?**

తప్పకుండా. వాళ్లు తమ ప్రైవేటు ప్రాక్టీస్‌ను కొనసాగించుకోవచ్చు. ఈ ప్రభుత్వ పథకం ద్వారా లబ్ధిపొందాలనుకునేవారు ఈ స్కీముకిందకు వస్తారు. ఎక్కువ ఖర్చుతో కూడిన వైద్యసేవలు, మెరుగైన సదుపాయాలు కోరుకునే రోగులకు ప్రైవేటు ప్రాక్టీస్‌కింద చికిత్స చేయవచ్చు. దాంతోపాటు ప్రైవేటు వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రి సదుపాయాల్ని కూడా వినియోగించుకోవచ్చు. ఇలాంటి ఆరోగ్యరక్షణకు వాస్తవ సేవల ప్రాతిపదికనే చెల్లింపు ఉంటుంది. ప్రామాణిక చెల్లింపుల సూచి ఆదారంగా ప్రభుత్వాసుపత్రికి రీ ఇంబర్స్‌మెంట్లు అందుతాయి. ఆసుపత్రి ఖర్చులుపోను మిగిలిన మొత్తాన్ని వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పంచుకుంటారు. అందరికీ నాణ్యమైన వైద్యసేవలే ఈ పథకం లక్ష్యం. ఇందుకోసం ప్రభుత్వ, ప్రైవేటు మధ్య అంతరాన్ని చెరిపేస్తారు.

**12. పైన పేర్కొన్న ప్రతిపాదనలు హెల్త్‌కేర్ ప్రైవేటీకరణకు దారితీస్తాయా?**

లేదు. అందుకు భిన్నంగా, ప్రభుత్వం మొట్టమొదటిసారిగా అందరికీ అందుబాటు ఖర్చులో ఆరోగ్య భరోసా ఇచ్చే పథకాన్ని చేపడుతోంది. నాణ్యమైన ఆరోగ్య రక్షణ కోసం సమాజంలో అందుబాటులో ఉన్న అన్ని వనరుల్నీ సమీకరిస్తోంది. తగినన్ని ప్రభుత్వ నిధుల కేటాయింపుతో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యాల్ని ఏర్పరచటం ఈ పథకం కార్యాచరణ.

## ప్రస్తుత ఆరోగ్య శ్రీ పథకం వైఫల్యం

ప్రజలకు ఎదురయ్యే అతితక్కువ శాతం రోగాలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. రోగభారంలో ఇది చాలా స్వల్పభాగం. ఈ పథకం గుండె, మెదడు, క్యాన్సర్ లేదా కిడ్నీ సంబంధ అరుదైన వ్యాధులతో బాధపడే రోగులకు మాత్రమే వైద్య సహాయాన్ని అందిస్తుందితప్ప, తరచూ ఎదురయ్యే వ్యాధులను పట్టించుకోదు. ఇది ప్రసూతి సేవ, అంటురోగాలు, నాన్‌సర్జికల్ అవసరాల్ని పరిగణలోకి తీసుకోదు.

సెప్టెంబర్, 2007వరకూ కేవలం 4600మంది మాత్రమే ఈ స్కీముకింద చికిత్సలు/ శస్త్రచికిత్సా విధానాలు అమలు చేసినట్టు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. వైద్యఖర్చుల వల్ల ఏటా 60లక్షల కుటుంబాలు దారిద్ర్యరేఖ దిగువకు జారిపోతుంటే ప్రభుత్వం మాత్రం కేవలం కొన్నివేలమందికి మాత్రం వైద్యం చేయిస్తోంది.

ఈ పథకం కింద జరిగే ఆపరేషన్లలో 95శాతం ప్రైవేటు/ కార్పొరేట్ ఆసుపత్రుల్లోనే జరుగుతున్నాయి. ఇది కేవలం కార్పొరేట్‌లకు మాత్రమే లాభం చేకూరుస్తోంది. తక్కువ ఖర్చుతో, మంచి నాణ్యమైన సేవల్ని అందిస్తున్న ప్రైవేటు ప్రాక్టీషనర్లను, నర్సింగ్ హోంలను వినియోగించుకోవటం లేదు. దానికిబదులు, కొన్ని ఎంపిక చేసిన జబ్బులకు ఎక్కువ ఖర్చుతో కూడిన వైద్యాన్ని అందించే అతిఖరీదైన ఆసుపత్రుల్లో వైద్యం ఇప్పిస్తున్నారు. ◆

# బలహీన విద్యాసౌధమే సమస్యలకు మూలం!

- డా॥ జయప్రకాష్ నారాయణ్

పశ్చిమ బెంగాల్‌లో పాఠశాల విద్యలో ప్రమాణాలు క్షీణిస్తున్న వైనంపై పరమేష్ ఆచార్య రాసిన ఒక వ్యాసాన్ని ఇటీవల చదివాను. చక్కగా పరిశోధించి రాసిన ఆ వ్యాసం ఎంతో విజ్ఞానదాయకంగా ఉంది. అందులో వెల్లడించిన అంశాలు విచారం కలిగించేవే కానీ ఆశ్చర్యం గొలిపేవి మాత్రం కాదు. భారత్‌లో చాలా చోట్ల పరిస్థితి అలాగే ఉంది. 1960 దశకంలో పంచాయతీల ఆధ్వర్యంలో ఉన్న పాఠశాల విద్యా విధానంలోనే నేను చదువుకున్నాను. అప్పట్లో గ్రామాల్లోని ఉన్నత వర్గాల వారికి చక్కటి విద్య పట్ల స్పృహ పెరిగింది. పాఠశాల విద్య శీఘ్రగతిన విస్తరించింది. మధ్య తరగతి, రైతు కుటుంబాలకు చెందిన వారికి చదువుకోవడానికి అవకాశాలు లభించాయి. పిల్లలకు విద్య గరపడం పట్ల, వారి భవిష్యత్తు పట్ల ఉపాధ్యాయులు ఎంతో శ్రద్ధ చూపేవారు. పాఠశాల విద్యను పెంపొందించడానికి బాగా చదువు చెప్పగల సామర్థ్యం ఉన్న ఉపాధ్యాయుల్ని, ప్రతిభావంతులైన విద్యార్థుల్ని ప్రోత్సహించడానికి రాజకీయ నాయకత్వం కూడా పోటీపడేది. ఫలితంగా ఒక తరానికి చెందిన మొత్తం యువతకు ప్రయోజనం చేకూరింది. అలా కొంతకాలం గడిచాక దాదాపు ఏక కాలంలో రెండు పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఆర్థిక పరిస్థితులు మెరుగుపడటంతో ప్రైవేటు విద్య సర్వసాధారణమైపోయింది. ఉజ్వలమైన భవిష్యత్తుకు ఇంగ్లీషు మీడియం పాస్‌పోర్టు వంటిదనే భావన ప్రజల్లో ఏర్పడింది. ఆ అభిప్రాయంతోనే ఇంగ్లీషు మీడియం పట్ల మోజుతో మధ్య తరగతికి, అగ్రకులాలకు చెందిన విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల వైపు ఆకర్షితులయ్యారు. వాస్తవానికి ప్రైవేటు పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు అంతంత మాత్రమే. ఉపాధ్యాయులకు ఆ స్కూళ్లు చెల్లించే వేతనాలూ తక్కువే. మరోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో మంచి వసతులు, చాలా స్కూళ్లలో ప్రతిభా సామర్థ్యాలు గల ఉపాధ్యాయులు ఉన్నా పలుకుబడి, అధికారం గలవారికి వాటిపై ఆసక్తి లేదు. ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను (ఎక్కువగా దళితులు, పేద కుటుంబాలకు చెందినవారు) పంపే తల్లిదండ్రులకు పలుకుబడి, స్కూళ్లను పర్యవేక్షించే శక్తి సామర్థ్యాలు ఉండవు. ఫలితంగా ఆందోళన కలిగించే రీతిలో ఆ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పడిపోయాయి. కొన్నేళ్లుగా పరిస్థితి ఎలా తయారైందంటే- ఎవరైనా తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలకు పంపినా అక్కడ మంచి విద్యాబోధన లభించక ఆ పిల్లలు యాతన పడకతప్పదు. అంతెందుకు- ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న చాలా మంది టీచర్లే తాము చదువుచెప్పే స్కూళ్లలో తమ పిల్లల్నే చేర్చడానికి సాహసించరు.



### ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్న వైనం

పాఠశాలల్లో విద్యాబోధన నాసిరకంగా ఉండటం వల్ల పేద కుటుంబాలకు చెందిన చాలామంది పిల్లల్లో ఆత్మవిశ్వాసం కొరవడుతోంది. ప్రైవేటు ఇంగ్లీషు మీడియం పాఠశాలలకు వెళ్లే అనేకమంది పిల్లలు సైతం ఇబ్బంది పడుతున్నారు. ఎందుకంటే ఇళ్లల్లో మాతృభాష మాట్లాడే వీరు ఆ స్కూళ్లలో కొత్త కొత్త విధానాలను నేర్చుకునేటప్పుడు బలవంతంగా ఇంగ్లీషును ఉపయోగించవలసి వస్తోంది. పర్యవసానం ప్రైవేట్ స్కూళ్లలో చదివే విద్యార్థుల్లో చాలా మందికి ఇంగ్లీషులోనేకాక, మాతృభాషలో కూడా సరైన పరిజ్ఞానం ఉండటం లేదు. పాఠాలను అవగాహన చేసుకోకుండా కేవలం వాటిని కంఠస్థం చేయడంపైనే దృష్టి కేంద్రీకరిస్తుండటంతో వారిలో విద్యాపరమైన ప్రమాణాలు దిగజారిపోతున్నాయి. బోధన మాధ్యమం అనేది విద్యకు సంబంధించిన ముఖ్యమైన అంశం అని మనం గుర్తించాలి. ఏ విద్యార్థి అయినా తన కుటుంబ సభ్యులతో, స్నేహితులతో, తన చుట్టు పక్కలనున్న వారితో మాట్లాడే

భాషలోనే కొత్త కొత్త విజ్ఞానాంశాలను, పాఠాలను గ్రహించి అర్థం చేసుకోగలడు. ఆ భాష తెలుగు, హిందీ, మరాఠీ, ఇంగ్లీషు- ఏదైనా కావచ్చు. సాధారణంగా తన భావాలను నలుగురితోనూ పంచుకునే భాషలోనే విద్యార్థి తన విద్యను నేర్చుకోవాలన్నదే ఇక్కడ ముఖ్యం. జర్మనీ, ఫ్రాన్స్, జపాన్, చైనా, రష్యా ఇంకా పలు దేశాల్లో ఈ విషయమై అధ్యయనాలు జరిపారు. మాతృభాషలో కాకుండా, ఇతర భాషలు బోధన మాధ్యమంగా నేర్పిన విద్య పిల్లల్లో తెలివి తేటలను, సృజనాత్మక శక్తిని ఎదగనీయకుండా చేసిందని ఆ అధ్యయనాల్లో వెల్లడైంది. పిల్లలకు వారి మాతృభాషలో విద్యగరపని సమాజం సృజనాత్మకతలో ఉన్నత శిఖరాలను అధిరోహించలేదని పలువురు విద్వాంసులు స్పష్టం చేస్తున్నారు. అంతమాత్రాన ఇంగ్లీషును చిన్నచూపు చూస్తున్నట్లుకాదు. ఒక భాషగా ఇంగ్లీషును నేర్చుకోవడమనేది వేరే అంశం. ప్రపంచ దేశాలతో సంబంధాలకు ఇంగ్లీషు ఒక గవాక్షంలా ఉపయోగపడుతుంది. అది మనకు అవసరం కూడా. వాస్తవానికి మన పిల్లలకు ఇంగ్లీషు, తెలుగు రెండూ క్షుణ్ణంగా తెలిసి ఉండాలి. వారు ఆ రెండు భాషల్లోనూ ప్రావీణ్యం సంపాదించడం తప్పనిసరి. ఇప్పటి వరకు పిల్లలకు భాషా బోధనను నిర్లక్ష్యం చేశారు. ఇతరులతో వారు తమ భావాలను చక్కగా పంచుకునేలా వారిలో సంభాషణా కౌశలాన్ని ప్రోదిచేయలేకపోయారు. నిజానికి మనుషులు తమ భావాలను, అభిప్రాయాలను పరస్పరం చక్కగా తెలియజేసుకోవడం, సహకరించుకోవటం ద్వారా మాత్రమే జీవితంలో ఏ విజయాన్నైనా సాధించటం సాధ్యమవుతుంది. అందువల్ల పాఠశాల విద్యలో ఇంగ్లీషు, తెలుగు భాషల బోధనకు మరింత ప్రాధాన్యమివ్వాలి. అలాగే విద్యార్థుల్లో సంభాషణ కౌశలాన్ని పెంపొందించడంపైనా మరింతగా దృష్టి సారించాలి.

పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు క్షీణించడంతో కాలక్రమేణా విశ్వవిద్యాలయాల్లో విద్యా బోధన కూడా దెబ్బతిన్నది. స్కూళ్ల నుంచి వచ్చిన విద్యార్థులకు గట్టిపునాది లేకపోవడంతో వారిని కళాశాలలూ సరిగ్గా తీర్చిదిద్దలేకపోతున్నాయి. ఫలితంగా కాలేజీల నుంచి పట్టా పుచ్చుకున్న చాలామంది గ్రాడ్యుయేట్లలో ప్రతిభాపాటవాలు చాలా తక్కువగా ఉంటున్నాయి. క్రమేణా వీరే మళ్లీ పాఠశాలల్లో టీచర్లుగా నియమితులవుతున్నారు. తాము బోధించవలసిన సబ్జెక్టుపై తమకే అవగాహన కానీ, దాన్ని సమర్థంగా బోధించే నేర్పుకానీ, వీరికి లేదు. విధాన నిర్ణేతల్లో చిత్తశుద్ధి, సమర్థత ఉన్నట్లయితే పాఠశాల విద్యకు సంబంధించిన సిలబస్, పాఠ్యపుస్తకాలు, బోధన పద్ధతులు, వాల్యుయేషన్ వంటి పలు సమస్యల్ని కొంత మంది మేధావుల సాయంతో పరిష్కరించవచ్చు కానీ, మంచి టీచర్ల కొరత మాత్రం శీఘ్రంగా పరిష్కరించలేని గడ్డు సమస్యే. లక్షలాది గ్రాడ్యుయేట్లకు బి.ఇడి డిగ్రీలున్నాయి. టీచర్లుగా పని చేయాలనీ వారు ఉవ్విళ్లూరుతున్నారు. కానీ తమ సబ్జెక్టులోని ప్రధానాంశాల పట్ల అవగాహన, బోధనా సామర్థ్యం వారిలో అతి తక్కువ శాతం మందికి మాత్రమే ఉంది. ఒక స్కూలులో కొద్దిమంది గొప్ప టీచర్లను మాత్రమే మనం గుర్తించగలం. కావలసింది అదికాదు. అన్ని పాఠశాలలకు ఉపకరించేలా మంచి ప్రతిభాపాటవాలు గల టీచర్లను విశ్వవిద్యాలయాలు తయారు చేయాలి. ఉన్నత విద్యా విధానం విఫలమైతే మనకు తగినంత మంది పట్టభద్రులు లభించరు. అంతేకాదు- సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలను పరిష్కరించలేం.

**లోక్‌సత్తా ప్రతిపాదనలు...**

మన దేశంలో చాలాచోట్ల పాఠశాల విద్య, యూనివర్సిటీ విద్య రెండూ విషమ పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. వీటిలో ఒకదాన్ని మెరుగు పరచకుండా రెండోదాన్ని మెరుగుపరచలేం. ప్రస్తుతం మనదేశం ఎదుర్కొంటున్న సంక్షోభాల్లో ఇదీ ఒకటి. ఈ సంక్షోభ పరిష్కారానికి ఆచరణాత్మకమైన కొన్ని చర్యలను లోక్‌సత్తా సూచిస్తోంది. అవి... స్కూలు స్థాయి విద్యలో కొన్ని సంస్కరణలు చేపట్టాలి. ఏడోతరగతి వరకు పరీక్షలను తెలుగులో లేదా విద్యార్థుల మాతృభాషలోనే నిర్వహించాలి. అయిదు, ఏడు, పదో తరగతుల సిలబస్‌ను సబ్జెక్టుల వారీగా సమీక్షించాలి. సిలబస్‌లోని ముఖ్యాంశాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించి, వాటికి గట్టి పునాదులేర్పరచాలి. సబ్జెక్టుల వారీగా పాఠ్యపుస్తకాలను సమీక్షించాలి. ఆసక్తిగొలిపే విధంగా వాటిని రూపొందించాలి. పరస్పర సమన్వయ పూరకంగా విద్యను అందించేలా పాఠ్యపుస్తకాలను తీర్చిదిద్దాలి. అవి రిఫరెన్స్‌లా ఉండాలే తప్ప వాటిని బలవంతంగా రుద్దరాదు. విద్యార్థుల్లో విశ్లేషణ సామర్థ్యాలను, విజ్ఞానాన్ని వినియోగించే తీరును, తమ

అభిప్రాయాలను, ఆలోచనలను వెల్లడించడంలో నైపుణ్యాన్ని వెలికితీసేలా పరీక్షల విధానాన్ని మార్చాలి. ఈ ప్రతిపాదిత విధానంలో అయిదు, ఏడు, పదవ తరగతులలో ప్రతి సబ్జెక్టుకు నమూనా ప్రశ్నపత్రాలు తయారుచేయాలి. అయిదు నుంచి పది వరకు ప్రతి క్లాసుకు పరీక్షలు నిర్వహించాలి. విద్యార్థుల ప్రతిభను అంచనావేయడానికి ఒక బోర్డును ఏర్పాటు చేయాలి. విద్యార్థుల సామర్థ్యం, విద్యా ప్రమాణాలను తులనాత్మకంగా అధ్యయనం చేయాలి. క్లిష్టమైన మరో సమస్య ఏమిటంటే జవాదుదారీకి సంబంధించింది. ఇందుకు పాఠశాల విద్యాకమిటీలను పటిష్ఠం చేయాలి. విద్యాపరంగా విజయం సాధించిన మాజీ విద్యార్థులు, మాజీ ఉపాధ్యాయులకు పాత్ర కల్పిస్తూ వీటిని పరిపుష్టం చేయాలి. ఇక టీచర్లకు సంబంధించిన సమస్యల విషయానికొస్తే ఒక క్లాసుకు ఒక టీచర్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. జనాభా లెక్కల సేకరణ, ఎన్నికల వంటి సందర్భాలలో తప్ప, విద్యకు సంబంధించని మరి ఏ ఇతర విధులూ టీచర్లకు అప్పగించరాదు. టీచర్లు పొందిన శిక్షణను కోర్సుల వారీగా, పాఠశాలల వారీగా సమీక్షించాలి. పాఠశాల విద్యాకమిటీలను ఏర్పాటు చేయాలని లోక్‌సత్తా చాలాకాలం నుంచి వాదిస్తూ వస్తోంది. ఎన్నికైన విద్యార్థుల తల్లిదండ్రులతో ఆ కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం చట్టం చేసింది. ప్రభుత్వం ఆ చట్టం చేయడం లోక్‌సత్తా విజయమే. నిజానికి ఆ చట్టంలో రెండు లోపాలున్నాయి. మొదటిదేమిటంటే ఆ కమిటీలు దుర్బలమైనవి. పాఠశాల నిర్వహణలో వాటికి చెప్పుకోదగిన పాత్ర లేదు. పాఠశాల విద్యాకమిటీలను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు టీచర్ల యూనియన్ల నుంచి ప్రతిఘటన ఎదురైంది. సంఘటిత ఉద్యోగుల ఆగ్రహాన్ని చవిచూడవలసి వస్తుందేమోనని రాజకీయ నాయకులు భయపడ్డారు. ఫలితంగా కమిటీల ఏర్పాటుకు సంబంధించిన చట్టం దుర్బలంగా రూపుదిద్దుకుంది. ఆ చట్టంలోని రెండో లోపమేమిటంటే– సాధారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రులు పేదవారు, నిరక్షరాస్యులే. ఒకవేళ అవకాశం లభించినా స్కూళ్లను నిర్వహించే దక్షత కానీ, లేదా వాటి పనితీరును మెరుగుపరిచే నైపుణ్యంకానీ వారికి లేదు. అందువల్ల పాఠశాల విద్యాకమిటీలకు నిజమైన అధికారం లభించేలా మనం ఇప్పుడు పోరాడాలి. దీక్షాదక్షతలు, విజ్ఞానం, వివేకం గల వ్యక్తులకు ఆ కమిటీల్లో పాత్ర కల్పించాలి.

## విప్లవాత్మక మార్పులు అవసరం

ఉన్నత విద్యారంగంలో సంక్షోభ పరిష్కారానికి పలు మార్గాలున్నాయి. ఉన్నత విద్యకు సంబంధించి అమెరికా విధానం అనేక విధాలుగా అనుసరణీయం. అమెరికాలో విద్యార్థులకు తమకు నచ్చిన విద్యను అభ్యసించే స్వేచ్ఛ ఉంటుంది. పలురకాల సబ్జెక్టుల నుంచి తమకు అభిరుచి ఉన్న సబ్జెక్టును వారు ఎంపిక చేసుకోవచ్చు. సమస్యల్ని పరిష్కరించడానికి దోహదం చేసే విధంగా అక్కడి విద్య ఉంటుంది. అంతేకాదు సామాజిక సమస్యలకు విద్యకు లంకె ఉంటుంది. పరీక్షల విధానంలో, జవాబుపత్రాలను దిద్దే పద్ధతుల్లో, టీచర్ల పనితీరును అంచనా కట్టే తీరులో విప్లవాత్మకంగా మార్పులు, చేర్పులు చేస్తుంటారు. వాస్తవ జీవితానికి సంబంధించిన అంశాలకే పరిశోధనల్లో ప్రాముఖ్యమిస్తుంటారు. మనదేశంలో ఉన్నత విద్యలో ఇటువంటి మార్పులను తీసుకురావాలి. విద్యారంగంలో సంస్కరణోద్యమానికి విద్యార్థులను సమీకరించడానికి ముందుగా మనం మేథోపరమైన భూమికను సిద్ధం చేయాలి. హ్యూమానిటీస్ అండ్ లిబరల్ సైన్సెస్; బేసిక్ సైన్సెస్; మెడిసిన్ అండ్ అలైడ్ సైన్సెస్; ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ– విద్యకు సంబంధించి ఇవి ఎంతో విస్తృతమైన విభాగాలు. ఈ నాలుగు విభాగాలను మనం క్షుణ్ణంగా పరిశీలించవలసిన అవసరం ఉంది. విద్యకు నిధుల కొరత ఉన్నమాటా నిజమే. భారత ప్రభుత్వం స్థూల దేశీయోత్పత్తి (జి.డి.పి.)లో 3.2 శాతం మాత్రమే విద్యపై వ్యయం చేస్తోంది. ఆర్థికంగా అభివృద్ధి చెందిన చాలా దేశాలు తమ జి.డి.పి.లో విద్యపై ఆరు నుంచి ఏడు శాతం వరకు ఖర్చు చేస్తున్నాయి. విద్యాభివృద్ధి కేవలం ఆర్థిక వనరులకు సంబంధించిన అంశం మాత్రమే కాదు. మానవ వనరుల్ని పూర్తిగా వినియోగించుకోలేకపోవడం మన సమాజాన్ని పట్టిపీడిస్తున్న అతిపెద్ద సమస్య. కుల మతాలతో నిమిత్తం లేకుండా, ప్రతిభా సామర్థ్యాలుగల పిల్లలందరికీ ఉన్నత విద్యను, నాణ్యతతో కూడిన పాఠశాల విద్యను అందుబాటులోకి తేవటం ద్వారా మాత్రమే ఆ సమస్యను అధిగమించగలం. ◆

***(భవిష్యత్ భారతం - మార్చి 18, 2002)***

# వారసుల రాజకీయాలకు ముగింపు పలకాలి

## యువతేజం బహిరంగసభలో డా॥ జేపీ



వంశపారపర్యంగా వచ్చే రాజకీయాలకు ముగింపు పలికితేనే దేశం పురోభివృద్ధి సాధిస్తుందని లోక్‌సత్తా జాతీయ అధ్యక్షుడు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే డా॥ జయప్రకాష్ నారాయణ్ అన్నారు. నగర శివారు కుత్బుల్లాపూర్ సర్కిల్ సుచిత్రా చౌరస్తాలో యువసత్తా రాష్ట్ర అధ్యక్షుడు శివాజీరాజు ఆధ్వర్యంలో జరిగిన లోక్‌సత్తా బహిరంగసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మన్మోహన్‌సింగ్, సోనియాగాంధీ వంటి వృద్ధ రాజకీయ నేతలను పక్కనపెట్టి యువకులను ఎన్నుకుంటే మనమందరం బాగుపడుతామన్నారు. విదేశాలతో పోల్చుకుంటే మనదేశంలో ఉన్న అవినీతి మూలంగా అభివృద్ధిలో వెనుకంజలో ఉన్నామన్నారు. అక్రమాలు, లంచాలు అరికట్టాలంటే యువకులు రాజకీయాలకు రావాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. అందుకు యువత పౌరులందరిని ఓటర్లుగా నమోదు చేసి అభివృద్ధికి పునాదులు కావాలన్నారు. ఎన్ని రాష్ట్రాలు ఏర్పడినా హైదరాబాద్‌లో ఉండే వారికి సమన్యాయం చేకూర్చే విధంగా లోక్‌సత్తా పని చేస్తుందన్నారు. రాష్ట్రాలు, రాజకీయాలకు సరిహద్దులు ఉన్నా పర్వాలేదు కానీ తెలుగు వారందరూ కలిసిమెలసి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు కటారి శ్రీనివాసరావు, జిహెచ్‌ఎంసి అధ్యక్షుడు దోసపాటి రాము, సనత్‌నగర్ నియోజకవర్గం నాయకురాలు హైమా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నాయకులు పాషా తదితరులు పాల్గొన్నారు. ◆

# లోక్‌సత్తా ఎన్నికలు అన్ని పార్టీలకూ ఒరవడి కావాలి

పార్టీ జాతీయ అధ్యక్షుడి ఓటుకి, సాధారణ కార్యకర్త ఓటుకి ఒకే విలువ ఉండేలా రహస్య బ్యాలెట్ ద్వారా పార్టీ పదవులకి నేతలను ఎన్నుకోవటం స్వతంత్ర భారత చరిత్రలో దశాబ్దాల తర్వాత ఈవేళ లోక్‌సత్తా పార్టీ ద్వారా జరుగుతోందని, పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యాన్ని పెంపొందించేలా లోక్‌సత్తాలో జరుగుతున్న సంస్థాగత ఎన్నికలు దేశంలోని ఇతర రాజకీయ పార్టీలన్నిటికీ ఒరవడి కావాలని, ఈ దేశంలో ప్రజాస్వామ్యాన్ని పటిష్ఠం చేసేందుకు, ఒక మంచి మార్పునకు తమ ప్రయత్నం దోహదం చేస్తుందని లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ ఆదివారం అన్నారు.



పార్టీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలలో ఓటు వేస్తున్న జేపీ

లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి, గ్రేటర్ హైదరాబాద్ కమిటీకి ఆదివారం ఇక్కడ పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన పోలింగ్‌లో తన ఓటుహక్కును వినియోగించుకున్న అనంతరం జేపీ మాట్లాడుతూ... ప్రజాస్వామ్య యుతంగా జరుగుతున్న లోక్‌సత్తా పార్టీ ఎన్నికలలో ఎవరు నెగ్గినా ఒకే లక్ష్యంకోసం సమష్టిగా పనిచేయటం ముఖ్యమన్నారు. లోక్‌సత్తా పార్టీ ఎన్నికల నిర్వహణకు కాకి మాధవరావు (రాష్ట్ర ఎన్నికల సంఘం మాజీ కమిషనర్), కళానిధి సత్యనారాయణ (న్యాయశాఖ మాజీ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం), ఎం. పద్మనాభరెడ్డి (మాజీ ఐ.ఎఫ్.ఎస్ అధికారి, సామాజిక కార్యకర్త)లతో స్వతంత్ర ప్రతిపత్తిగల ఎన్నికల అథారిటీని ఏర్పాటు చేశామని, వీటిని కేవలం లోక్‌సత్తా పార్టీ ఎన్నికలుగానే భావించకుండా భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని గాడిలో పెట్టే ఒక బృహత్తర కార్యక్రమంగా భావించి ఆ అథారిటీ ఎంతో శ్రమకోర్చి ఎన్నికల నిర్వహణకు కృషి చేసిందన్నారు. పార్టీతో సంబంధంలేని ఎం.వి ఫౌండేషన్, వికలాంగుల సంస్థ ప్రతినిధులు సహా అనేకమంది ప్రజాస్వామ్యవాదులు ఈ సంస్థాగత ఎన్నికలకు తోడ్పాటునందించారన్నారు. ◆



రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన కటారి శ్రీనివాసరావు

# సమర్థతతో నాయకులయ్యే అవకాశం

## అంతర్గత ఎన్నికల ద్వారా నిరూపించిన లోక్‌సత్తా



**లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర ప్రతినిధుల సభలో జేపీ ప్రకటన :** రిజర్వేషన్లు లేకుండా సామర్థ్యం ఆధారంగా నాయకులుగా ఎదిగే అవకాశాల్ని లోక్‌సత్తా చేతల్లో చూపిందని.. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా వెనకబడిన వర్గాలకు చెందిన కటారి శ్రీనివాసరావు ఎన్నిక కావడమే ఇందుకు నిదర్శనమని జేపీ వ్యాఖ్యానించారు. పార్టీ పదవులకు ఎన్నికైన వారిలో 50 శాతం యువత, 25 శాతం మహిళలు ఉన్నందుకు గర్విస్తున్నానన్నారు. వారసత్వ రాజకీయాలకు లోక్‌సత్తా వ్యతిరేకమన్నారు. గాంధీ జాతిపిత అయితే, అంబేద్కర్ జాతి నిర్మాత అని.. వీరు దేశం కోసం జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు. అందుకే గాంధీతో పాటు అంబేద్కర్‌ను లోక్‌సత్తా సమానస్థాయిలో గౌరవిస్తోందని జేపీ చెప్పారు. లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు కటారి మాట్లాడుతూ.. శాసనసభలో పార్టీకున్న ప్రస్తుత బలాన్ని వచ్చే సాధారణ ఎన్నికల్లో పదుల సంఖ్యలోకి పెంచేందుకు కృషి చేస్తానన్నారు.

ఎన్నికలకు ఏడాది సమయమే ఉందని... అయితే ఇంకా ముందే కూడా ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ అన్నారు. ఎన్నికల్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వంద శాసనసభ నియోజకవర్గాలపై దృష్టి సారించి.. సమర్థులు, ప్రజావిశ్వాసం ఉన్నవారిని గుర్తించాలని పార్టీకి సూచించారు. హైదరాబాద్‌లో లోక్‌సత్తా రాష్ట్ర ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేపీ మాట్లాడుతూ 2014 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ సిద్ధాంతాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఎన్నికలకు ఏడాది సమయమే ఉందని సర్వశక్తులొడ్డి వంద నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేయాలన్నారు. పార్టీ సభ్యత్వ సేకరణను పెద్దఎత్తున చేపట్టాలని రాష్ట్ర శాఖకు జేపీ సూచించారు. లక్షమంది క్రియాశీల సభ్యుల్ని, పది లక్షలమంది సాధారణ సభ్యుల్ని చేర్పించాలన్నారు. అప్పుడే పార్టీ పునాది పటిష్ఠంగా మారుతుందని చెప్పారు.

2014 ఎన్నికల్లో ప్రజలకు మేలు జరిగే విధంగా లోక్‌సత్తా రాజకీయ వ్యూహాలు ఉంటాయని జేపీ చెప్పారు. సిద్ధాంతాలపై రాజీపడేది లేదని స్పష్టం చేశారు. పార్టీ ప్రతినిధుల సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో పొత్తులు కుదుర్చుకుంటారా? అని విలేకరులు ప్రశ్నించగా.. జేపీ స్పందించారు. లోక్‌సత్తా మౌలిక లక్ష్యాలతో ఏకీభవిస్తూ ముందుకొచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకునే విషయంపై ఆలోచిస్తామన్నారు. సంఖ్యాబలం కోసం లోక్‌సత్తా గుడ్డిగా పొత్తులు కుదుర్చుకోదని చెప్పారు. ◆



లోక్‌సత్తా పార్టీ 7వ వార్షికోత్సవం
With Best Compliments
శ్రీలత హాస్పిటల్స్
మల్టీ స్పెషాలిటీస్ & సెంటర్ ఫర్ మెడికల్ ఎమర్జెన్సీస్
డయాబెటిక్, ఛెస్ట్ (పల్మోనరీ) & ఇంటెన్సివ్ కేర్
ఆర్యాపురం, రాజమండ్రి, Ph : 2461950, 2461960
డా॥ ఎ. శ్రీనివాసులు, M.D.,
కన్సల్టెంట్ ఇన్ ఇంటర్నల్ మెడిసిన్ & క్రిటికల్ కేర్
డా॥ ఎ. పద్మలత, M.B.B.S., D.T.C.D.,
ఛాతీ మరియు శ్వాసకోశ వ్యాధుల వైద్య నిపుణులు
మా హాస్పిటల్ నందు లభించు వైద్య సేవలు :
డయాబెటిస్ (షుగరు)
పెరాలసిస్ (పక్షవాతం)
ఛాతి నొప్పి
కామెర్లు
పాయిజనింగ్
హై బి.పి. (రక్తపోటు)
ఫిట్స్ (వాతం)
న్యూమోనియా
డయాలసిస్
విష జ్వరములు
హార్ట్ ఫెయిల్యూర్
ఆస్తమా
కోమా
ఫిజియోథెరపీ
సైక్రియాటిక్ కౌన్సిలింగ్
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు, పెన్షనర్స్‌కు ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ సదుపాయము కలదు

*With Best Compliments from :-*

Regd. No. 40248

# SRI PRIYA NURSING HOME

SRI PRIYA NURSING HOME
FRESH LEASE OF LIFE
KUPPAM

## A MULTISPECIALITY HOSPITAL

A.P. Vajravelu Street, Kuppam - 517 425
Chittoor Dt., (A.P.)

Ph : 08570 - 255136

*Approved By : Rajiv Aarogyasri Health Insurance Scheme*

- SURGICAL GASTROENTROLOGY (Consultant)
- GENITO URINARY SURGERY (Consultant)
- GENERAL SURGERY (Full Time)
- GYNACOLOGY AND OBSTERTICS (Full Time)
- ORTHOPEDICS & POLYTRAUMA (Full Time)
- OPTHALMOLOGY (Full Time)
- ENT (Consultant)
- DENTISTRY (Full Time)
- PHYSIOTHERAPY (Full Time)
- LAPAROSCOPY
- COLONOSCOPY
- ENDOSCOPY
- ARTHROSCOPY
- TMT
- ECHO
- C-ARM
- USG
- X-RAY
- DIABETIC FOOT CARE
- ICU (Surgical & Medical)
- COMPUTERIZED LAB
- PFT & OTHER FACILITIES



**Dr. SUDHEER**
M.S., D.N.B.
General Surgeon & Endoscopist

**24 Hours Service :**
**X-Ray, ECG, Lab,**
**Endoscopy Available**

***24 HOURS PHARMACY***

Toll Free : 1800 30 70 20 60

## For a Better Sustainable Society

# Ameya Life

Accessible, Affordable, Accountable

School Health
Tele Health
Rehab Health
Primary Health
Preventive Health
Chronic Life Style
Door-Step Lab Services
Electronic Health Record

Powered by
**Tesla Foundation & Diagnostics**




Ameya Life,
Sai Prathyusha Arcade,
Plot #1, D. No.: 7-133/123, Sriharinagar,
Hyderabad - 500018

www. ameyalife.com

RNI.Reg. No. APTEL/2010/32219 Postal Reg. No. HD/1126/2013-15 Published on 16th November, 2013




To,

**Book-Post**

PRINTED MATTER

If not delivered please return to:

## Lok Satta Times

8-2-674B/2/9, Plot No. 93
Happy valley, Road No. 13A
Banjara Hills, Hyderabad - 500 034

Edited, Printed & Published at Hyderabad by Dr. Jayaprakash Narayan, Flat No. B. 504, Pasha Court, Somajiguda, Hyderabad - 500 082, Printed at Kala Jyothi Process Pvt., Ltd., 1-1-60/5, RTC"X" Roads, Hyderabad